సూర్య 19 వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ https://www.suryaepaper.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 16 మార్చి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 147
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50


Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, ఫాల్గుణ మాసం బహుళ పక్షం, ద్వాదశి ఉ.7.58 ధనిష్ఠ తె.5.17, వర్జ్యం ఉ.8.32 నుంచి 10.12 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.35 నుంచి 1.21 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.41 వరకు

## గృహ వినియోగానికి
# కొరత లేదు



2 లో

- గ్యాస్ సరఫరాపై మంత్రులతో సీఎం టెలికాన్ఫరెన్స్ • గ్యాస్ సరఫరాపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ • కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని మంత్రులకు చంద్రబాబు సూచన • గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు

గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్ కమిటీలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు సివిల్ సప్లై భవన్లో భేటీ అయ్యారు. పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిని మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం పరంగా ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని సీఎం సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని అన్ని ఎఫర్ట్స్ పెట్టి సమస్య లేకుండా ప్రయత్నం ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. హోటళ్లు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి, వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా విషయంలో పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ మార్గాలవైపు కూడా దృష్టి సారించి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులు పయ్యావుల, అచ్చెన్నాయుడులు అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.


# మోగిన నగారా



**4 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో పోలింగ్ తేదీలను ప్రకటించిన ఈసీ**

- మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు • 30న గెజిట్ నోటిఫికేషన్ విడుదల

దేశంలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలుకానుంది. బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ అనౌన్స్ చేశారు. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.




6 లో

## హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌లకు మమత నజరానా

- రూ.500 చొప్పున గౌరవ వేతనాన్ని పెంచిన దీదీ
- ఇక నుంచి వారికి ప్రతినెలా రూ. 2 వేలు • ఈనెల నుంచే ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ బకాయిలు

6 లో

బంగాల్ ఎన్నికల షెడ్యూల్‌పై కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటన చేయడానికి కొన్నిగంటల ముందు సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన చేశారు. హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌ల నెలవారీ గౌరవ వేతనాన్ని మరో రూ.500 చొప్పున పెంచుతున్నట్లు ఆమె వెల్లడించారు.

## లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.300 కోట్ల పెట్టుబడులు

ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పుట్టా మహేశ్‌పై చర్యలకు చంద్రబాబు సిద్ధం



2 లో

- డ్రగ్స్ కేసు ఆరోపణలపై పార్టీ అధిష్ఠానం సీరియస్ • పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌కు ఆదేశం
- వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వాలని పల్లా శ్రీనివాస్‌కు చంద్రబాబు సూచన

డ్రగ్స్ కేసులో తన పేరు వినిపించిన నేపథ్యంలో పుట్టా మహేశ్‌పై వచ్చిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్‌గా తీసుకున్నారు.

## తెలంగాణ రైతులకు శుభవార్త

- ఈ నెల 22న రైతు భరోసా' నిధుల విడుదల
- సిద్దిపేట జిల్లా నర్మెట్టలో పాల్గొంటున్న సీఎం రేవంత్ రెడ్డి
- నిధులను రైతులకు అధికారికంగా విడుదల చేయనున్న సీఎం



తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎన్నికల వాగ్దానంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' పథకం నిధులను ఈ నెల 22వ తేదీన విడుదల చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తొలి విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ కానుంది.

## ఘనంగా మహిళల హాకీ వరల్డ్ పోటీలు



- తెలంగాణ క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన క్రీడా వేడుక • ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ • 8న ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి , పలువురు మంత్రులు

## అంతా ఇంతే!




5 రాష్ట్రాల్లోనా లేక దేశం మొత్తం మీదనా సార్ !

## పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్



2 లో

- విడుదల చేసిన నిధులు రూ.1508 కోట్లు
- ఏపీ వినతికి స్పందించిన కేంద్రం

ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు కీలక చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించడం, సాంకేతిక సమస్యలను పరిష్కరించడం, కేంద్రంతో సమన్వయం పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రాజెక్టు పురోగతిపై సమీక్షలు తరచుగా నిర్వహించారు.

## బాధ్యతాయుత నాయకత్వానికి సిద్ధం

- విమర్శలను ఫీడ్‌బ్యాక్‌గా స్వీకరిస్తానన్న మంత్రి • పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించ డమే ప్రభుత్వ లక్ష్యం • ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి దిశగా అడుగులు • మంత్రి నారా లోకేష్

రాజకీయాల్లో వచ్చే విమర్శలను ఫీడ్‌బ్యాక్‌గా స్వీకరిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బాధ్యతాయుత నాయకత్వం అంటే ప్రజల సమస్యలను వినడం, వాటికి సరైన పరిష్కారాలు చూపడం అని ఆయన అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని దేవునిచెరువు పరిసర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, విమర్శలు ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉంటాయని లోకేష్ తెలిపారు.



2 లో

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు



- తొలిసారి అసెంబ్లీకి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా • సభా ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం • పది రోజులు అసెంబ్లీ నిర్వహించే యోచనలో కాంగ్రెస్ సర్కార్




# గృహ వినియోగానికి కొరత లేదు

- గ్యాస్ సరఫరాపై మంత్రులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ • గ్యాస్ సరఫరాపై కేబినెట్ సబ్కమిటీ భేటీ
- కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని మంత్రులకు చంద్రబాబు సూచన • గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలపై చర్చ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్ కమిటీలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు సివిల్ సప్లై భవన్లో భేటీ అయ్యారు. పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిని మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం పరంగా ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని సీఎం సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని అన్ని ఎఫర్ట్స్ పెట్టి సమస్య లేకుండా ప్రయత్నం ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. హోటళ్లు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి, వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా విషయంలో పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ మార్గాలవైపు కూడా దృష్టి సారించి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులు పయ్యావుల, అచ్చెన్నాయుడులు అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

**సరఫరా అంతరాయం లేదు**

గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులు పయ్యావుల, అచ్చెన్న చర్చించారు. దీనిలో పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పరంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపకల్పనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించి ప్రజల్ని ఆందోళనకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే అంశంపైనా ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఈనెల 12 నాటికి ఎల్‌పీజీ నిల్వలు 17,962 మెట్రిక్ టన్నులు ఉంది. ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా సరఫరా అంతరాయం లేదని అధికారులు వివరించారు.

**అందరూ సహకరించాలి-మంత్రి పయ్యావుల కేశవ్**

ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, అందరూ సహకరించాలని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఆందోళనతో ఎక్కువమంది గ్యాస్ సిలిండర్లు బుక్ చేస్తున్నారు. కుటుంబ అవసరాలకు ఏమాత్రం లోటు లేకుండా చేయడానికే మా తొలి ప్రాధాన్యమన్నారు. పైప్డ్ గ్యాస్ కంపెనీలతోనూ సమావేశమవుతాం. సిలిండర్ బుకింగ్ ఆన్‌లైన్‌లోనే ఉండాలని స్పష్టం చేశాం. సిలిండర్ కావాలంటే ఓటీపీ ఉంటేనే ఇస్తారు. బ్లాక్‌మార్కెటింగ్‌కు తరలిపోకుండా ఓటీపీ పద్ధతిలోనే సిలిండర్ ఇస్తారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

**గ్యాస్ కొరత తలెత్తదు : ఎంపీ కేశినేని శివనాథ్**

గ్యాస్ సిలిండర్ల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. గృహ వినియోగానికి గ్యాస్ సిలిండర్ల కొరత లేదని ఆయన తెలిపారు. బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేశినేని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు గ్యాస్ సిలిండర్ల పంపిణీ విషయాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. దేశంలో గృహ వినియోగానికి ఎక్కడా కూడా గ్యాస్ కొరత తలెత్తదని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

# పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్



- విడుదల చేసిన నిధులు రూ.1508 కోట్లు • ఏపీ వినతికి స్పందించిన కేంద్రం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు కీలక చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించడం, సాంకేతిక సమస్యలను పరిష్కరించడం, కేంద్రంతో సమన్వయం పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రాజెక్టు పురోగతిపై సమీక్షలు తరచుగా నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురైన సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర జలసంఘం నిపుణులతో పాటు విదేశీ సాంకేతిక బృందాలను ఆహ్వానించి సమగ్రంగా పరిశీలనలు చేయించారు. ముఖ్యంగా డయాఫ్రాగం వాల్, స్పిల్‌వే నిర్మాణం, గేట్ల ఏర్పాటు వంటి అంశాలపై నిపుణుల సూచనల మేరకు పనులను పునర్వ్యవస్థీకరించారు. పునరావాస సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన గ్రామాలకు కొత్త కాలనీలు నిర్మించడం, భూములు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం చెల్లించడం, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం వంటి చర్యలు వేగవంతం చేశారు. పునరావాస పనులు పూర్తి అయితేనే ప్రాజెక్టు నిర్మాణానికి పెద్ద అడ్డంకులు తొలగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం పెంచి నిధుల విడుదలకు ప్రత్యేక ప్రయత్నాలు చేసింది. ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా ఉండటంతో అవసరమైన నిధులు త్వరగా అందేలా రాష్ట్ర ప్రభుత్వం పలు మార్లు కేంద్రాన్ని సంప్రదించింది. ఈ క్రమంలోనే తాజాగా కేంద్రం రూ.1508 కోట్లను అడ్వాన్స్‌గా విడుదల చేయడం ప్రాజెక్టు పనులకు మరింత ఊతం ఇచ్చింది. అలాగే ప్రాజెక్టు నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేయడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. నిర్మాణ సంస్థల పనితీరును పర్యవేక్షించేందుకు ఉన్నత స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పనుల పురోగతిని నిరంతరం పరిశీలిస్తున్నారు. అవసరమైన యంత్రాలు, సాంకేతిక సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ చర్యలతో పోలవరం ప్రాజెక్టు పనులు మళ్లీ వేగం పుంజుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

ప్రాజెక్టు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి, వరద నియంత్రణలో కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వం భావిస్తోంది.

# బాధ్యతాయుత నాయకత్వానికి సిద్ధం




- విమర్శలను ఫీడ్‌బ్యాక్‌గా స్వీకరిస్తానన్న మంత్రి • పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించ డమే ప్రభుత్వ లక్ష్యం • ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి దిశగా అడుగులు
- ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాజకీయాల్లో వచ్చే విమర్శలను ఫీడ్‌బ్యాక్‌గా స్వీకరిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బాధ్యతాయుత నాయకత్వం అంటే ప్రజల సమస్యలను వినడం, వాటికి సరైన పరిష్కారాలు చూపడం అని ఆయన అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని దేవునిచెరువు పరిసర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, విమర్శలు ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉంటాయని లోకేష్ తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేయడానికి వాటిని ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రత్యేకంగా చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని లోకేష్ వివరించారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. బాలల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పథకాలను సమర్థంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు బలంగా ఉండాలంటే పిల్లల ఆరోగ్యం, విద్యపై దృష్టి పెట్టడం అత్యంత అవసరమని లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని, ప్రతి గ్రామం, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని లోకేష్ స్పష్టం చేశారు. బాధ్యతాయుత నాయకత్వంతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు.


# పుట్టా మహేశ్‌పై చర్యలకు చంద్రబాబు సిద్ధం

- డ్రగ్స్ కేసు ఆరోపణలపై పార్టీ అధిష్ఠానం సీరియస్ • పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌కు ఆదేశం
- వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వాలని పల్లా శ్రీనివాస్‌కు చంద్రబాబు సూచన




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : డ్రగ్స్ కేసులో తన పేరు వినిపించిన నేపథ్యంలో పుట్టా మహేశ్‌పై వచ్చిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసిన ఆయన, విచారణ పూర్తయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌కు సూచించారు. డ్రగ్స్ కేసులో పుట్టా మహేశ్ పేరు బయటకు రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు పుట్టా మహేశ్‌ను వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేసి అందించాలని కూడా సూచించారు. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంశాలపై ఎలాంటి రాజీ ఉండదని, ఆరోపణలు నిజమా కాదా అన్నది పూర్తిగా తెలుసుకున్న తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. డ్రగ్స్ కేసులో పుట్టా మహేశ్ పట్టుబడ్డారనే వార్తలపై వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయాలని పార్టీ అధిష్ఠానం స్పష్టం చేసింది. ఆయన నుంచి సమగ్ర వివరణ వచ్చిన తరువాత పార్టీ అంతర్గతంగా చర్చించి తగిన నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది. ఇక పార్టీ కార్యక్రమాలకు తాత్కాలికంగా దూరంగా ఉండాలని అధిష్ఠానం సూచించడంతో రాజకీయ వర్గాల్లో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీ ప్రతిష్ఠను కాపాడే దిశగా కఠిన చర్యలు తీసుకునే అవకాశముందని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# డ్రగ్స్ కేసు కలకలం




- టీడీపీ ఎంపీ పై రాజకీయ దుమారం ! • పుట్టా మహేష్‌పై టీడీపీ చర్యలపై ఉత్కంఠ • మొయినాబాద్ ఫామ్‌హౌస్ ఘటనతో రాజకీయ కలకలం • డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్ వచ్చిన వారిలో టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేరు • సస్పెన్షన్ చేయాలని వైసీపీ, కాంగ్రెస్ డిమాండ్ • చర్యలపై చంద్రబాబు నిర్ణయం ఏంటి..?

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ ఘటన ఏపీ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ పార్టీలో పాల్గొన్న వారిలో టీడీపీకి చెందిన ఏలూరు ఎంపీ




పుట్టా మహేష్ కుమార్ పేరు వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిలో ఆయన కూడా ఉన్నట్లు వార్తలు రావడంతో ప్రత్యర్థి పార్టీల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిణామాలతో టీడీపీ అధిష్ఠానం కూడా అప్రమత్తమై, ఈ వ్యవహారంపై లోతుగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో జరిగిన ఈ డ్రగ్స్ పార్టీ వ్యవహారం బయటపడినప్పటి నుంచి రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. పార్టీలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారని ఆరోపణలు రావడం, డ్రగ్స్ టెస్టుల్లో కొందరికి పాజిటివ్ రావడం వివాదానికి దారి తీసింది. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేరు వినిపించడం రాజకీయంగా పెద్ద దుమా రానికే కారణమైంది. ఈ అంశాన్ని వైసీపీ తీవ్రంగా ఎత్తిపడుతోంది. టీడీపీపై విమర్శలు గుప్పిస్తున్న వైసీపీ నేతలు "టీడీపీ అంటే తెలుగు డ్రగ్స్ పార్టీగా పేరు మార్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని" వ్యాఖ్యానిస్తున్నారు. ఒక ప్రజాప్రతినిధి డ్రగ్స్ సేవిస్తూ పట్టుబడటం రాష్ట్ర ప్రజలకు అవమానకరమని మండిపడుతున్నారు. వైసీపీ నేతలు మాత్రమే కాకుండా ఇతర రాజకీయ పార్టీలు కూడా ఈ అంశంపై తీవ్రంగా స్పందిస్తున్నాయి. పుట్టా మహేష్ కుమార్‌కు ఎంపీగా కొనసాగేందుకు నైతిక హక్కు లేదని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని, టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఒక ఎంపీ డ్రగ్స్ పార్టీకి హాజర య్యారనే వార్తలు రావడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చిన నేపథ్యంలో ఎంపీపై అనర్హత వేటు వేయాలని, వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారం టీడీపీకి రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితిని తీసుకువచ్చింది. ప్రత్యర్థి పార్టీల విమర్శలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో టీడీపీ అధిష్ఠానం కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై పార్టీ నేతల నుంచి ప్రాథమిక సమాచారాన్ని సేకరించినట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డితో ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు ఉన్న సంబంధాలపై కూడా పార్టీ అధిష్ఠానం ఆరా తీస్తోంది. అంతేకాకుండా ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా పూర్తి వివరాలు సేకరించే ప్రక్రియ కూడా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో అవినీతి ఆరోపణలు లేదా వివాదాల్లో చిక్కుకున్న పార్టీ నేతలపై సీఎం చంద్రబాబు నాయుడు కఠిన చర్యలు తీసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అదే తరహాలో ఈ కేసులో కూడా నిజాలు బయటకు వచ్చిన తర్వాత చర్యలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో పుట్టా మహేష్ కుమార్‌పై టీడీపీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా? లేక ముందు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేస్తారా? అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. త్వరలోనే ఈ వ్యవహారంపై పార్టీ అధిష్ఠానం నుంచి స్పష్టత వచ్చే అవకాశం ఉందని సమాచారం.

## కావూరు కుటుంబ సభ్యులకు సీఎం పరామర్శ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కేంద్ర మాజీ మంత్రి కావూరు సాంబశివరావు కుటుంబ సభ్యుల్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పరామర్శించారు. హైదరాబాద్ లో కావూరు నివాసానికి వెళ్లిన సీఎం.. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన కేంద్ర మంత్రిగా, ప్రజాప్రతినిధిగా కావూరు సాంబశివరావు అందించిన సేవల్ని గుర్తు చేసుకున్నారు.

## తిరుచానూరులో పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి స్వామి



సూర్య ప్రతినిధి, తిరుమల : రాష్ట్ర మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కుటుంబ సమేతంగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాణిపాకంలో శ్రీవరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదివారం కుటుంబ సమేతంగా తిరుపతి సమీపంలోని తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం అధికారులు మంత్రిని సత్కరించి ఆలయ విశేషాలను వివరించారు. మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అమ్మవారికి మొక్కులు చెల్లించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం మంత్రి చిత్తూరు జిల్లా కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకొని స్వామివారికి పూజలు సమర్పించారు. ఆలయ అర్చకులు మంత్రికి వేదాశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి, శ్రేయస్సు కోసం దేవుని ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు.

## డ్రగ్స్ కేసులో దొరికిన టిడిపి ఎంపీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కు పోలీసులు స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు. సోమవారం పార్లమెంట్ సమావేశాలు ఉన్న నేపథ్యంలో ఆయనకు నోటీసులు ఇచ్చి విడుదల చేసినట్లు సమాచారం. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌తో పాటు ఈ కేసులో నిందితురాలిగా ఉన్న ప్రియాంకా రెడ్డికి కూడా స్టేషన్ బెయిల్ లభించినట్లు పోలీసులు తెలిపారు. విచారణలో సహకరించాలని ఇద్దరికీ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ కేసు దర్యాప్తును పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ వేగవంతం చేసింది. మొత్తం 11 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు, వారిని ఒక్కొక్కరిని విచారిస్తూ కీలక సమాచారం సేకరిస్తున్నారు. ముఖ్యంగా ఈ పార్టీకి డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, సరఫరా చేసిన నెట్‌వర్క్ ఎవరిది అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. కాగా నిందితులకు నిర్వహించిన డ్రగ్స్ పరీక్షల్లో కూడా ముఖ్యమైన విషయాలు బయటపడినట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ సహా మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. దీంతో ఈ కేసు మరింత సంచలనంగా మారింది.

## పార్టీకి దూరంగా ఉండండి

**డ్రగ్స్ కేసులో పుట్టాకు పార్టీ అల్టిమేటమ్ - సీఎం చంద్రబాబు ఆగ్రహం**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణలోని మొయినాబాద్ ప్రాంతంలో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో ఏలూరు ఎంపీ మహేశ్ కుమార్ పేరు రావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులపై ఇలాంటి ఆరోపణలు రావడం చాలా తీవ్రమైన విషయం అని పేర్కొంటూ వెంటనే వివరాలు సేకరించాలని పార్టీ నాయకత్వానికి ఆదేశాలు ఇచ్చారు. మొయినాబాద్‌లో నిర్వహించిన డ్రగ్స్ పార్టీపై పోలీసులు దాడులు నిర్వహించిన సమయంలో పలువురు వ్యక్తులతో పాటు ఎంపీ పుట్టా మహేశ్ కూడా అక్కడ ఉన్నట్లు సమాచారం బయటకు వచ్చింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. డ్రగ్స్ వినియోగం మరియు ఇతర అంశాలపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన సీఎం చంద్రబాబు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివారావును వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆరోపణలపై ఎంపీ పుట్టా మహేశ్ నుంచి వివరణ తీసుకోవాలని, దీనికి సంబంధించి అధికారిక నోటీసులు ఇవ్వాలని సూచించారు. విచారణ పూర్తయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కూడా ఎంపీకి ఆదేశాలు జారీ చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రగ్స్ వ్యవహారాల్లో ఎవరైనా ఉన్నా ఉపేక్షించబోమని, ప్రజా ప్రతినిధులు చట్టాలను గౌరవించేలా ఉండాలని అన్నారు. వ్యక్తుల తప్పిదాల వల్ల పార్టీకి లేదా ప్రభుత్వానికి చెడు పేరు రావడం అనుమతించబోమని ఆయన తేల్చి చెప్పారు. ఇక మొయినాబాద్‌లో నమోదైన కేసులో పోలీసులు ఎంపీ పుట్టా మహేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఆయనకు స్టేషన్ బెయిల్ మంజూరుకావడంతో విడుదలయ్యారు. అయితే ఈ కేసులో మరిన్ని వివరాలు బయటపడే అవకాశం ఉందని, డ్రగ్స్ సరఫరా, వినియోగం వంటి కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు కూడా తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ప్రజా ప్రతినిధి డ్రగ్స్ కేసులో చిక్కుకోవడం దురదృష్టకరమని పేర్కొంటూ పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. మొత్తం వ్యవహారం రాజకీయంగా కూడా పెద్ద చర్చకు దారితీసింది.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 16 మార్చి 2026

suryaeditpage@gmail.com

## అనుబంధం



ఆకాశానికి సూర్యుడు ఎపుడు దూరం కాదు
చందమామకు వెలుగు కిరణం
ఎపుడు దూరం కాదు
పరిమళానికి చల్లగాలి ఎపుడు దూరం కాదు
వనానికి వసంతం ఎపుడు దూరం కాదు
ఈ అనుబంధం అవినాభావ సంబంధం
అపురూపమైనది
తల్లికి బిడ్డ ఎపుడు దూరం కాదు
మేఘానికి మెరుపు ఎపుడుదూరం కాదు
మనసుకు మమత ఎపుడు దూరం కాదు
ఆలయానికి దేవుడు ఎపుడు దూరం కాదు
ఈ అనుబంధం అవినాభావ సంబంధం
అపురూపమైనది
స్వరానికి గానం ఎపుడు దూరం కాదు
వీణకి తీగ ఎపుడు దూరం కాదు
కవి కలానికి కవిత ఎపుడు దూరం కాదు
హృదయానికి ప్రేమ ఎపుడు దూరం కాదు
ఈ అనుబంధం అవినాభావ సంబంధం
అపురూపమైనది

**అరుణ డేనియల్ 9000606889**

## నూతన ఆరంభం



పర్వతాల నుదిటిపై
సూర్యుడు తన చివరి తిలకం దిద్ది
నెమ్మదిగా దిగిపోయే వేళ
ప్రకృతి ఊపిరి బిగబట్టి చూస్తుంది.
ఆకాశం కుంకుమ రంగు చీర కప్పుకుని
తరువుల నీడలు నేలపై విస్తరిస్తాయి.
పగటి అలసటను భూమి
మౌనంగా ఒడిలో భద్రపరచుకొని
అలసిన పక్షులు గూటికి చేరే క్షణంలో
వాటి రెక్కలలోనూ రేపటి ఉదయానికి
సరి కొత్తగా స్వాగతం పలుకుతుంది.
అంతరంగంలో కొత్త స్వప్నాలు
నిశ్శబ్దంగా రూపుదిద్దుకొని
ముగింపు చాయలోనే ఆరంభం
చిరునవ్వును చిందిస్తుంది.
ఆ సాయంత్రపు నిశ్శబ్దంలో
ప్రకృతి చెప్పే మాట ఒక్కటే
"అస్తమయం అంతం కాదు,
అది మరో ఆరంభానికి విరామం అని ."

**మడియ వల్లభరావు 8985019884**

## దూరమవుతున్న బంధాలు



ఇల్లు ఉంది
ఇంటితనం లేదు!
ఇది కేవలం కాలం మార్పు కాదు,
కుటుంబ ధర్మం క్రమంగా క్షీణించిన
కలియుగ ప్రతిబింబం
ముంగిట పెద్దల మాటలు
వేదంలా వినిపించేవి.
అడుగుల శబ్దం ఆత్మీయతను పలికించేవి
ఇప్పుడా ఇల్లు ఉన్న...ఇంటితనం లేదు...!
ఒకే గదిలో నాలుగు ప్రాణాలు ఉన్నా
నాలుగు స్క్రీన్‌లలో నాలుగు లోకాలు....
అమ్మ కళ్ల వెలుగు
ఫోన్ వెలుగులో మసకబారింది,
తండ్రి నిశ్శబ్దం
టీవీ శబ్దంలో మునిగిపోయింది.
.ఒకప్పుడు
"అమ్మ తిన్నదా?" అని అడిగే ఆ ఇల్లు
ఇప్పుడు "వైఫై ఉందా?" అని అడిగే వసతి
గృహమైపోయింది...! డబ్బు పెరిగింది
దూరం ఇంకా ఎక్కువైంది.తెలివి పెరిగింది
తట్టుకునే ఓర్పు తగ్గిపోయింది...
గర్వం పెరిగింది
గుండెల మధ్య గోడలు ఎత్తయ్యాయి.
ఉమ్మడి కుటుంబం ఒక మహా వృక్షమైతే..?
ఇప్పుడు మనం వేర్లు కోసుకున్న కొమ్మల్లా
వేర్వేరుగా ఎండిపోతున్నాం
అత్త కోడళ్లు..అన్నదమ్ములుఅక్కా చెల్లెళ్లు
ఒకే రక్తం అయినా.. పరాయి మనుషుల్లా
మాటల్లో ముళ్లు కంచెలు
నాటుకుంటున్నాయి
ఇంటి పెద్ద జీవించి ఉన్నప్పుడు
అతని విలువలెక్కచేయక...
చెయ్యి జారిపోయాకే ఆ నీడ కోసం
గోడలు బావురుమంటు ఏడుస్తాయి...!
చిన్న గొడవలు ఒకప్పుడు భోజనంతో
కరిగిపోయేవి...ఇప్పుడు చిన్న హంకారాలు
జీవితాంతం దూరం చేస్తాయి.
గోడలపై ఫోటోలు నవ్వుతాయి
ఇంటి లోపల మనుషులు మాత్రం
మౌనంగానే జీవిస్తారు....!
మన కాలం రాసుకున్న కఠిన నిజంలో
"నాకేం సంబంధం?" అనే మాట ఎన్నో
బంధాలనుశవాల్లామౌనంగాపాతిపెడుతోంది
పెళ్లి బాధ్యత అనుకునే కాలం పోయింది,
ఇప్పుడు సంసారం భారం అనిపించే
హృదయ స్పందనలు పెరిగాయి...!
పెద్ద భవంతి ఉన్న...
ఆవరణలో ఆడే పిల్లలు కానరారు...
డైనింగ్ టేబుల్ ఉన్న...
కలిసి తినే చేతులు కలిసిరావు
గోడలపై ఫోటోలు గుర్తుగానే మిగులుతాయి
నవ్వుతున్న కుటుంబంఉన్న
ఆ నవ్వులు చరిత్రకు గతమవుతాయి..
మన చేతులతో మనమే
ఆ మనుషులను దూరం చేసుకుంటూ
రోజంతా నిండిన ఇంటో. ఒంటరిగా
కూర్చొని
గుండె లోపలే నిశ్శబ్దంతో ఏడ్చే
కాలం వస్తోంది....!!
ఇల్లు ఒకప్పుడు
హరిత వనంలా నవ్వులతో నిండేది;
ఇప్పుడు శూన్య దేవాలయంలా
గంటలుమోగినా భక్తి లేని పూజే..
"మన వాళ్లు" అని పిలిచే
ఒక్క స్వరం లేకపోతే?
ఆ కన్నీళ్లు గంగలా ప్రవహించినా
వెన్ను తట్టితుడిచేభుజంలేక
అనాథ చరిత్రగా మిగిలిపోతాయి!

**– కొలిపాక శ్రీనివాస్**
**9866514972**

### తెలుగు సాహితీవనం కథా, కవితా పురస్కారం-2026

తెలుగు సాహితీవనం కథా మరియు కవితా పురస్కారం–2026 కొరకు కథలను, కవితలను ఆహ్వానిస్తున్నాము.నలుగురు కథల విజేతలకు ఒక్కొక్కరికి రూ. 2500, నలుగురు కవితల విజేతలకు ఒక్కొక్కరికి రూ 2000చొప్పున నగదు బహుమతులతో పురస్కార ప్రదానం ఉంటుంది. విజేతలు తప్పనిసరిగా జూలై నెల హైదరాబాద్ లో జరిగే తెలుగు సాహితీవనం 9వ వార్షికోత్సవం సభకు వచ్చి పురస్కారం అందుకోవాలి. నిబంధనలు –వర్తమాన పరిస్థితులు, మానవ సంబంధాలు ఇలా ఏ సాంఘిక ఇతివృత్తం అయినా పర్వాలేదు. –కథ 1200 పదాలకంటే మించరాదు. కవిత 25 పాదాలకంటే మించరాదు. –ఒకరు ఒక కథ, ఒక కవిత మాత్రమే పంపించాలి. –కథ/కవిత యూనికోడ్ లో టైప్ చేసి టెక్స్ట్ రూపంలో మేమిచ్చిన గూగుల్ ఫామ్ లో విడివిడిగా పంపించాలి –హామీ పత్రం తప్పనిసరిగా ఉండాలి. –ఏ ఇతర మాధ్యమాలలోనూ ప్రచురించిన, పరిశీలనలో ఉన్నవి పంపకూడదుద
.
–పంపడానికి

చివరితేది:22.03.2026

# ధర్మరాజు రాజసూయ యాగం, జరాసంధ, శిశుపాల వధ

## శ్రీ మహాభాగవత కథ-77



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**



శ్రీకృష్ణుడు ఇంద్రప్రస్థ నగరానికి విచ్చేశాడని, సమీపంలోని ఉద్యానవనంలో బసచేశాడని ధర్మరాజుకు తెలిసింది. ఆయన పరమానందభరితుడై తమ్ములతో, భందుమిత్రులతో, కృష్ణుడికి ఎదురేగి స్వాగతం చెప్పడానికి బయల్దేరి, ఆయన్ను చేరుకున్నాడు. శ్రీకృష్ణుడిని ధర్మరాజు గాఢంగా ఆలింగనం చేసుకున్నాడు. ఆయన తరువాత భీమార్జునులలాగే చేశారు. నకుల సహదేవునమస్కరించారు. అంతా కలిసి ఇంద్రప్రస్థ పురంలోకి ప్రవేశించారు.

పురజనులంతా శ్రీకృష్ణుడిని చూడడానికి దారిపొడవునా గుమిగూడారు. పౌరకాంతఆయన లీలావిశేషాలను ముచ్చటించుకున్నారు. ఆ దివ్యమూర్తిని తమ మనస్సులలో నిపుకుని ఆనందంతో మైమరచి కృష్ణ లీలలను గీతాగా పాడుకున్నారు. ముత్తైదువకృష్ణుడికి హారతులిస్తుంటే, పాండవుఆయన్ను అనుసరిస్తుంటే, శ్రీకృష్ణుడు అంతఃపురంలోకి ప్రవేశించాడు. మేనత్త కుంతీదేవికి నమస్కరించాడు. ద్రౌపదీదేవి కృష్ణుడికి నమస్కరించింది. ఆయనతో వచ్చిన వారందరినీ సముచిత రీతిగా గౌరవించి, సత్కరించారు. ఇంద్రప్రస్థ పురంలో శ్రీకృష్ణుడు కొన్ని నెలలపాటు వున్నాడు.

ఒకరోజున ధర్మరాజు నిండుకొ తీర్చి, సింహాసనం మీద ఆసీనుడై, శ్రీకృష్ణుడిని చూసి, రాజసూయ యజ్ఞం చేయాలన్న తన కోరికను వెల్లడించాడు. దాన్ని నిర్వహించడానికి శ్రీకృష్ణుడికంటే ఎక్కువైన ఆత్మబంధువువెవరూ లేరని కూడా అన్నాడు. ధర్మరాజు ఆలోచన చాలా గొప్పగా వుందని, సమస్త శత్రునాశనానికి కారణమైన రాజసూయయజ్ఞాన్ని త్వరగా ప్రారంభించమని, ఆయన నగురు తమ్ముశత్రువులను శౌర్య సంపదతో సంహరించగల వీరాధి వీరులని, యజ్ఞం చేశాడన్న ఘనకీర్తిని సంపాదించి ఆయన శాసనం కింద సమస్త భూచక్రాన్ని నిలిపి వుంచమని అన్నాడు శ్రీకృష్ణుడు. తాను కూడా ధర్మరాజు ఆజ్ఞానుసారం అన్నీ చేస్తానని, యజ్ఞానికి కావాల్సిన సమస్త వస్తు సామగ్రిని తక్షణమే తెప్పించమని, సమస్త శత్రువులను గెలవడానికి ఆయన తమ్ములను నాగు దిక్కులకు పంపించమని కృష్ణుడు చెప్పాడు.

కృష్ణుడి సూచన, సలహా మేరకు సహదేవుడిని దక్షిణ దిక్కుకు, నకుడిని పడమటి దిక్కుకు, అర్జునుడిని ఉత్తర దిక్కుకు,భీముడిని తూర్పు దిక్కుకు శత్రు రాజులను జయించి రావడానికి చతురంగ బలాలతో వెళ్లమన్నాడు ధర్మరాజు. నగురు తమ్ముూ అన్నగారు చెప్పినట్లు నదిక్కులకు పోయి, వీరాధివీరులైన రాజులందరినీ జయించి, వెనక్కు వచ్చి, ధర్మరాజుకు నమస్కరించి,తాము ఏఏ దేశాల రాజులను ఎలా గెలిచింది వివరించారు. ఒక్క జరాసంధుడు మాత్రం ధర్మరాజు అధికారాన్ని ఆమోదించలేదని చెప్పాడు అర్జునుడు. జరాసంధుడిని చంపటానికి తనకు ఉద్ధవుడు చెప్పిన ఉపాయం ప్రకారం, తాను, భీమార్జునుకలిసి బ్రాహ్మణ వేషంలో మగధ దేశాధిపతి దగ్గరికి వెళ్లి, యుద్ధ బిక్ష ప్రసాదించమని అడిగి, ఆయనను అంగీకరింప చేసి, జరాసంధుడిని భీముడితో చంపిస్తానని అంటాడు కృష్ణుడు.

ఆ తరువాత భీమార్జును, శ్రీకృష్ణుడు కలిసి బ్రాహ్మణుల వేషాధరించి, జరాసంధుడి రాజధానైన గిరివ్రజ పురంలోకి పోయి, జరాసంధుడిని కలిశారు. ఆయన్ను, ఆయన దాతృత్వాన్ని పొగిడారు వారు. బలి చక్రవర్తితో, శిబితో పోల్చారు. వారి మాటవిని ఆశ్చర్యంగా చూశాడు వారిని. వారు బ్రాహ్మణ వేషంలో వచ్చిన రాజులని గ్రహించాడు. బ్రాహ్మణుకోరింది ఏదైనా ఇచ్చి తీరుతానని నిశ్చయించుకున్నాడు. కృష్ణభీమార్జునులను చూసి, ఏంకావాలో కోరుకొమ్మన్నాడు. యుద్ధ బిక్షను ప్రసాదించమని అడిగాడు శ్రీకృష్ణుడు. తామెవరో చెప్పాడు. తమ ముగ్గురిలో ఎవరితోనైనా జరాసంధుడు ద్వంద్వ యుద్ధం చేయడం తమ అభిమతం అన్నాడు. తనను యుద్ధంలో ఎదిరించి కృష్ణుడు పోరాడలేదని, అర్జునుడు తనకన్నా చిన్నవాడని, వాయుపుత్రుడే తనతో సరి సమానంగా యుద్ధం చేయగల బలశాలి అని, కాబట్టి భీమసేనుడితో యుద్ధం చేస్తానని అంటూ, భీముడిని యుద్ధానికి పిలిచాడు. ఒక భయంకరమైన గద తెప్పించి భీముడికి ఇచ్చాడు జరాసంధుడు.

పురం బయటకు వెళ్లి భీమజరాసంధుయుద్ధానికి సిద్ధమయ్యారు. వారి మధ్య యుద్ధం మహా భయంకరంగా సాగింది. వారి ద్వంద్వ యుద్ధం ఉగ్రరూపాన్ని దాల్చింది. ఒకరినొకరు కొట్టుకుంటూ ఘోరాతిఘోరంగా యుద్ధం చేశారు. ఇద్దరి గదాయుధాముక్కలయ్యాయి. బాహువులతో ముష్టియుద్ధానికి దూకారిద్దరూ. ముష్టి యుద్ధం కూడా ఉగ్ర స్థాయికి చేరుకుంది. శ్రీకృష్ణుడు భీముడికి తన దివ్యశక్తితో అలసట లేకుండా చేసి అత్యంత బలాన్ని ప్రసాదించాడు. భీముడు చూస్తుండగా ఒక చెట్టు కొమ్మ చివరను పట్టుకుని దానిని రెండుగా చీల్చేశాడు. జరాసంధుడిని అలా చీల్చమని పరోక్షంగా సంజ్ఞ చేశాడలా. భీముడు జరాసంధుడిని కింద పడేసి, శరీరాన్ని రెండుగా చీల్చేసి, పెద్దగా అరిచాడు. కృష్ణార్జునుభీముడిని అభినందించారు. కృష్ణుడు జరాసంధుడి కొడుకు సహదేవుడికి పట్టం కట్టాడు. చెరసాలలో వున్న రాజులను బంధవిముక్తులను చేశాడు. వారంతా కృష్ణుడిని స్తుతించారు.

కృష్ణుడు ఆ తరువాత భీమార్జునులతో కలిసి ఇంద్రప్రస్థ పురం చేరుకున్నాడు. ధర్మరాజు శ్రీకృష్ణుడికి నమస్కరించి, ఆయన అంగీకారంతో రాజసూయ యాగం చేయడానికి బ్రాహ్మణులను ఋత్విజుగా ఆహ్వానించాడు. మహామ–నులెందరినో యజ్ఞానికి ఆహ్వానించాడు. కురుకుల వృద్ధులను ఆహ్వానించాడు. గురూత్తములను పిలిచాడు. దుర్యోధనాదులను ఆహ్వానించాడు. బ్రాహ్మణు, అనేకమంది రాజురాజసూయ యాగానికి వచ్చారు. ఏ లోపం లేకుండా ధర్మరాజు యజ్ఞదీక్షను స్వీకరించాడు. కురు సార్వభౌముడైన దుర్యోధనుడిని, కర్ణుడిని, భీముడిని, అర్జునుడిని, నకుడిని, సహదేవుడిని, ద్రౌపదీదేవిని, ఇలా ఒక్కొక్కరిని ఒక్కొక్క పనిలో నియమించాడు ధర్మరాజు.

బ్రహ్మాది దేవతయజ్ఞం చూడడానికి వచ్చారు. శాస్త్రోక్తంగా రాజసూయ యాగం జరిగింది. హవిస్సులను ఆయా దేవతలకు అందచేశారు. యజ్ఞం పరిసమాప్తి చివరిరోజున ధర్మరాజు ఋత్విజులను, సదస్యులను, గురువులను, బ్రాహ్మణులను పూజించాడు. అప్పుడు 'అగ్రపూజ'కు అర్హుడు ఎవరని ధర్మరాజు ప్రశ్నించాడు. పరమాత్ముడైన శ్రీకృష్ణుడు అగ్రపూజార్హుడు అని సహదేవుడు అన్నాడు. ఆయనక్కడ వుండగా వేరేవాడు ఎలా అర్హుడవుతారని ప్రశ్నించాడు. అక్కడున్న పెద్దలంతా సహదేవుడు చెప్పినట్లే చేయమని ధర్మరాజుకు చెప్పారు. ధర్మరాజు అత్యంత భక్తి భావంతో శ్రీకృష్ణుడి పాదపద్మాలను కడిగాడు. పవిత్ర జలాలను తన శిరస్సు మీద ఛ్లకున్నాడు. కుంతీదేవి, భీమార్జున, నకులసహదేవు, ద్రౌపదీదేవి కూడా జలాలను ఛ్లకున్నారు.

అక్కడే వున్న శిశుపాడు శ్రీకృష్ణుడికి జరుగుతున్న ఆ సన్మానాన్ని సహించలేకపోయాడు. ఆగ్రహంతో ఊగిపోయాడు. కృష్ణుడికి అగ్రపూజ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఇదంతా వివేకం లేని పనన్నాడు. కృష్ణుడు కులగోత్రాలేనివాడన్నాడు. వావివరుసలేనివాడన్నాడు. జారుడని, జన్మాంతందాకా చోరుడని నిందిస్తూ కృష్ణుడు అగ్రపూజకు అర్హుడు కాడన్నాడు. శిశుపాడు ఎంతగా నిందిస్తున్నా శ్రీకృష్ణుడు మొదపట్టించుకోలేదు. కాని సభాసదుఆ నిందభరించలేకపోయారు. శిశుపాడిని ఎదిరించారు. పాండవులతో యుద్ధానికి దిగాడు శిశుపాడు. అప్పటిదాకా మౌనంగా వున్న శ్రీకృష్ణుడు శిశుపాడిని కోపంగా చూసి, తన సుదర్శన చక్రంతో శిశుపాడి శిరస్సును ఖండించాడు. శిశుపాడి శరీరం నుండి తేజస్సు వెడి శ్రీకృష్ణుడిలో కలిసిపోయింది.

ఆ తరువాత ధర్మరాజు సన్మానించాల్సిన వారందరినీ సన్మానించాడు. ద్రౌపదీదేవితో కలిసి అవభ్రుత స్నానానికి గంగానదికి పరివార సమేతంగా పోయాడు ధర్మరాజు. రాజసూయ యాగం చూడడానికి వచ్చిన బ్రహ్మాది దేవతసకల సత్కారాపొంది వెళ్లిపోయారు. శ్రీకృష్ణుడిని మరికొంత కాలం ఇంద్రప్రస్థ పురంలోనే వుండమని ధర్మరాజు కోరడంతో ఆయన పాండవులతో కలిసి అక్కడే వున్నాడు. దుర్యోధనుడు మాత్రం ఆయన సహజ గుణానికి అనుగుణంగా అసూయ పడ్డాడు. ఆ తరువాత కొన్నాళ్లకు శ్రీకృష్ణుడు ధర్మరాజును వీడ్కొని, భార్యలతో, హితులతో, బంధువులతో కలిసి ద్వారకానగారానికి వెళ్లాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## కాలపు విపత్తులకు సాక్ష్యంగా నిలిచిన కవిత్వం గ్రంథం: గీసి చెరిపే బొమ్మ

సమకాలీన తెలుగు కవిత్వంలో భావోద్వేగాల అతిశయాన్ని దాటుకుని, కాలపు సంక్షోభాలను బౌద్ధిక నిగ్రహంతో, నైతిక స్పష్టతతో నమోదు చేసే కవులు అరుదు. ఆ అరుదైన కవితా స్వరాలలో కంచరాన భుజంగరావు ఒకరు. 'గీసి చెరిపేబొమ్మ' కవితా సంపుటి ఆయన కవిత్వదృష్టికి,సామాజిక చైతన్యానికి, సృజనాత్మక స్థాయికి ఒకప్రామాణికప్రతిరూపంగా నిలుస్తుంది. ఈ సంపుటి కవితలను వ్యక్తిగత అనుభూతుల పరిమితిలో చూడటం సరైన విమర్శ కాదు. ఇవి యుద్ధం, ఆకలి, వలస, వ్యవసాయ సంక్షోభం, పర్యావరణ విధ్వంసం, అస్తిత్వ అస్థిరత వంటి సమకాలీన మానవీయ సమస్యలపై ఒక సాహిత్య సాక్ష్య పత్రం. ఈ దృష్టిలో 'గీసి చెరిపే బొమ్మ' ఆధునిక తెలుగు కవిత్వంలో ఒక కాలదర్శి గ్రంథంగా పరిగణించదగినది.

సంపుటి ప్రారం పోయిన నాలుక" వంటి ప్రతీకల ద్వారా విపత్తు తర్వాత మిగిలే మానసిక నిశ్శబ్దాన్ని చిత్రిస్తాడు. ఈ కవితలో ముఖ్యమైన అంశం కవిత్వం యొక్క పాత్రపై కవి వేసే ప్రశ్న. "నిరసన జెండాలయి పాతుకోనిదే అక్షరాలకు ఊపిరి సలపదు" అనే పంక్తి, సౌందర్యవాద కవిత్వానికి భిన్నంగా, సామాజిక బాధ్యతతో కూడిన కవిత్వానికి కవి చేసిన స్పష్టమైన ప్రకటన. ఇది ఈ సంపుటి అంతటా ప్రవహించే కేంద్ర భావం. 'జేగురు రంగు కన్నీటి బొట్టు' కవితలో యుద్ధం సైనిక ఘర్షణగా కాకుండా, జీవన వ్యవస్థపై జరిగిన హింసగా ఆవిష్కృతమవుతుంది. పిట్టల గుండెలు, చీమల గుడ్లు, కాలిబూడిదైన కంకులు వంటి చిత్రాలు యుద్ధానికి ప్రత్యక్ష బాధితులైన నిర్దోషి జీవుల్ని ముందుకు తెస్తాయి.ప్రత్యేకంగా డ్రోన్ల రూపకం ఆధునిక యుద్ధ సాంకేతికత ఎంత నిర్దయగా, భవిష్యత్తు జీవనాన్ని కూడా నాశనం చేస్తుందో స్పష్టంగా సూచిస్తుంది. ఈ కవిత రాజకీయ విమర్శకే పరిమితం కాక, పర్యావరణ చైతన్యంతో కూడిన యుద్ధ వ్యతిరేక కవిత్వానికి ఒక బలమైన ఉదాహరణ.

'నాగధార'కవితలో నది ఒక సహజ ప్రవాహం మాత్రమే కాదు; అది ఒక సామాజిక పాత్ర. ఆకలి, అప్పులు, అవమానం, వలసల మధ్య నది తూర్పు సముద్రం వైపు సాగిపోవడం ఒక తటస్థతకు, ఒక వ్యవస్థాపక వైఫల్యానికి రూపకం.కవి ఇక్కడ ప్రకృతిని నిందించడు. ప్రకృతి అలా ప్రవర్తించడానికి కారణమైన మానవ వ్యవస్థల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తాడు. ఈదృష్టితో చూస్తే, ఈ కవిత ఆధునికతెలుగు కవిత్వంలో ప్రకృతిసమాజ సంబంధాలపై వచ్చిన ముఖ్యమైన రచనగా నిలుస్తుంది.

'పొట్టి రెక్కల పిట్టకథ' వలసను ఒక తాత్కాలిక ఆర్థిక పరిణా మంగా కాకుండా, తరతరాలుగా కొనసాగుతున్న అస్తిత్వ గాయంగా ఆవిష్కరిస్తుంది. "కూలిబావిలో నానుతున్న ముసలి తాబేళ్లు మా ఊళ్ళ" అనే రూపకం గ్రామాల సామాజిక స్థిరత్వం ఎలా క్రమంగా కూలిపోయిందో అత్యంత ప్రభావవంతంగా తెలియజేస్తుంది. ఈ కవితలో వ్యక్తిగత స్వరం లేదు; ఒక సామూహిక జీవన చరిత్ర స్వరం మాత్రమే వినిపిస్తుంది. ఇది ఈ సంపుటి యొక్క ముఖ్యమైన బలాల్లో ఒకటి.




ఈ సంపుటిలోని 'యువర్స్ బ్యూటిఫుల్లీ', 'వర్ణపటం', 'ఫాంటసీ సీతాకోక' వంటి కవితలు మొదట చూపుకు సామాజిక కవిత్వ ప్రవాహానికి భిన్నంగా అనిపించినా, అవి కవి కాపాడుకున్న మానవీయ ఆశావాదానికి సంకేతాలు. భాష స్వయంగా పూలుగా, సీతాకోక చిలుకలుగా మారడం కవికి ఉన్న సృజనాత్మక స్వేచ్ఛను, కవిత్వం మీద అతని అపార విశ్వాసాన్ని తెలియజేస్తుంది. ఇవి సంపుటికి భావోద్వేగ సమతుల్యతను ఇస్తాయి.'తలవొంచని వాక్యం' కవిత ఈ సంపుటికి నైతిక కేంద్రం. భయంతో, మౌనంతో నిండిన "పగటి సంధ్య" కాలంలో కూడా ఒక గడ్డిపరకలా తలెత్తే స్వరం మిగులుతుందన్న విశ్వాసం కవిత్వం మీద కవికి ఉన్న నమ్మకాన్ని స్పష్టం చేస్తుంది. ఇది ఆగ్రహ కవిత కాదు; ఇది నైతిక స్థైర్యంతో కూడిన నిరాకరణ కవిత.

సంపుటి చివర్లో వచ్చే 'ఆకులు నేసిన ఆకాశం' బాల్య స్మృతుల ద్వారా గ్రామీణ జీవనానికి ఒక సాంస్కృతిక స్మారకంను నిర్మిస్తుంది. మర్రిచెట్టు, పిట్టల కాలనీ, ఎండుటాకుల సడి ఇవన్నీ నశిస్తున్న జీవన సంస్కృతికి చిహ్నా లు. ఇది నాస్టాల్జియా మాత్రమే కాదు; సాంస్కృతిక నష్టంపై ఒక మౌనమైన, లోతైన ఆవేదన.

'గీసి చెరిపే బొమ్మ' కవితా సంపుటి భావోద్వేగాల కంటే సాక్ష్యాన్ని, అలంకారాల కంటే నైతికతను, వ్యక్తిగత అనుభూతుల కంటే సామూహిక చరిత్రను ప్రాధాన్యం గా నిలబెట్టిన గ్రంథం.కంచరాన భుజంగరావు కవిత్వం మన కాలపు విపత్తులను రొమాంటిసైజ్ చేయదు; వాటిని ఎదురుగా నిలబెట్టి ప్రశ్నిస్తుంది. అందువల్ల ఈ సంపుటి కేవలం పఠనానుభవానికి మాత్రమే కాక, సమకాలీన సమాజాన్ని అర్థం చేసుకునేందుకు అవసరమైన ఒక గంభీర సాహిత్య పాత్యం.

**ఎల్ ఎన్ కొల్లి–**
**9441853658**

## ఉపాధ్యాయులకొక ప్రేరణబి "గ్రేట్ టీచర్"

'దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద బడుతుంది "బికొఠారి కమీషన్ చెప్పినట్టు ఈ మాటలు ముమ్మాటికి సత్యాలు. భవిష్యత్తు తరాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత తన భుజస్కందశీ మీద ఎత్తుకున్న "గురువు" నేటి ఆధునిక సమాజానికి దీప స్తంభం లాంటివాడు.తల్లి, తండ్రి ,తర్వాత ఉపాధ్యాయుడికే ఉత్కృష్టమైన స్థానం అందించబడినందుకే మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అనే సంస్కృత సూక్తి మనకు తెలిసిందే. స్వామి వివేకానందని విశ్వవిజేతగా నిలబెట్టడానికి ప్రధాన కారణం గురువు రామకృష్ణ పరమహంసయే కదా. శ్రీరాముడినీ అంత గొప్పగా తీర్చిదిద్దిన గురువులు వశిష్ట , విశ్వామిత్రులే. శ్రీకృష్ణుడు కుచేలులను అద్భుతంగా తీర్చిదిద్దింది సాందిపుడే.. అంబేద్కర్ లో జిజ్ఞాస రగిలించి గొప్ప విద్యా వంతుణ్ణి చేసింది గురువులే కదా. కలాం ను కూడా మిస్సైల్ మ్యాన్ గా నిలిపింది గురువులే కదా. గురువు అంటే శిలను శిల్పంగా మలిచే శక్తి. గురువంటే ఒక అనంతశక్తి. విద్యార్థులలోని అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే సమున్నతమైనటువంటి బాధ్యత గురువుది. గురుబి శబ్దంలో "గు" అంధకారాన్ని సూచిస్తుంది. "రు" అంధకారాన్ని నిరోధిస్తుంది.

గురువు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే ఉత్తమ గురువు కేవలం బోధించడు. తన అనుభవమును మొత్తం రంగరించి తన ప్రవర్తన, పరిచర్యలు, ప్రయోగాల ద్వారా సన్నివేశాలను కల్పించడం ద్వారా విద్యా ర్థుల్లో దృష్టిలో జిజ్ఞాసను రగిలిస్తాడు. పాఠ్యపుస్తకాలతో బోధన సరి పుచ్చుకోకుండా పిల్లల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీస్తాడు గ్రేట్ టీచర్.

ఉపాధ్యాయులందరికీ ప్రేరణను అందించడానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లాల్ గడి మలక్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న యువ కవి ,అవధాని, పాఠ్యపుస్తక రచయిత, అవుసుల భాను ప్రకాష్ గారు చేసిన మరో ప్రయత్నమే ఈ "గ్రేట్ టీచర్". భాను ప్రకాష్ గారు పద్యసారస్వత పీఠంబి తెలంగాణ పేరుతో ఎన్నో రకాలైన సాహితీ కార్యక్రమాలు చేస్తున్నారు ఈయన నామధేయం అందరికీ సుపరిచితమే.

పుస్తకాల్లోని పాఠాలు చెప్పడమే కాదు బతుకు పాఠాలు చెప్పడం నిరంతర విద్యార్థి అయిన ఉపాధ్యాయుడు తాను నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పుతాడు. అటువంటి వారే గ్రేట్ టీచర్ అవుతారంటాడు అవధాన యువకేసరి భాను ప్రకాష్ గారు.

ఉపాధ్యాయులందరికీ గొప్ప టీచర్ గా ఎదగడానికి మనకు మనం మనలో ఉన్న లోటుపాట్లను సరి చేసుకుంటూ నిరంతర విద్యార్థిగా పుస్తక పఠన చేస్తూ విద్యార్థులను గొప్పవారిగా తీర్చిదిద్దే శక్తి మనలో ఉందంటాడు రచయిత గారు. ఈ గ్రేడ్ టీచర్ పుస్తకంలో 14 అంశాలతో ఉపాధ్యాయుడిలో మంచి లక్షణాలను సరళంగా విపులీకరించాడు రచయిత. ఉపాధ్యాయుడు తన మూర్తిమత్వాన్ని పెంపొందింపజేసుకొని, జ్ఞానంలో అందనంత ఎత్తుకు ఎదిగి ,విద్యార్థి మానసిక స్థాయికి దిగి వాడి అభిరుచికి తగ్గట్టుగా బోధన చేయడమే నిజమైన బోధనంటాడు కవి.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన నేటి కాలంలో వాటి ప్రభావం ఎంత ఉన్నా కూడా విద్యార్థిని అద్భుతంగా ప్రభావితం చేయగలిగింది కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే .అది డిజిటల్ పాఠమైన, ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ అయిన, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అయినా, బోధన ఉపకరణాలే తప్ప ఏమాత్రం ఉపాధ్యాయుడికి ప్రత్యామ్నాయం కావు. శాస్త్ర సాంకేతిక వ్యవస్థను అందిపుచ్చుకుంటూ తనదైన శైలిలో ఉపాధ్యాయుని బోధన, అభ్యసన ప్రక్రియలు సమర్థవంతంగా జరిగినప్పుడే సత్ఫలితాలు ఇస్తాయని రచయిత వివరించాడు .ఇది ముమ్మాటికి వాస్తవం.

తరగతి గదిలోకి ప్రవేశించిన ఉపాధ్యాయుడు తన మాటలతో చలక్తులతో విద్యార్థులను మంత్రముగ్ధుల్ని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది వాక్కుకున్న పదును వాడి కత్తికి లేదు మాట మనిషికున్న గొప్ప శక్తివంతమైన సాధనం ఒక్క మాటలో చెప్పాలంటే ఉపాధ్యాయుని మాట పిల్లల జీవితాలను తీర్చిదిద్దే బాట అందుకే గ్రేట్ టీచర్ తన కమ్మకంఠస్వస్ కమ్మటి కంఠస్వరంతో తన వైపుకు తిప్పుకొని బోధన చేయాలి .

పిల్లలకు విలువలను నేటి ఉపాధ్యాయుడు నూరి పోయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటాడు యువకవి భాను ప్రకాష్ గారు. బాల్యం నుండే విలువలతో కూడిన జీవన విధానాన్ని పిల్లలకు ఉపాధ్యాయుడు అందిస్తే భావి భారత పౌరులుగా నిలదొక్కుకుంటారు. విలువలు వ్యక్తి యొక్క స్థాయిని నిర్దేశిస్తాయి విలువలతో కూడిన జీవన విధానమే అత్యున్నత జీవన విధానంగా భావించబడుతున్నది. ఇలాంటి చక్కటి విషయాలను ఈ" గ్రేట్ టీచర్ "పుస్తకంలో వివరించబడినవి . ఇది ప్రతి ఒక్కరు చదువదగ్గ గ్రంథమే.

ప్రధానోపాధ్యాయుడు ఇటు బడికి అటు ప్రభుత్వానికి సంధానకర్త ఈ రెండింటిని సమన్వయంతో ముందుకు నడిపించే వ్యూహకర్త అంటాడు రచయిత. 21వ శతాబ్దపు నైపుణ్యాలను నాయకత్వ పట్టిమను వంట పట్టించుకున్న ప్రధానోపాధ్యాయులు ఎంతోమంది తమ బడులను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు మరి ఇలాంటి అద్భుతమైనటువంటి లక్షణాలను స్మరణ చేసుకోవాలంటాడు ఈ గ్రంథంలో .




పిల్లలలో పేరుకుపోయిన వెనకబాటుతనాన్ని దూరం చేయడానికి వేరే వేరే నైపుణ్యాలు కలిగి ఉన్న విద్యార్థులను వారి ఆసక్తులను గమనించి వారిలో ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయుడు వెలికి తీసి సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులుగా మనం ప్రోత్సహించి, మెరుగులు దిద్దితే, విద్యార్థి చరవాణి వినియోగం నుండి దృష్టి మరలచే అవకాశం తప్పకుండా కనిపిస్తుంది . ఇది నేటి కాలపు విద్యార్థులకు తప్పనిసరి.

అల్పాహారం చేయడం శరీరానికి ఎంత అవసరమో పుస్తక పఠనం చేయడం మనసుకి అంతే అవసరం అల్పాహారం దేహానికి శక్తినిస్తే అధ్యయనం మనసుకు పుష్టిని ఇస్తుంది . పుస్తక అధ్యయనానికి తొలిమెట్టు పఠనమే.

ఇలా యువ కవి అవధాని భాను ప్రకాష్ గారు ఉపాధ్యాయుడు తనకు తాను గొప్పవాడుగా, ఎదగడానికి ఇంకా మంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవడానికి కొత్త బోధనా విధానాలతో విద్యార్థులనాకర్షించి బోధనలో వినూత్నమైన పద్ధతులను పాటించాలనీ చెబుతాడు.గ్రేట్ టీచర్ గా ఈ సమాజానికి కనపడాలంటే ఈ తప్పనిసరిగా ఈ పుస్తకం చదవాల్సిందే . ఈ పుస్తకంలో చెప్పిన 14 అంశాలన్నీ కూడా వాస్తవానికి దగ్గరలో ఉన్నాయి .ఈ పుస్తకం చదివితేనే గ్రేట్ టీచర్ అని నేను అనను కానీ ,ఇంకా గొప్ప వాళ్ళుగా తమకు తాము స్వీయంగా నిర్మించబడతారనేది నా యొక్క వ్యక్తిగత అభిప్రాయం. తప్పనిసరిగా ప్రతి ఉపాధ్యాయుడి చేతిలో ఉండాల్సిన పుస్తకం గ్రేట్ టీచర్. ఇందులోని ప్రతి అక్షరం ఉపాధ్యాయుడిలో ఒక గొప్ప శక్తిని పునరుత్తేజాన్ని కలిగిస్తుంది అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు.

పుస్తకం ముఖచిత్రం అబి అంటే అర్థం చేయించడం ఆబి అంటే ఆలోచింప చేయడం వంటి ఉప శీర్షికతో "గ్రేట్ టీచర్" గా శీర్షిక ఎంపిక చేయడం చాలా బాగుంది. పుస్తక ముఖ చిత్రాన్ని చూడగానే తప్పకుండా చదవాలనే ఆకాంక్షను రేకెత్తించడం అభినందనీయం.

తన అనుభవాన్ని రంగరించి గ్రేట్ టీచర్ పుస్తకాన్ని అందించిన భాషోపాధ్యాయులు అవధాని అయిన భాను ప్రకాష్ గారికి ఈ సందర్భంగా అభినందనలు, శుభాకాంక్షలు

పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 82 పుస్తకం ధర 100 రూపాయలు

**పుస్తక ప్రతులకు : అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు : 9603204507**
**పుస్తక సమీక్షకులు: చంద్రకాంత్ గౌడ్ యాడవరం 9441762105**

## పుస్తకాల తోటలో (81) డా: అమ్మిన @ 77298 83223

మన భావితరం ఉన్నతంగా ఉండాలి అంటే నేటితరం పిల్లల లక్ష్యాలు ఉన్నతంగా ఉండి లక్ష్యాలకు తగిన విధంగా సాధన చేస్తే అనుకున్న లక్ష్యాలు నెరవేరడం పెద్ద కష్టమేమీ కాదు,

ఆ విధమైన లక్షణాల సమీకరణ పెద్దయ్యాక అనే చిరు బాల సాహితీపుస్తకం, తెలుగు అధ్యాపకురాలు రచయిత్రి, వురిమళ్ల సునంద గారు తాను పనిచేస్తున్న నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 35 మంది విద్యార్థుల మనోభావాలను ఆశలకు రెక్కలు తొడిగితే.... అనే ఉపశీర్షకతో పెద్దయ్యాక అనే అభిప్రాయ వ్యాసావళిని తన సంపాదకత్వంలో ప్రచురించి తెలుగు బాలసాహిత్యాన్ని సుసంపన్నం చేశారు.

సాధారణంగా ఏ పిల్లవాడిని అడిగినా తమ తమ జీవిత లక్ష్యాలుగా డాక్టరు, కలెక్టరు, ఇంజనీరు, కావాలన్న విషయాలే చెప్తారు, కానీ చక్కని కళాకారుని అవుతాను మంచి ఉద్యోగి అవుతాను టీచర్ని అవుతాను తెలుగు అధ్యాపకుని అవుతాను దేశానికి అన్నం పెట్టే రైతును రక్షణ కల్పించే సైనికుడిని అవుతాను అని మాత్రం చెప్పరు అందరి దృష్టి ఆ మూడు వృత్తుల మీదే ఉండటం సర్వసాధారణం అయిపోయింది కానీ జీవితం అంటే ఆ మూడు మాత్రమే కాదు అనే భావం విద్యార్థుల్లో కలగాలి అందుకు అటు తల్లిదండ్రులు ఇటు అధ్యాపకులు తగిన ప్రేరణాత్మక కృషి చేయాలి,

అటువంటి కృషికి ఇటువంటి అభిప్రాయావళి ఎంతగానో సహకరిస్తుంది ఉపకరిస్తుంది అనడంలో ఎలాంటి అతిశయం లేదు.

ఈ 35 మంది భావి పౌరులు తమ ఆశయాలను అందరి మాదిరే వెల్లడించిన... కొందరు మాత్రం భిన్నమైన ఆశయాలు వెల్లడించి అందరినీ ఆలోచింపజేశారు, భవిష్యత్తులో పిల్లల ఆశలు ఆశయాలు ఆ దిశగా సాగాలని కోరుకుందాం,

చల్లా నిషాత్ అనే ఆరవ తరగతి విద్యార్థి తాను పెద్దయ్యాక మంచి ఎమ్మెల్యే అవుతారని చెప్పడం కాక తన ప్రాంత అభివృద్ధి శుభ్రతల కోసం తాను ఎలా కృషి చేస్తాడో కూడా చక్కగా తెలిపాడు, ఇది ఆ రంగానికి చెందిన పెద్దలను ఆలోచింపజేస్తుంది, సభ్య సమాజం ఆరోగ్య దాయకమైన అభివృద్ధి సాధించాలి అంటే నీతి నిజాయితీలు గల మానవత్వపు విలువలు కలిగిన రాజకీయ నాయకుల అవసరం నేడు చాలా ఉంది, అనే విషయం అందరూ గమనించాలి.




కె. శివశ్రీ అనే తొమ్మిదవ తరగతి విద్యార్థిని చెప్పిన అభిప్రాయం అందరిని ఆలోచింపజేస్తుంది, తాను పెద్దయ్యాక అగ్రికల్చరల్ కోర్సు చేస్తానని, తద్వారా మొక్కలు జంతువుల అభివృద్ధికి పాటుపడతాను అంటుంది,

జి.శశాంక్, ఎస్.గౌతంకృష్ణ , అనే చిన్నారులు ఈ సమాజానికి మూల స్తంభాలైన అధ్యాపక ఉద్యోగాలు చేస్తామంటూ.... గౌతమ్ మాత్రం వాళ్ల తెలుగు పండిట్ లా... విద్యార్థులను ప్రోత్సహిస్తాను అంటాడు.

ఇక మరికొందరు విద్యార్థులు పోలీస్ అయ్యి సమాజంలోని అవినీతిని ప్రక్షాళన చేస్తాము అనడం ఆనందాన్ని కలిగిస్తుంది,

ఇక అధిక శాతం మంది విద్యార్థులు డాక్టర్లు అయ్యి ఉచిత వైద్యం అందిస్తాము అనడం సంతృప్తిని కలిగిస్తుంది, అలాగే మరికొందరు కలెక్టర్స్ ఇంజనీర్లు అయ్యి ఈ సమాజాన్ని మంచిగా తీర్చిదిద్దాము అనే విలువైన అభిప్రాయాలు పంచుకొని నవ సమాజానికి దారులు వేయడానికి సంకల్పం చేయడం, అందులో మంచి వేదికను ఈ పుస్తక రూపంలో అందించడం బాధ్యులందరూ అభినందనీయులు.

భవిష్యత్తులో ఇటువంటి అభిప్రాయ సేకరణ విద్యాలయాల్లో మరింతగా జరగడానికి ఉపకరించే ఈ పుస్తకం అందరు విధిగా చదవాలి, పెద్దయ్యాక (వ్యాసాళి) పేజీలు: 48, వెల: అమూల్యం, ప్ర తులకు: సాహితీ లోగిలి ఖమ్మం, సెల్:94947 73967.

## దేశీయ బలం మధ్య మార్కెట్ అస్థిరత కొనసాగింపు



ప్రపంచ మార్కెట్లు బలమైన బుల్ రన్ చూపుతున్నప్పటికీ భారతీయ ఈక్విటీ మార్కెట్లు దాదాపు 18 నెలలుగా పరిమిత పరిధిలోనే కొనసాగుతున్నాయి. అయితే ఇటీవల కార్పొరేట్ ఆదాయాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఫీ26 మూడో త్రైమాసికంలో నిఫ్టీ-500 కంపెనీల లాభాలు సంవత్సర ప్రాతిపదికన 16% పెరగడం వల్ల ఇటీవలి కాలంలో అత్యంత బలమైన రిపోర్టింగ్ సీజన్‌లలో ఒకటిగా నిలిచింది. రుణ వృద్ధి మళ్లీ రెండంకెల స్థాయికి చేరుకోవడం, వినియోగ సూచికలు మెరుగుపడటం మరియు వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు దేశీయ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇస్తున్నాయి.

అయితే 2026లో కొన్ని కొత్త అనిశ్చితులు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందడం వల్ల ఐటి రంగంపై స్వల్పకాలిక ఒత్తిడి కనిపిస్తోంది. అలాగే మధ్యప్రాచ్య భౌగోళిక ఉద్రిక్తతలు ముడి చమురు సరఫరా మరియు ధరలపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అయినప్పటికీ భారతదేశం యొక్క బలమైన విదేశీ మారక నిల్వలు, దేశీయ డిమాండ్ మరియు నిర్మాణాత్మక వృద్ధి అంశాలు దీర్ఘకాలంలో మార్కెట్‌కు మద్దతుగా ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు.

## వినయ్ టోన్స్ యెస్ బ్యాంక్ కొత్త సీఈఓ



యెస్ బ్యాంక్ తన కొత్త మేనేజింగ్ డైరెక్టర్ ఉ సీఈఓగా వినయ్ మురళీధర్ టొన్సెను నియమిస్తున్నట్లు ప్రకటించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనుమతితో ఆయన మూడు సంవత్సరాల కాలానికి నియమితులయ్యారు. ప్రస్తుతం సీఈఓగా ఉన్న ప్రశాంత్ కుమార్ స్థానంలో 2026 ఏప్రిల్ 6 నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. బ్యాంకింగ్ రంగంలో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన టోన్స్ ట్రెజరీ, రిటైల్ బ్యాంకింగ్, కార్పొరేట్ బ్యాంకింగ్, అంతర్జాతీయ కార్యకలాపాలు, ఆస్తి నిర్వహణ వంటి విభాగాల్లో పనిచేశారు.

ఇటీవల ఆయన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తూ భారీ రిటైల్ వ్యాపారాన్ని నడిపించారు. అంతకుముందు ఎస్బిఐ మ్యూచువల్ ఫండ్ సీఈఓగా పనిచేసిన సమయంలో సంస్థ ఆస్తుల విలువ గణనీయంగా పెరిగింది. సింగపూర్ మరియు జపాన్‌లో పనిచేసిన అనుభవంతో ఆయనకు అంతర్జాతీయ బ్యాంకింగ్‌పై కూడా మంచి అవగాహన ఉంది. మరోవైపు, 2020 నుంచి యెస్ బ్యాంక్‌ను స్థిరీకరించి బలపరిచిన ప్రస్తుత సీఈఓ ప్రశాంత్ కుమార్‌కు బ్యాంక్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## క్రాస్-ఏజ్ సహకారంతో పనితీరు మెరుగుదల

randstad

రాండ్‌స్టాడ్ విడుదల చేసిన పని పర్యవేక్షకం 2026 భారతదేశం నివేదిక ప్రకారం భారతదేశంలో ఉద్యోగుల పని సంస్కృతి వేగంగా మారుతోంది. భారతదేశంలో 85% మంది ఉద్యోగులు వివిధ వయస్సుల సహచరులతో కలిసి పనిచేయడం తమ పనితీరును మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. అలాగే 87% మంది విభిన్న అభిప్రాయాలను స్వీకరించడం వల్ల ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. 89% మంది ఉద్యోగులు తమ సంస్థ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేయగా, 88% మంది సహచరులతో బలమైన సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరడానికి వేతనం ప్రధాన కారణమైనప్పటికీ, ప్రస్తుతం 57% మంది ఉద్యోగులు పని-జీవిత సమతుల్యత కోసం తమ ఉద్యోగాల్లో కొనసాగుతున్నట్లు వెల్లడైంది.

ఇదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కార్యాలయాల్లో వేగంగా పెరుగుతోంది. భారతదేశంలో 89% మంది ఉద్యోగులు ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతుందని నమ్ముతుండగా, 60% మంది ఉద్యోగదాతలు కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే జీవన వ్యయాలు పెరగడంతో 58% మంది భారతీయులు రెండో ఉద్యోగాన్ని పరిశీలిస్తున్నారని నివేదిక చెబుతోంది. అలాగే 58% మంది ఉద్యోగులు పని చేసే ప్రదేశం మరియు సమయాల్లో సౌలభ్యం లేకపోతే ఉద్యోగాన్ని అంగీకరించబోమని తెలిపారు. ఈ నేపథ్యంలో సంస్థలు సాంకేతికతతో పాటు ఉద్యోగుల మధ్య విశ్వాసం, సహకారం మరియు స్వేచ్ఛకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఫిబ్రవరిలో మ్యూచువల్ ఫండ్ ఆస్తులు పెరుగుదల




భారతదేశ మ్యూచువల్ ఫండ్ల సంఘం (ఎఎంఎఫ్ఐ) విడుదల చేసిన ఫిబ్రవరి 2026 గణాంకాల ప్రకారం మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఆస్తుల పరిమాణం (ఎయుఎం) ₹82.03 లక్షల కోట్లకు పెరిగింది. జనవరిలో ఇది ₹81.01 లక్షల కోట్లుగా ఉండగా ఫిబ్రవరిలో పెరుగుదల నమోదైంది. మొత్తం మ్యూచువల్ ఫండ్ ఫోలియోలు 27.05 కోట్లకు చేరగా, ఒక్క నెలలోనే సుమారు 42.58 లక్షల కొత్త ఫోలియోలు చేరాయి. రిటైల్ ఫోలియోలు (ఈక్విటీ, హైబ్రిడ్, సొల్యూషన్ ఓరియెంటెడ్ స్కీమ్స్) 20.64 కోట్లకు పెరిగాయి. ఇదే సమయంలో ఈక్విటీ ఫండ్లలో వరుసగా 60వ నెల కూడా సానుకూల నికర ప్రవాహాలు కొనసాగడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూపిస్తోంది.

ఫిబ్రవరిలో సిప్ పెట్టుబడులు ₹29,845 కోట్లుగా నమోదయ్యాయి, మొత్తం సిప్ ఆస్తులు ₹16.64 లక్షల కోట్లకు చేరి మొత్తం ఎయుఎంలో సుమారు 20.3% వాటాను కలిగి ఉన్నాయి. సిప్ ఖాతాల సంఖ్య 9.44 కోట్లకు పెరిగింది. ఈ నెలలో మొత్తం 22 కొత్త పథకాలు ప్రారంభమై ₹5,357 కోట్లు సమీకరించాయి. అలాగే సిఫ్ విభాగం ఆస్తులు ₹9,711 కోట్లకు చేరి నెలవారీగా 47.9% వృద్ధి సాధించాయి. ఎఎంఎఫ్ఐ సీఈఓ వెంకట్ చలసాని ప్రకారం, మార్కెట్ అస్థిరత ఉన్నప్పటికీ పెట్టుబడిదారుల భాగస్వామ్యం పెరుగుతూ ఉండటం మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తోంది.

## జహీరాబాద్ ప్లాంట్‌లో మహిళా ఉద్యోగుల సత్కారం



మహీంద్రా & మహీంద్రాకు చెందిన మహీంద్రా ట్రాక్టర్లు జహీరాబాద్ ట్రాక్టర్ తయారీ యూనిట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులను సత్కరించింది. జహీరాబాద్లోని ఈ ప్లాంట్‌లో 350కి పైగా మహిళలు వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ సంస్థ అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పిస్తోందని తెలిపింది. ముఖ్యంగా మాతృత్వ సమయంలో మహిళలకు ఐదు సంవత్సరాల పాటు 'కెరీర్ రీయష్యూరింగ్ అండ్ ఫ్లెక్సిబిలిటీ' విధానాలు అందిస్తూ తయారీ రంగంలో ప్రత్యేక ప్రమాణాన్ని నెలకొల్పింది. 2012లో స్థాపితమైన ఈ ప్లాంట్ ఆసియాలో ఒకే కప్పు కింద ఉన్న అతిపెద్ద ట్రాక్టర్ తయారీ యూనిట్‌గా నిలిచింది. సంవత్సరానికి సుమారు 1.3 లక్షల ట్రాక్టర్ల తయారీ సామర్థ్యంతో ఇది దేశీయ మార్కెట్‌తో పాటు అమెరికా, బ్రెజిల్, ఆఫ్రికా వంటి 50కిపైగా దేశాలకు ఎగుమతులు చేస్తోంది. సుమారు 3,200 మంది ఉద్యోగులతో పనిచేస్తున్న ఈ యూనిట్‌లో 21 నుంచి 95 హార్స్‌పవర్ వరకు 250కిపైగా ట్రాక్టర్ వేరియంట్లు తయారవుతున్నాయి.

## జియో ఐపీఓకు కేంద్రం గ్రీన్ సిగ్నల్




కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో లిస్ట్ అయ్యే కంపెనీలకు సంబంధించి కనీస పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) నిబంధనలను సవరించింది. కొత్త సవరణల ప్రకారం, ఇష్యూ తర్వాత కంపెనీల మార్కెట్ విలువ ఆధారంగా వాటిని వర్గీకరించి, కనీసంగా 2.5% నుంచి 25% షేర్లను పబ్లిక్‌కు విక్రయించాల్సిన విధానం స్పష్టంగా నిర్ణయించబడింది. ఈ సవరణ సెబీ ప్రతిపాదనలను అనుసరించి 2026లో నోటిఫై చేయబడింది.

మార్కెట్ విలువ రూ.1,600 కోట్ల నుంచి రూ.5,000 కోట్ల మధ్యలో ఉంటే, కంపెనీలు మూడేళ్లలో 25% పబ్లిక్ షేర్లను చేరుకోవాలి. రూ.5,000 కోట్లకంటే ఎక్కువ మార్కెట్ విలువ కలిగిన కంపెనీలు ఐపిఓలో తక్షణమే షేర్లను విక్రయించవలసినవిగా మార్పులు చేసారు. అలాగే, 15% కంటే తక్కువ షేర్లను ప్రారంభంలో విక్రయించిన కంపెనీలకు ఐదేళ్లలో 25% షేర్ హోల్డింగ్ సాధన తప్పనిసరి.

జియో ఐపిఓ ప్రత్యేకంగా లైన్ క్లియర్ అయ్యింది. కంపెనీ మార్కెట్ విలువ సుమారు రూ.15.5 లక్షల కోట్లు (170 బిలియన్ డాలర్లు)గా అంచనా వేయబడింది. ఐపిఓలో 2.5% షేర్లను విక్రయించకపోయినా, సుమారు 4.3 బిలియన్ డాలర్లు (రూ.40,000 కోట్లు) సమీకరించగల సామర్థ్యం ఉంది.

ఈ సవరణలు జియోకు ఐపిఓలో ఆమోదం పొందడంలో కీలకంగా నిలిచాయి. ముందుగా కనీసం 5% షేర్లను విక్రయించాల్సిన నిబంధన ఆలస్యం కారణంగా ఐపిఓ కూడా ఆలస్యమవుతుండగా, కొత్త నియమాల ద్వారా జియో ఇప్పుడు పెట్టుబడిదారుల ముందుకు వెళ్ళే అవకాశం ఏర్పడింది.

కేంద్రం చేసిన ఐపిఓ నిబంధనల సవరణలు పెద్ద, మధ్యతరహా, చిన్న మార్కెట్ విలువ కలిగిన కంపెనీలకు వివిధ షేర్ విక్రయ పరిమాణాలను స్పష్టంగా నిర్ణయించాయి. ఇది పెట్టుబడిదారులకు ఐపిఓలో భిన్నమైన అవకాశాలు కల్పించడానికి, కంపెనీలకు ఆర్థిక వృద్ధికి సరైన మార్గాన్ని అందిస్తుంది. మ్యూచువల్ ఫండ్స్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు ఐపిఓలో షేర్ల సరైన పంపిణీ కోసం కొత్త మార్గదర్శకాలను అనుసరించవలసి ఉంటుంది.

జియో ఐపిఓ ప్రత్యేకంగా, దేశీయ మరియు అంతర్జాతీయ పెట్టుబడిదారుల కోసం పెద్ద ఆసక్తిని సృష్టించింది. 2.5% షేర్ల విక్రయమే అయినా, సుమారు రూ.40,000 కోట్ల సమీకరణ అంచనా పెట్టబడింది. ఇది భారతీయ ఐపిఓలలోనే అత్యంత పెద్ద మొత్తాల్లో ఒకటిగా ఉంటుంది. ఐపిఓ విజయవంతంగా పూర్తైతే, జియో మార్కెట్‌లో ప్రస్తుత స్థాయిని మరింత గట్టిపరుస్తుంది.

సవరణల ద్వారా ఐపిఓ ప్రక్రియ సులభతరం అవడం వల్ల, ఇతర పెద్ద కంపెనీలు కూడా ఐపిఓకి ముందుకు రావడానికి ప్రోత్సాహం పొందవచ్చు. కేంద్రం, సెబీతో కలసి పెట్టుబడిదారుల హక్కులు, మార్కెట్ నయమైన నిర్వహణ, షేర్ హోల్డింగ్ నిబంధనలను సమతుల్యం చేయడంలో ఈ సవరణలు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి.

## విద్యుత్తు వంట పరికరాలకు భారీ డిమాండ్



పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఎల్.పి.జి., వంట గ్యాస్ సరఫరాలో ఆందోళనలు నెలకొన్నాయి. దీని ప్రభావం దేశీయ వినియోగదారులపై పడుతూ, ఎలక్ట్రిక్ వంట పరికరాలపై భలే గిరాకీ ఏర్పడింది. ఇండక్షన్ కుక్‌టాప్‌లు, ఎలక్ట్రిక్ కెటిల్స్, రైస్ కుక్కర్లు, ఎలక్ట్రిక్ ప్రెషర్ కుక్కర్లు వంటి పరికరాల అమ్మకాలు సాధారణం కంటే రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువ పెరిగాయి.

క్రోమా, స్టోవ్‌క్రాఫ్ట్, అమెజాన్ ఇండియా వంటి ప్రధాన ఇ-కామర్స్ మరియు రిటైల్ చానెల్స్ వారంవారీగా ఇండక్షన్ కుక్‌టాప్‌ల అమ్మకాలు 3--4 రెట్లు, కొన్ని సందర్భాల్లో 30 రెట్లు పెరిగాయని తెలిపారు. రైస్ కుక్కర్లు, ప్రెషర్ కుక్కర్లు, ఎయిర్‌ఫ్రైయర్‌లు కూడా సాధారణ అమ్మకాలతో పోలిస్తే 2--4 రెట్లు పెరిగాయి.

ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు వంటి నగరాల్లో వినియోగదారులు నిమిషాల్లో ఉత్పత్తులను పొందడానికి అమెజాన్ నౌ వంటి ఫాస్ట్ డెలివరీ సర్వీసులను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. పరిశ్రమ విశ్లేషకులు, యుద్ధ పరిస్థితులు ఎల్.పి.జి. పరిమితులను కొనసాగిస్తే, విద్యుత్తు వంట పరికరాల గిరాకీ ఇంకా పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.


విద్యుత్తు వంట పరికరాల డిమాండ్ పెరుగుదలకు ప్రధాన కారణం ఎల్.పి.జి. సరఫరా లో ఇబ్బందులు. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధి మూతబడటంతో, ముడిచమురు, ఎల్.పి.జి., ఎల్ఎన్జి దిగుమతులు ఆలస్యమవుతున్నాయి. దీని ప్రభావం స్థానిక వంట గ్యాస్ ధరలు పెరగడానికి, వినియోగదారులు విద్యుత్తు ఆధారిత పరికరాల వైపు మరలడానికి దారితీస్తుంది.

ఇండక్షన్ కుక్‌టాప్‌ల అమ్మకాలు 30 రెట్లు పెరిగినట్లు అమెజాన్ ఇండియా వెల్లడించడం, వినియోగదారుల మారిన ప్రాధాన్యతను స్పష్టంగా చూపిస్తుంది. రైస్ కుక్కర్లు, ప్రెషర్ కుక్కర్లు, ఎయిర్‌ఫ్రైయర్స్ వంటి పరికరాల డిమాండ్ కూడా సాధారణ కంటే 2--4 రెట్లు పెరిగింది. ఈ పరిస్థితి షోరూమ్‌లు, ఇ-కామర్స్ చానెల్స్ రెండింటికీ లాభదాయకంగా ఉంది.

క్రోమా మరియు స్టోవ్‌క్రాఫ్ట్ లాంటి కంపెనీలు వారంవారీ అమ్మకాలలో 3--4 రెట్లు పెరుగుదలను ప్రకటించాయి. స్టోవ్‌క్రాఫ్ట్ ఎండీ రాజేంద్ర గాంధీ మాట్లాడుతూ, ఈ ట్రెండ్ కొనసాగితే, కంపెనీలు నిల్వలు, సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకోవాల్సి ఉంటుంది అని చెప్పారు.

వివిధ నగరాల్లో వినియోగదారులు నిమిషాల్లో ఆన్‌లైన్ ద్వారా పరికరాలను కొనుగోలు చేస్తున్నారు. అమెజాన్ నౌ వంటి ఫాస్ట్ డెలివరీ సర్వీసులు ప్రజలకు వేగంగా ఉత్పత్తులను అందించడానికి కీలకంగా మారాయి. పరిశ్రమ అంచనాల ప్రకారం, ఎల్.పి.జి. సరఫరా సమస్యలు కొనసాగితే, విద్యుత్తు వంట పరికరాల భవిష్యత్తు మార్కెట్ గిరాకీ ఇంకా పెరుగుతుంది.

## ఇండియా స్టాక్ మార్కెట్‌లో ఆందోళన కొనసాగుతోంది




టాప్-10 కంపెనీల నష్టాల తర్వాత సాధారణ పెట్టుబడిదారుల్లో కలిగిన ఆందోళన గణనీయంగా పెరిగింది. వ్యక్తిగత మదుపర్లు చిన్న, మధ్యస్థ స్థాయిలో పెట్టుబడులను వేర్వేరు ఫండ్స్, యూనిట్లలో విస్తరించగా, యుద్ధ ప్రభావం కారణంగా మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. మార్కెట్‌లో లిక్విడిటీ కొరత, మరియు ఉత్పన్న ఆందోళనల కారణంగా షేర్ మార్కెట్‌లో వ్యత్యాసాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

పశ్చిమాసియా యుద్ధం మరియు చమురు ధరలు ₹100 డాలర్లు దాటడం దేశీయంగా ధరలపై ప్రభావం చూపింది. ద్రవ్యోల్బణం పెరగడం, వినియోగదారుల వ్యయశీలత తగ్గడం, మరియు కంపెనీల లాభాలను ప్రభావితం చేయడం వంటి అంశాలు పెట్టుబడిదారుల ఆందోళనను పెంచాయి. ఈ పరిస్థితులు స్టాక్ మార్కెట్‌లో ఎక్స్ఛేంజ్ సూచీలలో తీవ్రమైన ఆత్మచింతను సృష్టించాయి.

విభిన్న రంగాల కంపెనీలలో ధరల గమనాల పరిశీలన బయటపెట్టు చేస్తుంది, ఫైనాన్స్, బ్యాంకింగ్, ఐటి, టెలికామ్ వంటి రంగాల్లోనూ నష్టాలు విస్తృతమవుతున్నాయి. ఉదాహరణకు, ఐసీఐసీఐ, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి పెద్ద బ్యాంక్‌లు తీవ్రంగా ప్రభావితమవగా, టీసీఎస్, రిలయన్స్ వంటి ఐటి మరియు పరిశ్రమ కంపెనీలు కూడా కొంతమేర నష్టపోయాయి.

నిపుణుల విశ్లేషణ ప్రకారం, ఈ పరిస్థితులు తాత్కాలికంగా మాత్రమే ఉండే అవకాశం ఉంది. గ్లోబల్ ఇంధన మార్కెట్ల స్థిరీకరణ, రూపాయి బలపరిచే చర్యలు, మరియు పెట్టుబడిదారుల ఆత్మవిశ్వాసం తిరిగి వస్తే, స్టాక్ మార్కెట్ మళ్లీ పునరుద్ధరణ చెందే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుతం ఉన్న వాస్తవ పరిస్థితులు పెద్ద కంపెనీల షేర్ ధరలపై ఒత్తిడి కొనసాగిస్తాయి.

## భారత్ బయోటెక్ 30 ఏళ్ల ఘనోత్సవం

BHARAT BIOTECH
30 YEARS
Lead Innovation

హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ తన 30వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ ఎల్ల, మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్ర ఎల్ల ప్రత్యేక వార్షికోత్సవ లోగోను ఆవిష్కరించారు. 1996లో ప్రారంభమైన సంస్థ హెపటైటిస్-బి, రోటావైరస్, టైఫాయిడ్, కలరా, రేబిస్ తదితర వ్యాధుల నిరోధక టీకాలను రూపొందిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా సరఫరా చేస్తోంది.

కరోనా మహమ్మారి సమయంలో భారత్ బయోటెక్ దేశీయ పరిజ్ఞానంతో కొవాగ్జిన్ టీకాను అభివృద్ధి చేసింది. ఇప్పటివరకు 125కు పైగా దేశాలకు 900 కోట్ల టీకా డోసులను సరఫరా చేసింది. 220కు పైగా పేటెంట్లు సంస్థకు సొంతం, 4,000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. వ్యవస్థాపకులు భారతీయ విజ్ఞాన శాస్త్రం ప్రపంచ ఆరోగ్య సమస్యలను పరిష్కరించగలదనే నమ్మకంతో 30 ఏళ్ల క్రితం సంస్థను ప్రారంభించారని పేర్కొన్నారు.

డాక్టర్ కృష్ణ ఎల్ల మాట్లాడుతూ, "అందుబాటు ధరలో వైద్యం అందరికీ హక్కు" అనే లక్ష్యంతో బృందం కఠినంగా పనిచేస్తోందని గుర్తించారు. సుచిత్ర ఎల్ల భవిష్యత్తులో సెల్, జీన్ థెరపీ రంగాల్లోకి అడుగుపెడుతున్నట్లు, ఇతరులను అనుసరించడం కాకుండా నాయకత్వం వహించే దిశలో సొంత తయారీ సామర్థ్యాలను నిర్మించుకున్నట్లు వెల్లడించారు.

భారత్ బయోటెక్ తన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన సామర్థ్యంతో గ్లోబల్ టీకా పరిశ్రమలో ఒక ప్రముఖ స్థానాన్ని పొందింది. ఈ 30 సంవత్సరాల పురోగతితో, సంస్థ దేశీయ మరియు అంతర్జాతీయ ఆరోగ్య రంగాల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలను కొనసాగించేందుకు సిద్ధంగా ఉంది.

భారత్ బయోటెక్ 30 ఏళ్ల పురోగతిని పరిశీలిస్తే, సంస్థ వ్యాక్సిన్ పరిశ్రమలో సరైన స్థిరత్వం, నాణ్యత మరియు విశ్వసనీయతను నెలకొల్పింది. ఇది ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర వహిస్తుంది. కంపెనీ అధునాతన శాస్త్రీయ పరిశోధన మరియు టెక్నాలజీ వలన గ్లోబల్ మార్కెట్లో తన పేరును గుర్తించుకుంది.

సంస్థ రూపొందించిన టీకాలు లక్షల మందికి జీవితాలను రక్షించడంలో మైలురాయిలుగా నిలిచాయి. ప్రత్యేకంగా హెపటైటిస్-బి, రోటావైరస్, టైఫాయిడ్ వంటి వ్యాధుల కోసం తయారు చేసిన టీకాలు చాలా దేశాల్లో ప్రజారోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపాయి. కరోనా సమయంలో దేశీయ పరిజ్ఞానం ద్వారా కొవాగ్జిన్‌ను రూపొందించడం, భారత్ బయోటెక్ సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించింది.

భవిష్యత్తులో కంపెనీ సెల్, జీన్ థెరపీ రంగాల్లో అడుగు పెట్టబోతోంది. ఈ రంగాలలో సాంకేతికత మరియు పరిశోధన సామర్థ్యం ద్వారా కొత్త వ్యాధుల కోసం టీకాలు, చికిత్సలు అందించడం లక్ష్యంగా ఉంది. ఈ ప్రయత్నాలు భారతీయ బయోటెక్ పరిశ్రమను మరింత ఆవిష్కృతం చేస్తాయి.

సంస్థ ఉద్యోగులకు కూడా పెద్ద మద్దతుగా నిలుస్తోంది. 4,000 మంది పైగా సాంకేతిక, పరిశోధన, నిర్వహణ సిబ్బందితో పని చేయడం ద్వారా, భారత్ బయోటెక్ దేశీయ టీకా పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలను విస్తరించింది. ఇది యువ శాస్త్రవేత్తలు, పరిశోధకులకు ప్రేరణగా నిలుస్తోంది.

## 8వ అంతర్జాతీయ స్టెమ్ సెల్ సదస్సు విజయవంతం




హైదరాబాద్‌లో జరిగిన 8వ అంతర్జాతీయ స్టెమ్ సెల్ కాన్ఫరెన్స్ -ఐఎస్‌సిఎస్‌జికాన్ 2026, ఇండియన్ స్టెమ్ సెల్ స్టడీ గ్రూప్ (ఐ.ఎస్.సి.ఎస్.జి.) మరియు యశోద హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 14-15, 2026 తేదీలలో నిర్వహించబడింది. ఈ రెండు రోజుల సదస్సుకు దేశ విదేశాల నుంచి 500 మందికి పైగా ఆర్థోపెడిక్ సర్జన్లు, రీజనరేటివ్ మెడిసిన్ నిపుణులు మరియు స్టెమ్ సెల్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సదస్సులో ఆధునిక రీజనరేటివ్ చికిత్సా విధానాలు, క్లినికల్ వినియోగాలు, మరియు పరిశోధనల ఫలితాలు చర్చించబడ్డాయి. సదస్సులో 50 మందికి పైగా ప్రముఖ అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, వైద్యులు, పరిశోధకులు పాల్గొని స్టెమ్ సెల్ సైన్స్ మరియు రీజనరేటివ్ మెడిసిన్ రంగంలో జరిగిన ఆధునిక పరిశోధనలు మరియు క్లినికల్ వినియోగాలపై తమ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా లైవ్ సర్జికల్ డెమోన్స్ట్రేషన్స్ ద్వారా వైద్యులు, విద్యార్థులు, పరిశోధకులు ప్రత్యక్షంగా కొత్త చికిత్సా విధానాలను పరిశీలించగలిగారు.

డాక్టర్ పి. ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐఎస్‌సిఎస్‌జికాన్ 2026 వేదిక శాస్త్రవేత్తలు, వైద్యులు ఒకే వేదికపై కలుసుకుని స్టెమ్ సెల్ పరిశోధన అభివృద్ధిపై చర్చించడానికి గొప్ప అవకాశం ఇచ్చిందని పేర్కొన్నారు. డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం మరియు డాక్టర్ ఎస్. పి. వి. ఎస్. సాకేత్ లు, లైవ్ డెమోన్స్ట్రేషన్స్ మరియు ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా పాల్గొన్నవారికి ప్రాయోగిక అవగాహన మరియు ఆధునిక రీజనరేటివ్ చికిత్సా విధానాలపై అవగాహన పెరిగిందని తెలిపారు.

సదస్సు ఆధునిక బయోమెడికల్ పరిశోధన, వైద్య ఆవిష్కరణలు, మరియు రీజనరేటివ్ మెడిసిన్ రంగాలలో హైదరాబాద్‌ను ఒక ముఖ్య కేంద్రంగా మరింత బలోపేతం చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ వేదిక భవిష్యత్తులో వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు, రోగుల చికిత్సా ఫలితాలను మెరుగుపరచడంలో కీలకంగా మారుతుందని కూడా వారు సూచించారు.

సదస్సులో పాల్గొన్న అంతర్జాతీయ నిపుణులు తమ పరిశోధనా ఫలితాలు, క్లినికల్ అనుభవాలు మరియు కొత్త చికిత్సా పద్ధతులను వివరిస్తూ, ప్రపంచ స్థాయిలో రీజనరేటివ్ మెడిసిన్ అభివృద్ధి పై దృష్టి సారించారు. వీరు భారతీయ పరిశోధకులు, వైద్యులతో అనుసంధానం పెంచడం ద్వారా, పరిశోధన ఫలితాలను వేగవంతంగా వైద్యులందరికీ అందించే మార్గాలను సూచించారు. విభిన్న సౌలభ్యాలు కలిగిన లైవ్ డెమోన్స్ట్రేషన్స్, ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా పాల్గొన్నవారికి ప్రత్యక్షంగా స్రవంతి, కణాలు, జీన్ థెరపీ, సెల్యులర్ థెరప్యూటిక్స్ వంటి ఆధునిక చికిత్సా విధానాలను పరిశీలించే అవకాశం లభించింది. ఈ ప్రాక్టికల్ అవగాహన, విద్యార్థులు మరియు యువ శాస్త్రవేత్తలకు భవిష్యత్తులో పరిశోధనలో నిమగ్నమయ్యేలా ప్రేరేపించింది.

డాక్టర్ ఎ. లింగయ్య మరియు డాక్టర్ పి. ఎల్. శ్రీనివాస్ వంటి ప్రముఖ వైద్యులు, సదస్సులో జరుగుతున్న చర్చలు, లైవ్ డెమోస్, ప్యానెల్ డిస్కషన్స్ ద్వారా, భవిష్యత్తులో రోగులకు మరింత సురక్షిత, సమర్థవంతమైన రీజనరేటివ్ చికిత్సలు అందించడానికి మార్గదర్శకంగా మారుతాయని అభిప్రాయపడ్డారు. సదస్సు భారతీయ వైద్య పరిశోధన రంగంలో కొత్త అంతర్జాతీయ సహకారాలు, పెట్టుబడులు, సాంకేతిక మార్గదర్శకాలను పెంపొందించడంలో కూడా కీలకమని నిర్వాహకులు తెలిపారు. వీటివల్ల భవిష్యత్తులో భారతదేశం రీజనరేటివ్ మెడిసిన్ మరియు స్టెమ్ సెల్ సైన్స్ రంగంలో గ్లోబల్ లీడర్‌గా గుర్తింపు పొందే అవకాశముందని తెలిపారు. ముగింపుగా, ఐఎస్‌సిఎస్‌జికాన్ 2026 సదస్సు, భారతీయ మరియు అంతర్జాతీయ పరిశోధకులను ఒకే వేదికపై తెచ్చి, అత్యాధునిక వైద్య ఆవిష్కరణలు మరియు రోగి క్షేత్రంలో వాటి వినియోగంపై చర్చించే అద్భుత వేదికగా నిలిచింది.

## ట్రూహోమ్ ఫైనాన్స్ రూ.3000 కోట్ల ఐపీఓ దాఖలు

Truhome FINANCE

అఫోర్డబుల్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపటి శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) రూ.3,000 కోట్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) కోసం భారత సెక్యూరిటీల మరియు మార్పిడి మండలికి ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్హెచ్పి) దాఖలు చేసింది. ఈ ఐపీఓలో రూ.1,500 కోట్ల కొత్త షేర్ల జారీతో పాటు మరో రూ.1,500 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. ఈ కంపెనీకి గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ వార్‌బర్గ్ పింకస్ మద్దతు ఉంది. ఐపీఓ ద్వారా సమీకరించే నిధులను వ్యాపార విస్తరణ, రుణాల పంపిణీ పెంపు, సాధారణ కార్పొరేట్ అవసరాలు మరియు మూలధన బలపరిచేందుకు వినియోగించనున్నారు.

2010లో స్థాపితమైన ఈ సంస్థ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 216 శాఖల ద్వారా సేవలు అందిస్తోంది. 2025 డిసెంబర్ నాటికి కంపెనీ ఆస్తుల పరిమాణం (ఎయుఎం) రూ.21,124 కోట్లకు చేరి భారత్‌లో మూడో అతిపెద్ద అఫోర్డబుల్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీగా నిలిచింది. 1.1 లక్షలకుపైగా కస్టమర్లకు సేవలందిస్తున్న సంస్థలో ఎక్కువ భాగం స్వయం ఉపాధి పొందినవారే. సంస్థకు చైర్‌పర్సన్‌గా దినేష్ కుమార్ ఖారా ఉండగా, ఎండీ ఉ సీఈఓగా సుబ్రమణియన్ జంబునాథన్ నాయకత్వం వహిస్తున్నారు. ఐపీఓకు జెఎం ఫైనాన్షియల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, జెఫరీస్ ఇండియా మరియు కోటక్ మహీంద్రా క్యాపిటల్ బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## హర్మూజ్ ప్రభావం కిరోసిన్ మళ్లీ ప్రవేశపెట్టిన కేంద్రం



పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా హోర్ముజ్ జలసంధి మూతపడటంతో భారత ఇంధన సరఫరాపై ప్రభావం పడింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక చర్యగా రాష్ట్రాలకు నెలవారీ కోటాకు అదనంగా 48,000 కిలోలీటర్ల కిరోసిన్‌ను కేటాయించింది. సాధారణంగా వంట అవసరాల కోసం ఇచ్చే 1 లక్ష కిలోలీటర్లకు ఇది అదనం. భారత్ ముడి చమురు దిగుమతుల్లో సగానికి పైగా, వంటకు ఉపయోగించే ఎల్‌పీజీ సరఫరాలో సుమారు 55% ఈ మార్గం ద్వారానే రావడం వల్ల సరఫరా అంతరాయం ఏర్పడింది.

ఈ పరిస్థితుల్లో హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా బయోమాస్, ఆర్‌డీఎఫ్ పెలెట్స్, బొగ్గు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించుకునేందుకు కేంద్రం అనుమతిచ్చింది. అలాగే వాణిజ్య ఎల్‌పీజీ గిరాకీలో 20%ను నిత్యావసర వ్యాపారాలకు కేటాయించాలని చమురు మార్కెటింగ్ కంపెనీలకు సూచించింది. గ్యాస్ సిలిండర్ బుకింగ్ కనీస గడువును పట్టణాల్లో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు పెంచి గిరాకీని నియంత్రించే చర్యలు కూడా తీసుకుంది.

## ఇంధన ధరలతో విమాన సర్‌ఛార్జీలు పెంపు




పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా విమాన ఇంధన ధరలు పెరగడంతో పలువురు విమానయాన సంస్థలు ప్రయాణికులపై అదనపు ఇంధన సర్‌ఛార్జీలు విధించడం ప్రారంభించాయి. ఎయిర్ ఇండియా మరియు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలపై అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. దేశీయ ప్రయాణాలకు రూ.399 వరకు, అంతర్జాతీయ మార్గాల్లో 60 నుంచి 200 డాలర్ల వరకు సర్‌ఛార్జీలు విధిస్తున్నాయి. ఇండిగో కూడా మార్చి 14 నుంచి దేశీయ, విదేశీ విమానాలపై రూ.425 నుంచి రూ.2,300 వరకు ఇంధన సర్‌ఛార్జీలను అమలు చేస్తోంది.

ఇతర విమానయాన సంస్థలు కూడా మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా టికెట్ ధరలను పెంచాయి. స్పైస్‌జెట్ విమాన ఇంధన ధరల పెరుగుదల కారణంగా సర్‌ఛార్జీ తప్పనిసరి అయిందని తెలిపింది. ఆకాశ ఎయిర్ దేశీయ, అంతర్జాతీయ టిక్కెట్లపై రూ.199 నుంచి రూ.1,300 వరకు అదనపు ఛార్జీలు విధించనుంది. అంతర్జాతీయంగా కథే పసిఫిక్, థాయ్ ఎయిర్‌వేస్, ఫిన్‌ఎయిర్ వంటి సంస్థలు కూడా టికెట్ ధరలు పెంచడం లేదా షెడ్యూల్ మార్పులు చేయడం వంటి చర్యలు తీసుకున్నాయి.

ఈ పరిణామాల ప్రభావం ప్రయాణికులపై గణనీయంగా పడుతోంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోజూ ప్రయాణించే సుమారు 90,000 మంది ప్రయాణికులు అదనపు ఛార్జీల భారాన్ని భరించాల్సి వస్తోంది. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గల్ఫ్ దేశాలకు వెళ్లే పలు విమానాలు కూడా రద్దవుతున్నాయి. ఈ నెల 1 నుంచి 13 వరకు గల్ఫ్ ప్రాంతాల నుంచి రావాల్సిన 210, వెళ్లాల్సిన 224 విమాన సర్వీసులు రద్దవ్వగా, హైదరాబాద్ నుంచి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు టికెట్ ధరలు కూడా దాదాపు రెండింతలు పెరిగాయి.

## మ్యూచువల్ ఫండ్ల ఇంట్రాడే రుణాలపై కొత్త నిబంధనలు




మ్యూచువల్ ఫండ్లు బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకునే ఒకరోజు వ్యవధి రుణాలపై మార్కెట్ నియంత్రణ సంస్థ భారత సెక్యూరిటీల మరియు మార్పిడి మండలి (సెబీ) కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. పెట్టుబడిదారుల చెల్లింపులు మరియు నిధులు అందే సమయాల మధ్య వ్యత్యాసాన్ని అధిగమించేందుకు తీసుకునే ఈ ఇంట్రాడే రుణాల వినియోగానికి స్పష్టమైన విధానం ఉండాలని నిర్ణయించింది. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

ఈ మార్గదర్శకాల ప్రకారం ఆస్తుల నిర్వహణ సంస్థ (ఎఎంసి) బోర్డు మరియు ట్రస్టీల బోర్డు ఇంట్రాడే రుణాల వినియోగ విధానానికి తప్పనిసరిగా ఆమోదం తెలపాలి. ఆమోదించిన పాలసీని కంపెనీలు తమ వెబ్‌సైట్లలో ప్రజలకు అందుబాటులో ఉంచాలి. యూనిట్ల రిడెంప్షన్, విక్రయాలు, వడ్డీ చెల్లింపులు, యూనిట్‌దారులకు ఐడీసీడబ్ల్యూ చెల్లింపులు వంటి నిర్దిష్ట అవసరాల కోసం మాత్రమే ఈ రుణాలను ఉపయోగించాల్సి ఉంటుంది.

అలాగే తీసుకునే రుణ మొత్తం ఆ రోజు రావాల్సిన నిధులను మించకూడదని సెబీ స్పష్టం చేసింది. ప్రస్తుత వ్యవస్థలో ముఖ్యంగా లిక్విడ్, ఓవర్‌నైట్ స్కీముల్లో రిడెంప్షన్ చెల్లింపులు ముందుగానే చేయాల్సి వస్తుండగా, నిధులు సాధారణంగా రోజు చివరలో అందుతాయి. ఈ సమయ వ్యత్యాసాన్ని నిర్వహించేందుకు ఇంట్రాడే రుణాలు తీసుకుంటారు. అయితే నిధులు ఆలస్యంగా రావడం వల్ల కలిగే అదనపు ఖర్చులు లేదా నష్టాలను ఫండ్ ఖాతాలో కాకుండా ఏఎంసీ స్వయంగా భరించాల్సి ఉంటుంది.

## ఐరోపా చదువులకు భారత విద్యార్థుల పెరుగుతున్న ఆసక్తి



విదేశాల్లో చదువులపై భారతీయ విద్యార్థుల ఆసక్తి పెరుగుతోందని ఆక్సిలో ఫిన్‌సర్వ్ విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. అందుబాటులో ఉన్న ఫీజులు, అధిక నాణ్యత గల విద్య కారణంగా విద్యార్థులు కొత్త గమ్యస్థానాలను ఎంచుకుంటున్నారు. ముఖ్యంగా స్పెయిన్, జర్మనీ, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దక్షిణ కొరియా వంటి దేశాలకు భారత విద్యార్థులు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నట్లు నివేదిక తెలిపింది.

అయితే విదేశీ విద్యకు సంబంధించి సంప్రదాయ గమ్యస్థానాలుగా యునైటెడ్ స్టేట్స్, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా ఇప్పటికీ అగ్రస్థానాల్లో ఉన్నాయి. ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్ (స్టెమ్) కోర్సుల కోసం ఎక్కువ మంది విద్యార్థులు అమెరికాను ఎంచుకుంటున్నారు. అదే సమయంలో ఫీజులు తక్కువగా ఉండటం, మంచి విద్యా ప్రమాణాలు, స్పష్టమైన వీసా విధానాలు, ఇంటర్న్‌షిప్ మరియు ఉద్యోగ అవకాశాలు ఐరోపా దేశాల వైపు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి.

నివేదిక ప్రకారం 2023--2025 మధ్య సంప్రదాయేతర ఐరోపా దేశాలు విద్యార్థులకు బలమైన ప్రత్యామ్నాయ గమ్యస్థానాలుగా మారాయి. అక్కడ కోర్సుల ఖర్చు సంవత్సరానికి రూ.18--40 లక్షల మధ్య ఉండగా, యూకే వంటి దేశాల్లో ఇది రూ.60--90 లక్షల వరకు ఉంటుంది. అలాగే జర్మనీ, స్పెయిన్ వంటి దేశాల్లో చదువు పూర్తయ్యాక ఉద్యోగం దొరికే సమయం తక్కువగా ఉండటంతో పాటు ప్రారంభ వేతనాలు కూడా ఎక్కువగా ఉండటం విద్యార్థుల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తోంది.

ఇక విజ్ఞానపరిస్థితిని బట్టి, విద్యార్థులు ఆర్‌ఓఐ (పెట్టుబడిపై రాబడి)ని కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారు. అంటే, ఇస్తున్న ఫీజు మరియు ఖర్చుకు తగిన అవకాశాలు, ఉద్యోగం, వేతనం ఎంత రాబడుతాయో అంచనా వేస్తున్నారు. అధిక నాణ్యత విద్యా ప్రమాణాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, వీసా సరళత మరియు తక్కువ ఖర్చుతో కూడిన దేశాలు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి.

ఆక్సిలో ఫిన్‌సర్వ్ తెలిపిన విధంగా, స్పెయిన్, జర్మనీ, న్యూజిలాండ్ వంటి దేశాలకు విద్యార్థుల గిరాకీ బలంగా ఉంది. ఈ దేశాల్లో విద్యార్థులు సంవత్సరం ముగిసిన తర్వాత ఉపాధి అవకాశాలను త్వరగా పొందగలుగుతారు. ఇక్కడి వేతనాలు, ఖర్చు సమతుల్యత, వీసా సాధ్యత వంటి అంశాలు ఆర్‌ఓఐను మరింత ఆకర్షణీయంగా చేస్తాయి.




# మోగిన ఎన్నికల నగారా



**నాలుగు రాష్ట్రాల్లో పోలింగ్ తేదీలను ప్రకటించిన ఈసీ - మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు - 30న గెజిట్ నోటిఫికేషన్ విడుదల**

న్యూఢిల్లీ : దేశంలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలుకానుంది. బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ అనౌన్స్ చేశారు. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్**

మొత్తం నియోజకవర్గాలు: 234
గెజిట్ నోటిఫికేషన్ విడుదల తేదీ: 30 మార్చి 2026 (సోమవారం)
నామినేషన్ల దాఖలు చివరి తేదీ: 06 ఏప్రిల్ 2026 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన తేదీ: 07 ఏప్రిల్ 2026 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ: 09 ఏప్రిల్ 2026 (గురువారం)
పోలింగ్ తేదీ: 23 ఏప్రిల్ 2026 (గురువారం)
ఓట్ల లెక్కింపు తేదీ: 04 మే 2026 (సోమవారం)
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026 (బుధవారం)

**పశ్చిమబెంగాల్ ఎన్నికల షెడ్యూల్**

మొదటి దశ (152 అసెంబ్లీ నియోజకవర్గాలు)
గెజిట్ నోటిఫికేషన్ విడుదల: 30 మార్చి 2026 (సోమవారం)
నామినేషన్ల దాఖలు చివరి తేదీ: 06 ఏప్రిల్ 2026 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన: 07 ఏప్రిల్ 2026 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ: 09 ఏప్రిల్ 2026 (గురువారం)
పోలింగ్ తేదీ: 23 ఏప్రిల్ 2026 (గురువారం)
రెండో దశ (142 అసెంబ్లీ నియోజకవర్గాలు)
గెజిట్ నోటిఫికేషన్ విడుదల: 02 ఏప్రిల్ 2026 (గురువారం)
నామినేషన్ల దాఖలు చిరి తేదీ: 09 ఏప్రిల్ 2026 (గురువారం)
నామినేషన్ల పరిశీలన: 10 ఏప్రిల్ 2026 (శుక్రవారం)
నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ: 13 ఏప్రిల్ 2026 (సోమవారం)
పోలింగ్ తేదీ: 29 ఏప్రిల్ 2026 (బుధవారం)
ఓట్ల లెక్కింపు: 04 మే 2026 (సోమవారం)
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026 (బుధవారం)

**కేరళ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్**

మొత్తం నియోజకవర్గాలు : 140
గెజిట్ నోటిఫికేషన్ విడుదల తేదీ: 16 మార్చి 2026 (సోమవారం)
నామినేషన్ల దాఖలు చివరి తేదీ: 23 మార్చి 2026 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన తేదీ: 24 మార్చి 2026 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ: 26 మార్చి 2026 (గురువారం)
పోలింగ్ తేదీ: 09 ఏప్రిల్ 2026 (గురువారం)
ఓట్ల లెక్కింపు తేదీ: 04 మే 2026 (సోమవారం)
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026 (బుధవారం)

**అస్సాం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్**

మొత్తం నియోజకవర్గాలు : 126
గెజిట్ నోటిఫికేషన్ విడుదల తేదీ: 16 మార్చి 2026 (సోమవారం)
నామినేషన్ల దాఖలు చివరి తేదీ: 23 మార్చి 2026 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన తేదీ: 24 మార్చి 2026 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ: 26 మార్చి 2026 (గురువారం)
పోలింగ్ తేదీ: 09 ఏప్రిల్ 2026 (గురువారం)
ఓట్ల లెక్కింపు తేదీ: 04 మే 2026 (సోమవారం)
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026 (బుధవారం)

**పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్**

మొత్తం నియోజకవర్గాలు: 30
గెజిట్ నోటిఫికేషన్ విడుదల తేదీ: 16 మార్చి 2026 (సోమవారం)
నామినేషన్ల దాఖలు చివరి తేదీ: 23 మార్చి 2026 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన తేదీ: 24 మార్చి 2026 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీ: 26 మార్చి 2026 (గురువారం)
పోలింగ్ తేదీ: 09 ఏప్రిల్ 2026 (గురువారం)
ఓట్ల లెక్కింపు తేదీ: 04 మే 2026 (సోమవారం)
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే తేదీ: 06 మే 2026 (బుధవారం)

పుదుచ్చేరితోపాటు నాలుగు రాష్ట్రాల శాసనసభల పదవీకాలం మే, జూన్‌లలో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఈ రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేసిన ఎన్నికల సంఘం. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లోనూ ఇటీవల పర్యటించింది. "ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటించాం. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు పార్టీల నేతల సలహాలు స్వీకరించాం. జిల్లా ఎలక్టోరల్ అధికారులు, ఎస్పీలు, ఐజీలు, డీఐజీలతోనూ భేటీ జరిగింది. చీఫ్ ఎలక్టోరల్ అధికారులు, సీఎస్‌లు, డీజీపీలు, నోడల్ అధికారులతోనూ భేటీ జరిగింది. ఎస్ఐఆర్‌కు సంబంధించి బీఎల్‌వోలకు మౌలిక సదుపాయాలు కల్పించాం. పారదర్శక, నిష్పాక్షికంగా ఎన్నికల కోసమే ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నాం. ఓటరు అవగాహన కార్యక్రమాల అధికారులు, యువ ఓటర్లతో మాట్లాడాం" అని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు.

నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో 17.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నాని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పారదర్శక, నిష్పా క్షికంగా ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. యువత ముందుకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. భారత్‌లో ఎన్నికల నిర్వహణ అంటే ప్రజాస్వామ్య పండుగ అంటూ వ్యాఖ్యానించారు.

**నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో ఇలా!**

మొత్తం ఓటర్ల సంఖ్య – 17.4 కోట్లు
మొత్తం అసెంబ్లీ స్థానాలు 824
పోలింగ్ స్టేషన్లు – 2.19లక్షలు
ఎన్నికల అధికారులు – 25 లక్షలు

"ఐదు రాష్ట్రాల్లో మొత్తం 25 లక్షల మంది ఎన్నికల అధికారులు ఉన్నారు. 15 లక్షల మంది పోలింగ్ సిబ్బంది, 8.5 లక్షల మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. మొత్తం 2.18 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. పోలింగ్, ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. దివ్యాంగులు, వృద్ధులు ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు దరఖాస్తు చేయాలి. అభ్యర్థుల ఫొటోలు ఈవీఎంలపై ప్రదర్శించాలని సూచించాం. పోలింగ్ ఏజెంట్ల బూత్‌లు వంద మీటర్ల తర్వాత ఏర్పాటు చేయాలి. ఓటరు సేవల కోసం ఈసీఐనెట్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేశాం. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వందశాతం

# హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌లకు మమత నజరానా

**రూ.500 చొప్పున గౌరవ వేతనాన్ని పెంచిన దీదీ - - ఇక నుంచి వారికి ప్రతినెలా రూ.2వేలు- ఈనెల నుంచే ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ బకాయిలు**



కోల్‌కతా : బంగాల్ ఎన్నికల షెడ్యూల్‌పై కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటన చేయడానికి కొన్నిగంటల ముందు సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన చేశారు. హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌ల నెలవారీ గౌరవ వేతనాన్ని మరో రూ.500 చొప్పున పెంచుతున్నట్లు ఆమె వెల్లడించారు. దీని ప్రకారం ఇకపై బంగాల్‌లోని పురోహితులు, ముఅజ్జిన్‌లకు ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.2వేల గౌరవ వేతనం లభించనుంది. ఈమేరకు వివరాలతో ఎక్స్ వేదికగా సీఎం మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనాలను పెంచే ఆదేశాన్ని ఇచ్చినందుకు తనకు సంతోషంగా ఉందని ఆమె వెల్లడించారు. ఈ సమాజపు ఆధ్యాత్మిక, సామాజిక జీవితాల కోసం పురోహితులు, ముఅజ్జిన్‌లు ఎన్నో సేవలు అందిస్తున్నారని మమత కొనియాడారు. గౌరవ వేతనం కోసం పురోహితులు, ముఅజ్జిన్‌లు కొత్తగా సమర్పించిన అన్ని దరఖాస్తులనూ ఆమోదించామన్నారు. మత సామరస్యం, సంప్రదాయ వ్యవస్థలకు మద్దతు అనేవి తమ ప్రభుత్వానికి అత్యంత కీలకమైన అంశాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతీ సామాజిక వర్గం, సంప్రదాయం వర్ధిల్లే అనుకూల వాతావరణాన్ని ఏర్పర్చేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సుసంపన్నమైన మన ఆధ్యాత్మిక వారసత్వానికి సంరక్షణకర్తలుగా వ్యవహరిస్తున్న పురోహితులు, ముఅజ్జిన్‌లు గౌరవ వేతనాలకు అర్హులని సీఎం మమత చెప్పారు.

**ఈనెల నుంచే ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ బకాయిలు**

"మాది మా – మాటీ – మనుష్ ప్రభుత్వం. మేం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం. ప్రభుత్వ విద్యాసంస్థల లక్షలాది టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల్లోని ఎయిడెడ్ విద్యా సంస్థల ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన వాగ్దానాలను కూడా నిలబెట్టుకున్నాం. వాళ్లంతా ఆర్ఓపీఏ 2009 కరవు భత్యం (డీఏ) బకాయిలూ 2026 మార్చి నెల నుంచి అందుకుంటారు. రాష్ట్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌లోని మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలు అందుతాయి" అని సీఎం మమత వెల్లడించారు.

**సుప్రీం కోర్టు ఆదేశాల ఎఫెక్ట్**

ఐదో వేతన సంఘం సిఫారసులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల చెల్లింపులు, ప్రయోజనాలలో సవరణలు చేసేందుకు రూపొందించిన మార్గదర్శకాలనే రివిజన్ ఆఫ్ పే అండ్ అలవెన్స్ (ఆర్ఓపీఏ) అంటారు. వీటిని అమలు చేయకపోవడాన్ని వ్యతిరేకిస్తూ బంగాల్‌కు చెందిన ఒక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆర్ఓపీఏ మార్గదర్శకాల ప్రకారం 2008 ఏప్రిల్ 1 నుంచి 2019 డిసెంబరు 31 వరకు పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం బకాయిలను ఉద్యోగులు, పెన్షనర్లకు అందించాలని కోరింది. ఉద్యోగ సంఘం వాదనతో ఏకీభవించిన సుప్రీంకోర్టు ధర్మాసనం, 2026 మార్చి 31లోగా 25 శాతం డీఏ బకాయిలను విడుదల చేయాలని బంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని 2025 మేలో ఆదేశించింది. మిగతా 75 శాతం డీఏ బకాయిలపై నిర్ణయాన్ని తీసుకోవడానికి నలుగురు రిటైర్డ్ జడ్జీలతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయమని బంగాల్ సర్కారుకు సుప్రీంకోర్టు నిర్దేశించింది. ఈనేపథ్యంలో డీఏ బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు అందించాలని సీఎం మమత ఆదేశాలు జారీ చేశారు. ఈనెలలోనే వాళ్లందరికీ డీఏ బకాయిలు అందుతాయని వెల్లడించారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికల వేళ ఉద్యోగులు, పెన్షనర్లను ప్రసన్నం చేసుకునేందుకే మమత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బంగాల్ ఎన్నికల షెడ్యూల్‌పై ఈసీ ప్రకటన తర్వాత ఆదివారం సాయంత్రం నుంచి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది.

# కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వండి

**ప్రధాని మోడీకి కాంగ్రెస్ నేత రాహుల్ లే ఖ**



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో విపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లేఖ రాశారు. అందులో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని కోరారు. ఈ పురస్కారం కాన్షీరామ్‌ను ఆరాధిస్తున్న లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. కాన్షీరామ్ భారత రాజకీయాల స్వభావాన్ని మార్చారని కొనియాడారు. తన ఉద్యమాల ద్వారా బహుజనులు, పేదలలో రాజకీయ అవగాహన పెంచారని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీకి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. మరోవైపు, బీఆర్ అంబేద్కర్ విషయంలో కాంగ్రెస్ చేసిన తప్పును బీజేపీ ప్రభుత్వం పునరావృతం చేయొద్దని, కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని బీఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేశారు.

'బహుజనులు, పేదల్లో రాజకీయ అవగాహన పెంచిన వ్యక్తి కాన్షీరామ్'

"ఈ రోజు మనం కాన్షీరామ్ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ఆయనకు మరణానంతరం భారతరత్న ఇవ్వాలని అభ్యర్థిస్తూ ప్రధాని మోదీకి లేఖ రాస్తున్నాను. కాన్షీరామ్ భారత రాజకీయాల స్వభావాన్ని మార్చారు. తన ఉద్యమాల ద్వారా బహుజనులు, పేదలలో రాజకీయ అవగాహన పెంచారు. బహుజనుల ఓటు, గొంతుక, ప్రాతినిధ్యం ముఖ్యమైనదని చాటిచెప్పారు. ఈ దేశం అందరికీ సమానంగా చెందుతుందని గుర్తు చేశారు. కాన్షీరామ్ ప్రయత్నాల కారణంగా ప్రజా జీవితంలోకి రావాలని ఎప్పుడూ ఆలోచించని చాలా మంది న్యాయం, సమానత్వాన్ని సాధించడానికి రాజకీయాలను ఒక మార్గంగా చూడటం ప్రారంభించారు" అని మోదీకి రాసిన లేఖలో రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

దేశ ప్రజాస్వామ్య పునాదులకు కాన్షీరామ్ బలోపేతం చేశారు : రాహుల్

భారత రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమానత్వం, గౌరవం, భాగస్వామ్యాన్ని అందిస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. కాన్షీరామ్ తన జీవితాన్ని సమాజంలోని అట్టడుగున ఉన్నవారికి ఈ విషయాన్ని తెలియజేయడానికి అంకితం చేశారని కొనియాడారు. కాన్షీరామ్ భారత ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేశారని గుర్తు చేశారు. చాలా ఏళ్లుగా దళిత మేధావులు, నాయకులు, కార్యకర్తలు కాన్షీరామ్‌ను భారతరత్నతో సత్కరించాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. వారి డిమాండ్ సరైనదేనని తాను భావిస్తున్నానని అన్నారు.

"ఇటీవల నేను ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరయ్యాను. అక్కడ ఉన్న నాయకులు, సభలో పాల్గొన్నవారు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్‌ను బలంగా పునరుద్ఘాటించారు. కాన్షీరామ్‌కు మరణానంతరం భారతరత్నను ప్రదానం చేయడం ద్వారా దేశానికి ఆయన చేసిన అపారమైన సేవలను గుర్తించినట్లవుతుంది. కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలనే నా అభ్యర్థనను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆశిస్తున్నాను" అని రాహుల్ తెలిపారు.

**రాజ్యాంగం ప్రమాదంలో ఉంది: రాహుల్**

అంతకుముందు బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రశంసించారు. పేదలు, దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన అవిశ్రాంత పోరాటం, అంకితభావం తమకు ప్రేరణ అని రాహుల్ అన్నారు. ప్రస్తుతం రాజ్యాంగం ప్రమాదంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వారు స్వయంగా దానిని అణగదొక్కడానికి చూస్తున్నారని ఆరోపించారు.


"బహుజనుల ఐకాన్ కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఆయనకు గౌరవపూర్వక నివాళులు. పేదలు, దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన అవిశ్రాంత పోరాటం, అంకితభావం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. రాజ్యాంగమే దళితులు, వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాల నిజమైన బలం అని ఆయన విశ్వసించారు. ఆ రాజ్యాంగమే నేడు ప్రమాదంలో ఉంది. అధికారంలో వాటా లేకుండా న్యాయం అసాధ్యం. ఇది కాన్షీరామ్ శాశ్వత సందేశం. బహుజన సమాజం రాజ్యాంగ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. ఎల్లప్పుడూ నిలుస్తూనే ఉంటుంది."
– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ

సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాటానికి కాన్షీరామ్ చేసిన కృషి ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, సమాజంలోని దళిత, అణగారిన, దోపిడీకి గురైన వర్గాలకు బలమైన గొంతుకైన కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఆయనకు వినయపూర్వకమైన నివాళి అని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. బహుజనుల ఐకాన్, సామాజిక సంస్కర్త అయిన కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులని కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

**కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని మాయావతి డిమాండ్**

బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌కు భారతరత్న ఇవ్వాలని ఆ పార్టీ అధినేత్రి, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ సీఎం మాయావతి డిమాండ్ చేశారు. బీఆర్ అంబేద్కర్ విషయంలో కాంగ్రెస్ చేసిన తప్పును బీజేపీ చేయవద్దని కోరారు. కాన్షీరామ్ జయంతి సందర్భంగా ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

"ఎస్పీ, కాంగ్రెస్, బీజేపీ బహుజనుల గురించి మాట్లాడుతాయి. కానీ వారి అభ్యున్నతి కోసం చాలా అరుదుగా పనిచేస్తాయి. ముస్లిం సమాజం ఈ పార్టీలకు దూరమైంది. బ్రాహ్మణ సమాజం బీఎస్పీతో జతకట్టడంతో ఎస్పీ రాజకీయ, కుల వైరం తీవ్రమైంది. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్‌ను భారతరత్నతో సత్కరించని కాంగ్రెస్ పార్టీలాగే, కేంద్రంలోని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం బహుజన నాయకుడు కాన్షీరామ్‌ని భారతరత్నతో సత్కరించడంలో ఇక ఆలస్యం చేయకూడదు. రాజ్యాంగంలో పొందుపరచినట్లుగా దేశంలో సమ సమాజాన్ని సృష్టించడంలో కాన్షీరామ్ చేసిన కృషి చరిత్రాత్మకమైనది. ఈ కారణంగా ఆయన ప్రజల హృదయాల్లో బతికే ఉన్నారు" అని మాయావతి పేర్కొన్నారు.



# నెతన్యాహు మృతి వార్తలు వైరల్

**అది ఏఐ వీడియో అంటూ కొట్టిపాడేసిన ఇజ్రాయెల్ క్లారిటీ**

న్యూఢిల్లీ : ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మృతి చెందారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. యుద్ధ పరిస్థితుల మధ్య ఆయన ప్రాణాలు కోల్పోయారంటూ నెట్టింట పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై స్పందించిన నెతన్యాహు కార్యాలయం ఆ వార్తలన్నింటినీ ఖండించింది. ప్రధాని క్షేమంగానే ఉన్నారని స్పష్టంచేసింది.

**అనుమానాస్పద అంశాలు ఉన్నాయంటూ!**

ఆ ఊహాగానాలకు కారణం ఇటీవల నెతన్యాహు విడుదల చేసిన ఒక వీడియో. శుక్రవారం జరిగిన ఓ సమావేశంలో పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఆయన మాట్లాడారు. ఆ సమావేశానికి సంబంధించిన వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. అయితే ఆ వీడియోను పరిశీలించిన కొందరు నెటిజన్లు అందులో అనుమానాస్పద అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**క్లాసిక్ ఫింగర్ గ్లిచ్?**

ప్రత్యేకంగా వీడియోలో నెతన్యాహు చేతిని ఎత్తి మాట్లాడే సమయంలో ఆయన కుడి చేతికి ఆరు వేళ్లు ఉన్నట్లు కనిపించిందని కొందరు సోషల్ మీడియా వినియోగదారులు వ్యాఖ్యానించారు. వీడియోలోని ఒక క్షణాన్ని చూపిస్తూ అది ఏఐ వీడియోలో కనిపించే క్లాసిక్ ఫింగర్ గ్లిచ్ అని ఆరోపించారు. దీంతో ఆ వీడియో కృత్రిమ మేధస్సుతో తయారు చేసినదే కావచ్చని అనుమానాలు వ్యక్తమయ్యాయి.

**బీబీ ఎక్కడ?**

ఆ అనుమానాల నేపథ్యంలో నెట్టింట చర్చలు మరింత వేగం పుంజుకున్నాయి. నిజంగా నెతన్యాహు బతికే ఉన్నారా? ఆయనకు ఏమైంది? అనే ప్రశ్నలు విస్తృతంగా చర్చకు వచ్చాయి. కొందరు అయితే ఆయన ఇప్పటికే హతమయ్యారని కూడా ప్రచారం చేయడం ప్రారంభించారు. ఈ వ్యవహారంపై అమెరికాకు చెందిన కన్జర్వేటివ్ వ్యాఖ్యాత ఓవెన్స్ కూడా స్పందించారు. బీబీ ఎక్కడ? అంటూ ఆమె సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు.

ఆరు వేళ్లు కనిపించాయని చెబుతూ! నెతన్యాహు కార్యాలయం ఏఐతో రూపొందించిన వీడియోలను ఎందుకు విడుదల చేస్తోందో వివరించాలని ఆమె డిమాండ్ చేశారు. విడుదల చేసిన వీడియోను తర్వాత ఎందుకు తొలగించారనే అంశంపై కూడా ఆమె సందేహాలు వ్యక్తం చేశారు. అమెరికా ప్రభుత్వంలో కూడా ఈ విషయంలో ఆందోళన ఉందా? అని ఆమె ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో చర్చలు మరింత వేడెక్కాయి. కొందరు వీడియోను విశ్లేషిస్తూ స్క్రీన్‌షాట్లు షేర్ చేశారు. ఆరు వేళ్లు కనిపించాయని చెబుతూ వివిధ పోస్టులు పెట్టారు. దీనితో నెతన్యాహు మృతి చెందారనే ప్రచారం వేగంగా వ్యాపించింది. ఈ పరిస్థితుల్లో స్పందించిన నెతన్యాహు కార్యాలయం ఆ వార్తలను పూర్తిగా ఖండించింది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అసత్యమని స్పష్టం చేసింది. ప్రధాని ఆరోగ్యంగా ఉన్నారని, సాధారణంగానే తన విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపింది. వీడియోలో కనిపించిన అనుమానాస్పద దృశ్యాలు కెమెరా కోణం, వెలుతురు ప్రభావం లేదా చేతి ఆకారంతో ఏర్పడిన దృశ్య భ్రమ కావచ్చని నిపుణులు కూడా పేర్కొన్నారు.

**పిల్లల ప్రాణాలు తీసే వ్యక్తిగా!**

ఇదిలా ఉండగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవల ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు జరిపిన తర్వాత పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఈ సంఘటనల నేపథ్యంలో ప్రాంతీయ భద్రతపై అనేక దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే నెతన్యాహు మృతి వార్తలు వెలువడడం మరింత చర్చకు దారితీసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కూడా నెతన్యాహుపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. పిల్లల ప్రాణాలు తీసే వ్యక్తిగా ఆయనను అభివర్ణిస్తూ తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది.

పీఎన్‌జీ ఉన్న వారికి

# ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ రద్దు

**కేంద్రం సంచలన నిర్ణయం**

**పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఇప్పటికే గ్యాస్ కొరత**

**గెజిట్ విడుదల చేసిన కేంద్రం**



తెలంగాణ బ్యూరో ప్రతినిది : పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరాలో ఏర్పడిన అంతరాయం భారత్‌లో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల కొరతకు దారి తీసింది. గ్యాస్ సిలిండర్లకు భారీగా డిమాండ్ పెరగడంతో అక్రమార్కులు దీనిని బ్లాక్ మార్కెట్ దందాకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. పైపుడ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్నవారికి డొమెస్టిక్ ఎల్‌పీజీ రద్దు చేసింది. పీఎన్జీ కలిగి ఉండి అదే సమయంలో డొమెస్టిక్ ఎల్‌పీజీ కనెక్షన్ ఉన్నవారు ఇకపై ఎల్‌పీజీ కనెక్షన్‌ను ఉంచుకోవడానికి వీల్లేదని ఈ మేరకు తాజాగా కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ కీలక మార్పులు చేస్తూ అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పైప్డ్ గ్యాస్ ఉన్న వారు వెంటనే తమ ఎల్‌పీజీ కనెక్షన్లు సరెండర్ చేయాలని ఆదేశించింది. పీఎన్జీ కనెక్షన్ ఉన్న ఇళ్లకు ప్రభుత్వ రంగ చమురు సంస్థలు కొత్తగా ఎల్‌పీజీ కనెక్షన్లు ఇవ్వడం కానీ సరఫరా చేయడం కానీ నిషేధించింది.

**మొన్న ఒక్క రోజే 24 లక్షల సిలిండర్లు డెలివరీ:**

యుద్ధం కారణంగా దేశంలో గ్యాస్ విషయంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పెద్ద ఎత్తున గ్యాస్ సిలిండర్ల బుకింగ్స్ పెరిగాయాయి. ఈ క్రమంలో మొన్న శనివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 24 లక్షల ఎల్పీజీ సిలిండర్లు డెలివరీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఇందులో ఇండియన్ గ్యాస్ 93,826, హెచ్‌పీ 79,974, భారత్ గ్యాస్ కు సంబంధించి 68,571 మొత్తం 2,42,371 సిలిండర్లు డెలివరీ చేయబడ్డాయని చమురు సంస్థలు వెల్లడించాయి.

## భీకర యుద్ధం- తక్షణమే ఆపండి: పోప్ పిలుపు



శ్రూషిఘ్ఫరణ్ అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం మొదలై 16వ రోజుకు చేరుకుంది. పశ్చిమాసియాలో పరస్పర దాడులతో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు సైనిక కేంద్రాలే లక్ష్యంగా సాగిన దాడులు, ఇప్పుడు చమురు క్షేత్రాలపై గురి పెడుతున్నాయి. ఇరాన్ మిలిటరీ సదుపాయాలు, చమురు క్షేత్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్ కూడా ఏమాత్రం తగ్గకుండా ప్రతీకారదాడులు కొనసాగించింది. అమెరికా, ఇజ్రాయెల్ సైనిక సదుపాయాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. పశ్చిమాసియాలో ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న వేళ పోప్ లియో శ1ం కీలక ప్రకటన చేశారు. తక్షణమే యుద్ధానికి ముగింపు పలకాలని పిలుపునిచ్చారు.

"పశ్చిమాసియాలో క్రైస్తవుల తరఫున, సన్మార్గంలో నడిచే స్త్రీ, పురుషులందరి తరఫున, ఈ సంఘర్షణకు కారణమైన వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. చర్చల మార్గాలు తిరిగి తెరుచుకోవడానికి తక్షణమే కాల్పులను విరమించండి. హింస అనేది ఎన్నటికీ ప్రజలు కోరుకుంటున్న న్యాయం, స్థిరత్వం, శాంతిని తీసుకురాలేదు" అని అన్నారు. వాస్తవానికి ఆయన అమెరికాకు చెందిన వ్యక్తి అయినప్పటికీ, తన ప్రసంగంలో యూఎస్, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకపోవడం గమనార్హం.

## మొజ్తాబా ఖమేనీ తీవ్రంగా గాయపడ్డారా?

**మొజ్తాబా ఖమేనీ ఆరోగ్య పరిస్థితిపై ఉత్కంఠ**


న్యూఢిల్లీ : ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆరోగ్య పరిస్థితిపై నెలకొన్న ఉత్కంఠకు భారత నిఘా వర్గాల తాజా నివేదిక కొంత స్పష్టతనిచ్చింది. ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మొజ్తాబా ఖమేనీ తీవ్రంగా గాయపడి కదలలేని స్థితిలో ఉన్నట్లు జాతీయ మీడియా కథనాలు భారత నిఘా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొన్నాయి. తన తండ్రి అలీ ఖమేనీ మరణించిన అదే దాడిలో మొజ్తాబా కూడా తీవ్రంగా గాయపడ్డారని తెలిపాయి. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని, దీనివల్ల బయటి ప్రపంచంతో నేరుగా సంబంధాలు పెట్టుకోలేకపోతున్నారని వివరించాయి.

మొజ్తాబా ఖమేనీ పేరుతో వస్తున్న సందేశాలన్నింటినీ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పర్యవేక్షిస్తోంది. మొజ్తాబా తరఫున ప్రకటనలను రూపొందించి ఐఆర్‌జీసీ విడుదల చేస్తోందని సమాచారం. ఇటీవల ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టేందుకు మొజ్తాబా హాజరు కాలేదు. బదులుగా కేవలం ఆయన ఫోటోను మాత్రమే అక్కడ ఉంచారు. ఈ నేపథ్యంలో మొజ్తాబా ఆరోగ్య పరిస్థితిపై అనుమానాలను మరింత పెంచింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కూడా మొజ్తాబా బతికే ఉన్నారా లేదా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. ఆయన బతికి ఉన్నా తీవ్రంగా గాయపడి ఉండొచ్చని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ సైతం ఇదే తరహాలో పేర్కొన్నారు. మొజ్తాబా గాయపడి, గుర్తుపట్టలేకుండా ఉండొచ్చని చెప్పారు.

మరోవైపు ఇరాన్‌లో అంతర్గత అస్థిరత ఏర్పడకుండా ఉండేందుకు ఐఆర్‌జీసీ చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. మొజ్తాబా ఆరోగ్యంపై సమాచారం బయటకు పొక్కకుండా పూర్తి నియంత్రణను తన చేతుల్లోకి తీసుకుంది. ఇరాన్‌లో భయాందోళనలు కలగకుండా ఉండేందుకే ఆయన పేరుతో పాత ఫోటోలు లేదా రాతపూర్వక సందేశాలను విడుదల చేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ సైనిక నాయకత్వం నియంత్రణలో మొజ్తాబా ఖమేనీ ప్రస్తుతం ఒక 'తాత్కాలిక నేత'గా మాత్రమే పరిమితమయ్యారని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొజ్తాబా ఖమేనీ మళ్లీ ప్రజల ముందుకు వచ్చేంత వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని పేర్కొన్నాయి.

**దద్దరిల్లుతున్న పశ్చిమాసియా :** ఇక, ప్రస్తుతం దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా దద్దరిల్లూతూనే ఉంది. ఇరాన్ తాజాగా గల్ఫ్‌లోని అమెరికా బేస్‌లు, ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. ఇజ్రాయెల్, అమెరికా కలిసి సంయుక్త దాడుల కొనసాగించగా, ఇస్ఫహాన్ నగరం పేలుళ్లతో మార్మోగిపోయింది. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో 14 పశ్చిమాసియా దేశాలను ఖాళీ చేయాలని అమెరికన్లను ట్రంప్ సర్కార్ ఆదేశించింది. కాగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో డజన్ల కొద్దీ ప్రజలు మృతి చెందినట్లు తెలుస్తోంది. సైనిక, పారిశ్రామిక ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులపైనా అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఫార్స్ రాష్ట్ర రాజధాని షిరాజ్‌లో ప్రజలు నివసించే ప్రాంతంలో అమెరికా–ఇజ్రాయెల్ దాడులు చేసినట్లు తష్నీమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఇరాన్ వ్యాప్తంగా 153 ఆరోగ్య కేంద్రాలు ధ్వంసమైనట్లు పేర్కొంది. పశ్చిమ ఇరాన్‌లో ఆదివారం భారీ ఎత్తున దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.

**తగ్గనంటున్న ఇరాన్** ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ఐఆర్ జీసీ 51వ విడత దాడులు చేసినట్లు ప్రకటించింది. సౌదీలో అల్ ఖర్జ్ బేస్, యూఏఈలోని అల్ ధఫ్రా, ఫుజైరా, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా. దాడులు చేసినట్లు పేర్కొంది. గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న అమెరికన్ బ్యాంకుల శాఖలపై కూడా దాడులు విస్తరిస్తామని హెచ్చరించింది. తమ పారిశ్రామిక కేంద్రాలపై దాడులు చేస్తున్నాయని ఆరోపించిన ఇరాన్, అమెరికా తన పరిశ్రమలను మధ్య ప్రాచ్యం నుంచి ఖాళీ చేయాలని డిమాండ్ చేసింది.




# విశాఖలో సెమీ రింగ్ రోడ్

● శాశ్వతంగా ట్రాఫిక్ సమస్య పరిష్కారం
● 85 కిలో మీటర్ల నిడివిలో ఆరులైన్ల రహదారి నిర్మాణం
● టెండర్ల ప్రక్రియకు చర్యలు
● మీడియాతో మంత్రి నారాయణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖపట్నంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సెమీ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. నగరం వేగంగా విస్తరిస్తుండటంతో రవాణా ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టును అమలు చేయాలని భావిస్తోంది. ఈ విషయాన్ని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. విశాఖలో నిర్వహించిన పట్టణ గృహ నిర్మాణ శాఖ ప్రాంతీయ కార్యశాలలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. విశాఖపట్నం భౌగోళిక పరిస్థితుల కారణంగా పూర్తి రింగ్ రోడ్డు నిర్మించడం సాధ్యం కాకపోవడంతో సెమీ రింగ్ రోడ్డు ప్రతిపాదన తీసుకొచ్చారు. నగరానికి ఒక వైపు సముద్రం, మిగతా వైపుల కొండలు ఉండటంతో పూర్తి వలయాకార రహదారి నిర్మాణానికి అనుకూల పరిస్థితులు లేవని అధికారులు చెబుతున్నారు. అందుకే నగరాన్ని అర్ధ వలయంలా చుట్టే విధంగా సెమీ రింగ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. సుమారు 85 కిలోమీటర్ల పొడవుతో ఆరు లైన్లుగా ఈ రహదారిని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అనకాపల్లి, పెందుర్తి, ఆనందపురం ప్రాంతాల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు ఈ మార్గాన్ని అనుసంధానం చేయాలనే ఆలోచనలో ఉన్నారు. నగరంలోకి ప్రవేశించకుండా పైభాగం నుంచి వెళ్లే ఈ రహదారి ద్వారా ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన అలైన్‌మెంట్, రహదారి వెడల్పు, అవసరమయ్యే భూసేకరణ, వంతెనల నిర్మాణం వంటి అంశాలపై విశాఖ మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ అధ్యయనం చేపట్టింది. ఇందుకోసం నిపుణుల సలహాలను కూడా కోరింది. అధ్యయనం పూర్తయిన తరువాత ప్రాజెక్టు అమలుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇదే సమయంలో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుపై కూడా మంత్రి స్పందించారు. రెండు నుంచి మూడు నెలల్లో కేంద్ర ప్రభుత్వ అనుమతులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆలోపు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి మూడు సంవత్సరాల్లో మెట్రో నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. సెమీ రింగ్ రోడ్డు, మెట్రో వంటి ప్రాజెక్టులు అమలైతే విశాఖ నగర రవాణా వ్యవస్థకు పెద్ద ఊరట లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## విశాఖ మెట్రోకు పట్టాలెక్కిన ప్రణాళిక

**త్వరలో పనులు ప్రారంభం?**

● కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కీలక ఆదేశాలు
● మొదటి దశలో 46.23 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం



విశాఖ నగర రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారంగా భావిస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టు త్వరలో పట్టాలెక్కే సూచనలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి కీలక మార్గదర్శకాలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు ప్రారంభించింది.

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్తం వేగంగా అడుగులు వేస్తోంది. ఇందుకు సంబంధించిన కీలక మార్గదర్శకాలను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది.మెట్రో నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, ఆర్థిక అంశాలపై రాష్ట్ర మున్సిపల్ శాఖ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో కలిసి చర్చలు జరుపుతోంది. అలాగే ఎన్వీడీ జంక్షన్ తదితర ప్రాంతాల ప్రతిపాదిత కారిడార్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.మొదటి దశలో మొత్తం 46.23 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం చేపట్టేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ మేరకు డీపీఆర్ సిద్ధం చేయడం, అవసరమైన అనుమతులు పొందడం వంటి ప్రక్రియలు వేగవంతం అయ్యాయి.విశాఖ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మెట్రో ప్రాజెక్టు కీలకంగా మారింది. ఈ ప్రాజెక్టు అమలు అయితే నగర రవాణా వ్యవస్థ మరింత ఆధునికంగా మారడంతో పాటు ప్రజలకు వేగవంతమైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని అధికారులు భావిస్తున్నారు.అవసరమైన అనుమతులు పూర్తయ్యాక మెట్రో పనులు ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

## లక్షన్నర ఎకరాలకు మోక్షం!

● దేవుడి భూములపై ప్రభుత్వం కసరత్తు
● దేవుడి భూముల్లో ఇతరులవి లక్షన్నర ఎకరాల పైనే
● 2011లో ఎడాపెడా నిషేధిత జాబితాలో చేర్చేసిన వైనం
● వాటికి మోక్షం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రం లో దేవుడి భూముల్లో 1.5 లక్షల ఎకరాల పేదల ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను త్వరలోనే ప్రభుత్వం చేపట్టనుంది. ఈ మేరకు కసరత్తు చేస్తోంది. 2011లో దేవాదాయ శాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో చేర్చే కార్యక్రమంలో ఇతరులకు చెందిన భూములను కూడా ఇందులోకి చేర్చారు. దీంతో యాజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆ భూముల తమవంటూ సంబంధిత పత్రాలతో ఎంతోమంది భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వాటికి ఎన్వోసీ (నిరభ్యంతర ధ్రువపత్రం) జారీ చేసేందుకు అధికారలు అలసత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ అంశంపై ఆరా తీయగా 1.5 లక్షల ఎకరాలకు పైనే ఉన్నాయని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే రాష్ట్రంలో దేవాదాయ శాఖ పరిధిలోని మఠాలు, దేవాలయాల, ఇతర సంస్థలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కలిపి మొత్తంగా 27,748 ఉన్నాయి. ఈ సంస్థలకు వ్యవసాయ భూమి, గుట్టలు, కొండలు తదితరాలతో కలిపి 4.67 లక్షల ఎకరాల భూమిని కలిగి ఉన్నాయి. ఇందులో వ్యవసాయేతర భూముల విషయానికి వస్తే 9.05 లక్షల చదరపు గజాలు ఉందని నిర్ధారించారు.ఉదాహరణకు సర్వే నంబర్ 42లో 20 ఎకరాలుంటే ఇందులో 42/1లో ఆలయానికి 4 ఎకరాలే ఉందని అనుకుందాం. అంటే నాలుగు ఎకరాలు మాత్రమే నిషేధిత జాబితాలో చేర్చాలి. కానీ సబ్డివిజన్ పేర్కొనకుండా సర్వే నంబర్ 42ని నిషేధిత జాబితాలో అధికారులు చేర్చేశారు. దీంతో ఇతరులకు చెందిన 16 ఎకరాలు విక్రయించుకోలేని పరిస్థితి.ఈ క్రమంలోనే 2016లో మరోసారి నిషేధిత జాబితా పరిశీలించి, తప్పులు సరిచేసేందుకు అవకాశమిచ్చారు. ఆ సమయంలో చాలాచోట్ల పొరపాట్లను సరిచేయకపోవడంతో పాటు అదనంగా మరికొన్ని భూములను చేర్చారు.సీఎం ఆదేశాలతో కదలిక ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రావడంతో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రిజిస్ట్రేషన్ శాఖ ప్రధాన కార్యాలయం నుంచి నిషేధిత జాబితాలో ఉన్న దేవాలయ భూముల వివరాలు సేకరించారు. ఇందులో లక్షన్నర ఎకరాలకు పైగా ఇతరులకు సంబంధించిన భూములను చేర్చినట్లు తేలింది. దీంతో జిల్లాల్లో ఆలయాల వారీగా సర్వే నంబర్లతో సహా వాటి ఆస్తుల వివరాలు, నిషేధిత జాబితాలో ఉన్న భూములతో అధికారులు సరిపోల్చనున్నారు.

# రైతు చేతిలో స్మార్ట్ పాలన వాట్సాప్‌తో పల్లెల్లో విప్లవం !

● గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ శకం ప్రారం
● ప్రభుత్వ సేవలు నేరుగా రైతుల మొబైల్‌కు
● ఫిర్యాదులు, సూచనలకు వెంటనే స్పందించే వ్యవస్థ
● పల్లె ప్రజలకు సులభమైన పాలన అందించే కొత్త ప్రయత్నం




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ పాలనకు కొత్త దిశను చూపుతోంది. ప్రజలకు సులభంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం వాట్సాప్ ఆధారిత స్మార్ట్ గవర్నెన్స్ వ్యవస్థను ప్రారంభించింది. ముఖ్యంగా రైతులు, గ్రామీణ ప్రజలు ప్రభుత్వ సేవలను తేలికగా పొందేందుకు ఈ విధానం ఎంతో ఉపయోగపడనుంది.

ఆంధ్రప్రదేశ్లో స్మార్ట్ గవర్నెన్స్ వైపు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలను త్వరగా, సులభంగా అందించేందుకు వాట్సాప్ ఆధారిత సేవలను విస్తృతంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ వ్యవస్థ ద్వారా రైతులు, గ్రామీణ ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలు నేరుగా ప్రభుత్వానికి తెలియజేయగలుగుతారు.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవల వినియోగం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సాంకేతికతను ఉపయోగించి ప్రభుత్వ సేవలను ప్రజల దరిదాపుల్లోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొబైల్ ఫోన్ ఉన్న ప్రతి వ్యక్తి వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందగలగడం ఈ విధానంలో ప్రధాన ప్రత్యేకతగా నిలుస్తోంది.

రైతులు తమకు సంబంధించిన పంటల సమాచారం, పథకాల వివరాలు, సబ్సిడీలు, సహాయ కార్యక్రమాల గురించి వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. అలాగే తమ సమస్యలను అధికారులకు తెలియజేసి త్వరితగతిన పరిష్కారం పొందే అవకాశం ఉంటుంది. ఫిర్యాదులు పంపిన వెంటనే సంబంధిత శాఖలకు సమాచారం చేరే విధంగా ఈ వ్యవస్థను రూపొందించారు.గ్రామాల్లో నివసించే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గించడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యంగా ఉంది. ఇంట్లో నుంచే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడం వల్ల సమయం, ఖర్చు రెండూ తగ్గుతాయని అధికారులు చెబుతున్నారు.ఈ విధానం అమల్లోకి రావడం ద్వారా గ్రామీణ ప్రజలకు మరింత పారదర్శకమైన పాలన అందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజల సమస్యలను త్వరగా గుర్తించి పరిష్కరించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.డిజిటల్ సాంకేతికతను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లి ప్రజల జీవితాలను సులభతరం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రైతులు, గ్రామీణ ప్రజలు ఈ సేవలను వినియోగించుకొని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించింది.

# సంక్షోభంలో గెలాక్సీ గ్రానైట్



● స్తంభించిన విదేశీ ఎగుమతులు
● వార్ రిస్క్ ప్రీమియం, వార్ సెస్సు విధిస్తున్న షిప్పింగ్ కంపెనీలు ● పెరుగుతున్న రవాణా ఖర్చులు
● మరో మార్గం లేక స్వదేశీ మార్కెట్‌ను ఆశ్రయిస్తున్న వ్యాపారులు ● రేవుల్లో నిలిచిన 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల గ్రానైట్.

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ప్రకాశం జిల్లా చీమకుర్తి ప్రాంతంలో గెలాక్సీ గ్రానైట్ పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఇరాన్--పశ్చిమ ఆసియా ప్రాంతంలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు ఈ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపాయి. అంతర్జాతీయ రవాణా వ్యవస్థ దెబ్బతినడంతో చీమకుర్తి నుంచి విదేశాలకు వెళ్లే గ్రానైట్ ఎగుమతులు దాదాపు నిలిచిపోయాయి. ఫలితంగా క్వారీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, అలాగే ఓడరేవుల్లో భారీగా గ్రానైట్ నిలిచిపోయి వ్యాపారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీమకుర్తి ప్రాంతంలో తవ్వే బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ కలిగిన ఖనిజంగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు, యూరప్, చైనా వంటి అంతర్జాతీయ మార్కెట్లకు ఈ గ్రానైట్ పెద్ద ఎత్తున ఎగుమతి అవుతుంటుంది. అయితే పశ్చిమ ఆసియాలో యుద్ధ ఉద్రిక్తతలు పెరగడంతో సముద్ర మార్గాల్లో అనిశ్చితి నెలకొంది. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి ప్రాంతంలో భద్రతా పరిస్థితులు క్షీణించడంతో నౌకాయాన సంస్థలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. దీనివల్ల రవాణా వ్యవస్థ దెబ్బతిని గ్రానైట్ ఎగుమతులు ఆగిపోయాయి.చీమకుర్తిలో సాధారణంగా నెలకు సుమారు 60 వేల క్యూబిక్ మీటర్ల వరకు గ్రానైట్ తవ్వకం జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు దాదాపు 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల గ్రానైట్ విదేశాలకు పంపించేందుకు సిద్ధం చేసినట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అయితే అందులో గణనీయమైన భాగం గల్ఫ్ దేశాల ఓడరేవుల్లోనే నిలిచిపోయింది. కొన్ని నౌకలు గమ్యస్థానాలకు చేరకముందే తిరిగి వెనక్కి మళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెన్నై నుంచి చైనా వెళ్లే నౌకాయానం కూడా కొన్ని చోట్ల అంతరాయం ఎదుర్కొన్నట్లు సమాచారం. దీంతో ఇప్పటికే ఎగుమతికి పంపిన సరుకు కూడా నిలిచిపోవడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యుద్ధ పరిస్థితుల ప్రభావంతో షిప్పింగ్ కంపెనీలు వార్ రిస్క్ ప్రీమియం, వార్ సెస్సు పేరుతో అదనపు ఛార్జీలు విధిస్తున్నాయి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగాయి. ఒక్కో కంటైనర్‌పై రోజుకు లక్షల రూపాయల వరకు అదనపు భారం పడుతోందని ఎగుమతిదారులు చెబుతున్నారు. రవాణా ఖర్చులు పెరగడంతో ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న సరుకు కూడా పంపించడం కష్టంగా మారింది. దీని వల్ల వ్యాపారులకు భారీ నష్టాలు వాటిల్లుతున్నాయి. చీమకుర్తి ప్రాంతంలో సుమారు 40కు పైగా ప్రధాన క్వారీలు పనిచేస్తున్నాయి. అదనంగా దాదాపు 1500 నుంచి 1600 వరకు ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. ఈ పరిశ్రమపై సుమారు 20 వేల మంది ప్రత్యక్షంగా ఉపాధి పొందుతుండగా, రవాణా, కట్టింగ్ యూనిట్లు, పాలిషింగ్ యూనిట్లు, ఇతర అనుబంధ రంగాల్లో లక్ష మందికి పైగా పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారు. ఎగుమతులు నిలిచిపోవడంతో ఈ రంగాల్లో పని చేసే కార్మికుల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి కొనసాగుతుండటంతో గ్రానైట్ వ్యాపారులు ఇప్పుడు దేశీయ మార్కెట్ వైపు దృష్టి సారిస్తున్నారు. ఎగుమతులు నిలిచిపోవడంతో స్వదేశీ మార్కెట్‌లో విక్రయాలు పెంచేందుకు చర్యలు ప్రారంభించారు. అయితే దేశీయంగా గెలాక్సీ గ్రానైట్‌కు డిమాండ్ పరిమితంగా ఉండటంతో పెద్దగా ఉపశమనం లభించడం లేదు. మొత్తంగా చూస్తే పశ్చిమ ఆసియా యుద్ధ పరిస్థితుల ప్రభావంతో చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ పరిశ్రమ తీవ్ర దెబ్బతింది. ఎగుమతుల్లో 70 నుంచి 80 శాతం వరకు అంతరాయం ఏర్పడగా, క్వారీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఓడరేవుల్లో లక్షల క్యూబిక్ మీటర్ల గ్రానైట్ నిలిచిపోయింది. పరిస్థితులు సాధారణ స్థితికి రావాలంటే అంతర్జాతీయ రవాణా వ్యవస్థ తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# 58 రోజులు... 58 అడుగులు

● అమరావతిలో పొట్టి శ్రీరాములు మహావిగ్రహం
● 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా అమరావతిలో విగ్రహావిష్కరణ ● తెలుగు రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల కాంస్య విగ్రహం
● నేడు సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరణ



తెలుగు ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములకు గౌరవార్థం రాజధాని అమరావతిలో నిర్మించిన 58 అడుగుల మహావిగ్రహం నేడు ఆవిష్కరణకు సిద్ధమైంది. ఆయన 125వ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. తెలుగు రాష్ట్రం కోసం ఆయన చేసిన 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని నిర్మించడం విశేషంగా నిలుస్తోంది.ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో 'స్టాచ్యూ ఆఫ్ సాక్రిఫైస్' పేరుతో భారీ స్మారక నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మృతి వనం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఆయన 125వ జయంతి సందర్భంగా ఈ స్మారక కేంద్రంలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తెలుగు ప్రజల ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆయన చేపట్టిన నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహం ఎత్తును కూడా 58 అడుగులుగా రూపొందించారు.కృష్ణా జిల్లా బొమ్ములూరుకు చెందిన కళాకారులు ఈ విగ్రహాన్ని రూపొందించారు. విగ్రహ భాగాలను దశలవారీగా తయారు చేసి అమరావతికి తరలించారు. సాంకేతిక నైపుణ్యంతో తయారైన ఈ విగ్రహం ఇప్పుడు రాజధాని ప్రాంతంలో ఒక విశిష్ట స్మారక చిహ్నంగా నిలవనుంది.మొత్తం ఎత్తు 110 అడుగులు రెండంతస్తుల భారీ వేదికపై అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని నిర్మించారు. వేదికతో కలిపి ఈ స్మారక నిర్మాణం మొత్తం ఎత్తు సుమారు 110 అడుగులుగా ఉంటుంది. సుమారు 17 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ వేదికలో అనేక సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.

గ్రౌండ్ ఫ్లోర్లో 100 మంది కూర్చునే సామర్థ్యంతో మినీ థియేటర్, మ్యూజియం, లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నారు. పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలు, ఆయన పోరాట గాథలు, తెలుగు రాష్ట్రం కోసం చేసిన త్యాగం గురించి ప్రజలకు తెలియజేసేలా ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.100 టన్నుల భారీ నిర్మాణం ఈ విగ్రహ నిర్మాణం సాంకేతికంగా కూడా ప్రత్యేకతను సంతరించుకుంది. మొత్తం నిర్మాణ బరువు సుమారు 100 టన్నులుగా ఉంటుంది. అందులో విగ్రహాన్ని తయారు చేయడానికి సుమారు 30 టన్నుల కంచును ఉపయోగించారు. విగ్రహాన్ని బలంగా నిలబెట్టేందుకు లోపల 70 టన్నుల బరువైన ఇనుప గడ్డర్లను అమర్చారు.మొదటి దశలో భాగంగా రెండంతస్తుల వేదికతో పాటు విగ్రహాన్ని పూర్తిచేసి మార్చి 16న ఆవిష్కరణకు సిద్ధం చేశారు. రెండో దశలో భాగంగా 2,000 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మాణం, పార్క్ అభివృద్ధి వంటి పనులను చేపట్టనున్నారు.6.8 ఎకరాల్లో స్మృతి వనం రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో ప్రభుత్వం 6.8 ఎకరాల విస్తీర్ణంలో పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రాజెక్టుకు గత ఏడాది మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. కేవలం ఐదు నెలల వ్యవధిలోనే విగ్రహ నిర్మాణంతో పాటు మొదటి దశ పనులను పూర్తిచేయడం విశేషంగా నిలిచింది.ఈ స్మృతి వనం పూర్తయిన తర్వాత అది ఒక చారిత్రక స్మారకంగా మాత్రమే కాకుండా సాంస్కృతిక, విద్యా కేంద్రంగా కూడా అభివృద్ధి చెందనుంది.త్యాగానికి ప్రతీకగా నిలిచే విగ్రహం తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాముల త్యాగం భారత చరిత్రలో ఒక గొప్ప ఘట్టంగా నిలిచింది. ఆయన త్యాగాన్ని గుర్తుంచుకునేలా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఈ 'స్టాచ్యూ ఆఫ్ సాక్రిఫైస్' భావితరాలకు ప్రేరణగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.తెలుగు జాతి అభివృద్ధి చెందుతూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందినప్పుడే పొట్టి శ్రీరాముల త్యాగానికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే పేర్కొన్నారు.

## వాట్సాప్‌లోనే ఓపీ అపాయింట్‌మెంట్.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కొత్త సౌకర్యం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ సేవలను వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, అసెస్‌మెంట్ నంబర్ ద్వారా ఆస్తి పన్ను, నీరు, డ్రైనేజీ పన్నుల చెల్లింపులు, ఆన్‌లైన్‌లో ఈ--స్టాంపుల విక్రయం వంటి సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు వాట్సాప్ ద్వారా పౌర సేవలను అందించే "మన మిత్ర" విధానాన్ని మరింత విస్తరిస్తోంది. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ అపాయింట్‌మెంట్‌లను కూడా వాట్సాప్ ద్వారా పొందే సౌకర్యాన్ని ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. ఈ కొత్త విధానం ద్వారా ప్రజలు ఇంటి నుంచే తమ మొబైల్ ఫోన్ ద్వారా వాట్సాప్‌లో ముందుగానే అపాయింట్‌మెంట్ తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో ఆసుపత్రుల వద్ద గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన అవసరం ఉండదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం పౌర సేవలను డిజిటల్ పద్ధతిలో అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "మన మిత్ర" వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కీలక ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ నంబర్‌కు వాట్సాప్‌లో "హాయ్" అని మెసేజ్ పంపితే వెంటనే సేవలకు సంబంధించిన మెనూ స్క్రీన్‌పై కనిపిస్తుంది. అందులో ఆరోగ్య సేవలు, పౌర సేవలు వంటి విభాగాలు ఉంటాయి. ఆరోగ్య సేవలను ఎంపిక చేసుకుంటే ప్రభుత్వ ఆసుపత్రులలో ఓపీ అపాయింట్‌మెంట్ పొందే అవకాశం ఉంటుంది. అపాయింట్‌మెంట్ కోసం ముందుగా ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా ఓటీపీ సాయంతో లాగిన్ కావాలి. అనంతరం పూర్తి పేరు, పుట్టిన తేదీ, ఈమెయిల్, చిరునామా, జిల్లా, పిన్‌కోడ్, రాష్ట్రం వంటి వివరాలను నమోదు చేయాలి. ఆ తరువాత సంబంధిత జిల్లా, ఆసుపత్రి, వైద్య విభాగం ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది.

# మొయినాబాద్ డ్రగ్స్ పార్టీలో

**ఏలూరు ఎంపీ పుట్టా రాజకీయంగా చర్చ**

**కఠిన చర్యలు తీసుకోవాలన్న ఏపీ కాంగ్రెస్ కమిటీ చీఫ్ షర్మిలా రెడ్డి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తెలంగాణలో వెలుగులోకి వచ్చిన మొయినాబాద్ డ్రగ్స్ పార్టీ ఘటన రాజకీయంగా చర్చకు దారితీసింది. ఈ ఘటనలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేరు వినిపించింది. మొయినాబాద్ లో జరిగిన ప్రైవేట్ పార్టీపై పోలీసులు దాడి చేయగా డ్రగ్స్ వినియోగం జరిగినట్లు సమాచారం. ఇందులో కొకైన్ సహా కొన్ని మాదక ద్రవ్యాలు ఉన్నట్టు గుర్తించారు. దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రజాప్రతినిధిగా ఉన్న ఎంపీ డ్రగ్స్ పార్టీలో పాల్గొనడం సిగ్గుచేటని విమర్శిస్తున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం బాధ్యతారాహిత్యమని ఆక్షేపిస్తున్నారు. డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని పలుమార్లు ప్రకటించిన నేపథ్యంలో ఈ వ్యవహారంలో ఆయన ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశంపై రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.. ఎంపీ పదవి నుంచి తొలగించడం, పార్టీ నుంచి సస్పెన్షన్ విధించడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి. ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతుండగా, పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేరు వినిపించడం సిగ్గుచేటని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రజాప్రతినిధిగా ఉన్న ఎంపీ డ్రగ్స్ పార్టీలో పాల్గొనడం అత్యంత బాధ్యతారాహిత్యమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజలు నమ్మి ఓటు వేసి పార్లమెంట్‌కు పంపితే, వారు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి డ్రగ్స్ పార్టీల్లో పాల్గొనడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అని అన్నారు. డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చినట్టు వార్తలు వస్తున్నాయని, ఈ వ్యవహారంపై పూర్తి నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ వినియోగం సమాజానికి పెద్ద ప్రమాదంగా మారుతున్న సమయంలో ప్రజాప్రతినిధులే ఇలాంటి ఘటనల్లో చిక్కుకోవడం యువతకు తప్పు సందేశం ఇస్తోందని షర్మిలా విమర్శించారు. యువతను డ్రగ్స్ నుంచి దూరంగా ఉంచాల్సిన బాధ్యత ఉన్న నాయకులు తామే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే సమాజానికి ఏం సందేశం ఇస్తారని ప్రశ్నించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. డ్రగ్స్‌పై నిజంగా ఉక్కుపాదం మోపాలనే చిత్తశుద్ధి ఉంటే సంబంధిత ఎంపీపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పుట్టా మహేష్‌ను వెంటనే ఎంపీ పదవి నుంచి తొలగించి, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఏలూరు ప్రజలు నమ్మి ఓటు వేసి గెలిపించిన ఎంపీ ఇలాంటి ఆరోపణల్లో చిక్కుకోవడం దురదృష్టకరమని షర్మిలా పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలని, తప్పు చేసిన వారెవ్వరైనా చట్టం ముందు సమానమేనని ప్రభుత్వం నిరూపించాలని ఆమె స్పష్టం చేశారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో ప్రభుత్వం నిజమైన చర్యలు తీసుకోవాలని, మాటల్లో కాకుండా పనుల్లో చూపించాలని ఆమె ప్రభుత్వాన్ని సవాల్ చేశారు.

# నేటి నుంచి ఒంటి పూట బడులు

● ఉదయం 7.45 గంటల నుంచి 12.30 గంటల వరకు
● ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్లో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు తీవ్రమైన ఉష్ణోగ్రతల వల్ల ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 16 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట మాత్రమే పనిచేయనున్నాయి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం విద్యార్థులకు ఉదయం 7:45 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించనున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మధ్యాహ్న సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు ఎండలో ఎక్కువసేపు బయట ఉండకుండా చూసేందుకు ఈ విధానం అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే పోషకాహార కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉదయం రాగిజావ అందించడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని కూడా అందిస్తామని తెలిపారు. దీంతో ఒంటిపూట బడులు నిర్వహించినప్పటికీ విద్యార్థుల పోషకాహారంలో ఎలాంటి అంతరాయం ఉండదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని విద్యాశాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడైనా ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు గుర్తిస్తే సంబంధిత పాఠశాలలపై చర్యలు తీసుకునే అవకాశముందని అధికారులు హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో ఈ మార్పులను పర్యవేక్షించాలని కూడా సూచించారు.

ఇక రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై భారత వాతావరణ శాఖ కూడా కొన్ని అంచనాలు వెల్లడించింది. ఎండలు కొనసాగుతున్నప్పటికీ వచ్చే కొన్ని రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా ఈ నెల 18, 19, 20 తేదీల్లో కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, సత్యసాయి, కడప, కర్నూలు, నంద్యాల, నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. అలాగే కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కూడా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే మార్చి 22 తర్వాత నుంచి అకాల వర్షాలు తగ్గుముఖం పడతాయని తెలిపింది. మొత్తంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ఆరోగ్యం కాపాడేందుకు ప్రభుత్వం ఒంటిపూట బడుల నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# తండ్రి హత్య కేసులో

**సీబీఐ విచారణపై వైఎస్ సునీత ఆవేదన**

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : తన తండ్రి హత్య కేసులో దర్యాప్తు సంస్థ సీబీఐ బాధ్యతగా విచారణ జరపడం లేదని వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కడపలో విలేకర్లతో మాట్లాడుతూ ఈ హత్య కేసులో కీలక నిందితులు చెప్పింది వినడమే తప్ప వారిని లోతుగా విచారించలేదని విమర్శించారు.నిందితుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణల గురించి సీబీఐ సీరియస్గా తీసుకొని విచారణ జరపడం లేదని ఆమె అన్నారు. తన తండ్రి హత్య జరిగిన తరువాత నిందితులందరి మధ్య ఫోన్ కాల్స్, మెసేజ్లు అత్యధికంగా జరిగాయని గుర్తు చేశారు.ఇంకా ఏమైనా ఇతర ఆధారాలు ఉంటే ఇవ్వాలని సీబీఐ అడిగిందని, తన వద్ద ఉన్న అదనపు ఆధారాలను కూడా కోర్టుతో పాటు సీబీఐకి సమర్పించానని చెప్పారు. అయితే వాటిపై కూడా లోతుగా విచారణ జరపలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ హత్య కేసులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్తో పాటు ఆయన భార్య వైఎస్ భారతిని కూడా విచారించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. అయితే వారిని ఇప్పటివరకు సీబీఐ విచారించలేదని ఆరోపించారు.





# ఉగాది విశిష్టతలెన్నో



కొత్తదనాలకు స్వాగతం చెబుతూ ఆరోగ్య పరిరక్షణకు శ్రీకారం చుడుతూ జరుపు కొనే పండుగ ఉగాది వచ్చేస్తోంది. శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా చైత్ర శుక్ల పాడ్యమి నాడు ఈ పండుగను జరుపుకోవటం మన ఆనవాయితీ. =ఉగాది పండుగకు మాత్రమే ప్రత్యేకమైన పదార్థంగా షడ్రుచుల పచ్చడిని ప్రసాదం గా స్వీకరించే తెలుగువారికి పంచాంగం కూడా అంతే ప్రత్యేకంగా వినటం సంప్రదాయమయింది. వీటి ప్రత్యేకతలు గురించి చూస్తే...

## పంచాంగ శ్రవణం

ఉగాది పండుగ మనకు ప్రథమం, ప్రధాన మైన పండుగ. మనకే కాదు, మన పక్కింటి కన్నడిగులకు, పొరుగింటి మరాఠీలకు, చాంద్ర మానమును అనుసరించే మాళవీయులు (కేరళ) మొదలైన వారికి ఇది నూతన సంవత్సరారంభ దినం. యుగాది క్రమంగా ఉగాదిగా తెలుగునాట స్థిరపడింది. కర్ణాటక, మహా రాష్ట్రలలో యుగాదిగానే ప్రాచుర్యంలో ఉంది. భోజనానంతరం మూడు జాములు గడిచిన పిదప ఉగాది రోజున విధిగా పంచాంగ శ్రవణం చేయాలి.స్వగృహం, దేవాలయం, గ్రామ చావడి.. ఎక్కడైనా అందరూ సమావేశమై పంచాంగశ్రవణం నిర్వహించడం ఆచారం.తెలుగు సంవత్సరాల ప్రకారం చైత్రమాసంలోని పాడ్యమితో కొత్త ఏడాది ప్రారంభమవుతుంది. కాబట్టి ఈ రోజునే ఉగాది పండుగ జరుపుకుంటారు. దీని వల్ల కాలాన్ని లెక్కించడానికి వీలవుతుందని పురాతన కాలంలో పండితులు నిర్ణయించారు. ఉగాది వేళ ఘడియలు, గంటలు, రోజులు, వారాలు, పక్షాలు, నెలలు, రుతువులు, ప్రాణులు కాలస్వరూపమైన ఏడాదిలో నివసిస్తుంటాయి.పంచాంగశ్రవణం సాధారణంగా దేవాలయాలలో జరుగుతుంది. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణమూలానే ఐదు అంగాలను వివరించేదే పంచాంగం. పంచాంగశ్రవణ సమయంలో ఉత్తరాభిముఖంగా కూర్చోవాలి. పంచాంగకర్త నవనాయకులు, ఉపనాయకులు, వారికి ఆధిపత్యం వహించే గ్రహాలూ, వాటిద్వారా సంవత్సరంలో కలిగే ఫలితాలతో పాటు సంక్రాంతి పురుషుడి లక్షణాలు ఫలాలు, వివిధ నక్షత్రాలు, రాశులవారి రాశిఫలాలు, ఆదాయ, వ్యయాలు, రాజపూజ్య, అవమానాలు, సవివరంగా తెలియజేస్తారు. దీనివల్ల ప్రతిమానవుడు ఆదాయాన్ని మించి, వ్యయం చేయకుండా తొందరపాటు చర్యలతో అవమానాలపాలు పడకుండా జగ్రత్తపడతాడు. అంతేకాదు గ్రహాల గమనాన్ని అర్థం చేసుకుని, వాటికి తగినవిధంగా జీవనగమనాన్ని మార్చుకుంటూ, అభివృద్ధిని సాధిస్తాడు.

### పంచాంగశ్రవణం చేసే సమయంలో పంచాంగాలను స్మరించడం వల్ల శుభఫలితాలు

**తిథేశ్చ శ్రీయ మాప్నోతి వారాదాయుష్యవర్ధనమ్।** **నక్షత్రార్థరతే పాపం యోగాద్రోహ నివారణమ్ ॥**
**కరణాత్కార్యసిద్ధిస్తు పంచాంగం ఫలముత్తమమ్।** **కాల విత్కర్మ కృద్దీమాన్ దేవతానుగ్రం లభేత్ ॥**

– తిథి సంపదలను ప్రసాదిస్తుంది.– వారం ఆయుష్షును పెంపొందిస్తుంది.– నక్షత్రం పాపాలను తొలగిస్తుంది.– యోగం వ్యాధులను పోగొడుతుంది. – కరణం కార్యసిద్ధి కలుగ చేస్తుంది.కాలం తెలిసి, కర్మచేసే మానవుడు సద్బుద్ధి కలిగి భగవంతుని అనుగ్రహానికి పాత్రుడవుతాడు. పంచాంగశ్రవణం వల్ల గంగాస్నాన ఫలితం లభిస్తుంది. సంవత్స రంలోని ఆదాయ వ్యయాలు, కందాయ ఫలాలు, సుయోగ దుర్యోగములను, స్థూలంగా ఆ ఏడాదిలోని తమ భావి జీవిత క్రమాన్ని తెలుసు కోవడానికి పంచాంగ శ్రవణం ఉపయోగపడు తుంది. కొన్ని ప్రాంతాలలో ఉగాది నాడు సాయంకాలం ఎడ్లబండ్ల పోటీలు నిర్వహిస్తారు. అలాగే ఈనాడు వివిధ ప్రాంతాల్లో ఆయా స్థానికతను బట్టి పలు ఆచారాలు వ్యవహారికంలో ఉన్నాయి.

### పురాణంలో ఉగాది వర్ణన

ఉగాది ప్రాశస్త్యం గురించి భవిష్యోత్తర పురాణంలో ఉంది. అందులో ధర్మరాజుతో శ్రీకృష్ణుడు అన్న మాటలివి..మహాబాహో! చైత్ర మాస శుద్ధ పాడ్యమి పుణ్యమైనది. ఆనాడు వేపాకులు భుజించి తిథి, నక్షత్రాదులను, శకమును, వర్షాద్యాధిపతులను గురించి వినాలి. ఇలా వినడం వలన అశుభములు కూడా శుభములుగా మారిపోతాయి.ఉగాది నాడు ఇంద్రోత్సవం జరపాలని మహా భారతంలో ఉంది. సామాన్యంగా ఉగాది నుంచి రామ నవమి వరకు రామ నవరాత్రులను జరుపుతారు. చాంద్రమాన సంవత్సరాది అతి ప్రాచీనమైనది. దీనికి ధర్మశాస్త్రములే ప్రమా ణము.

**సూర్యః శౌర్య మథేందురింద్ర పదవీం సన్మంగళం మంగళః । సద్బుధించ బుధో గురుశ్చ గురుతాం శుక్రస్సుఖింశంశని:॥**
**రాహుర్బాహుబలం కరోతు సతతం కేతు: కులస్యోన్నతిం । నిత్యం ప్రీతికరా భవంతు భవతాం సర్వేకిలత్రగహాః ॥**

పంచాంగశ్రవణం చేసినవారికి, విన్నవారికి...– సూర్యుడివల్ల శౌర్యము, తేజస్సు,– చంద్రునివల్ల వైభవం.– అంగార కునివల్ల సర్వమంగళములు,– బుధునివల్ల బుద్ధి వికాసము,– గురునివల్ల గురుకృప, జ్ఞానము,– శుక్రునివల్ల సుఖములు,– శనివల్ల దుఃఖరాహిత్యము,– రాహువువల్ల బాహుబలము,– కేతువువల్ల కులవృద్ధి కలుగుతాయని శాస్త్రప్రమాణం.కనుక శాస్త్రబద్ధంగా ఉగాది పండుగను ఆచరిద్దాం, నవగ్రహాల ఆశీస్సులందుకుందాం. మన పెద్దలు చెప్పిన ప్రకారం ఉగాదిని ఆచరిస్తే ఆయురారోగ్యాలూ వస్తాయి.నిన్నటి దాకా చేసిన తప్పులను, పొరపాట్లను పరిహరించుకుని ఈ ఉగాదినుంచి ఆశాదృక్పథంతో నూతన జీవన పథంలో పయనిస్తూ భవితపై కొత్త కాంక్షలతో శర్వారీ నామ సంవత్సరాన్ని జయప్రదంగా మలుచుకోవాలని ఆకాంక్షిద్దాం.




### ఉగాది పచ్చడి తయారీ విధానం

**అవసరమైన పదార్థాలు** : మామిడికాయ – 1, వేప వువ్వు– 1/2 కప్పు , సన్నగా తరిగిన కొబ్బరి ముక్కలు– 1/2 కప్పు, కొత్త చింతపండు– 100 గ్రాములు , కొత్త బెల్లం– 100 గ్రాములు, మిరప కాయలు– 2, అరటిపండు – 1, చెరకు రసం –1/2 కప్పు, ఉప్పు – సరిపడేంత, నీళ్లు, అవసరమైతే అరటి పండ్లు, జామకాయలు లాంటివి కూడా వేసుకోవచ్చు.

**తయారీ విధానం** ముందుగా వేపవువ్వును కాడల నుంచి వేరు చేసి పెట్టుకోవాలి. చింతపండులో కొద్దిగా నీళ్లు పోసి నానబెట్టి పది నిమిషాల తర్వాత దాన్ని గుజ్జును వేరుచేయాలి. మామిడికాయ, మిరపకాయలు, కొబ్బరి సన్నగా తరగాలి. తర్వాత చెరకు రసం సిద్ధం చేసి, మిగతా పండ్లను కూడా సన్నగా తరిగి పెట్టుకోవాలి. బెల్లాన్ని కూడా తురిమి పెట్టుకొని దానికి చింతపండు గుజ్జు కలపాలి. ఈ మిశ్రమంలో మామిడికాయ, తరిగిన కొబ్బరి, మిరపకాయ ముక్కలను వేసి చివరిగా ఒక అర స్పూను ఉప్పు వేసి కలువుకోవాలి. అంతే షడచుల ఉగాది పచ్చడి సిద్ధమైపోయినట్టే. ఇక వసంత లక్ష్మిని ఆహ్వానించి, నైవేద్యంగా సమర్పించి, తర్వాత స్వీకరించాలి. అంతేకాదు మిగతా వాళ్లకు అందజేయండి. జీవితంలో కష్ట సుఖాలను ఎదుర్కొవాలనే నిజాన్ని ఉగాది పచ్చడి సేవనం తెలియజేస్తుంది.

## దివ్య ఔషధం


ఉగాది పచ్చడిని శాస్త్రాలలో 'నింబ కుసుమ భక్షణం', 'అశోకకళికా ప్రాశనం' అని వ్యవహరించే వారు. ఋతు మార్పు కారణంగా వచ్చే వాత, కఫ, పిత్త దోషాలను హరించే ఔషధంగా ఉగాది పచ్చడి తినే ఆచారం ఆరంభమైంది. ఉగాది పచ్చడిని శాస్త్రీయంగా తయారు చేసే పద్ధతిలో ఉప్పు, వేపవువ్వు, చింతపండు, బెల్లం, పచ్చిమిరప కాయలు, మామిడి చిగుళ్ళు మరియు అశోక చిగుళ్ళు వేసి చేసేవాళ్ళు. ఈ పచ్చడిని శ్రీరామ నవమి వరకు తినాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ ఉగాది పచ్చడిని ఇంట్లో అందరూ తెల్లవారుతో ఖాళీ కడువుతో సేవించవలెను. ఉగాదినాడు ఉగాది పచ్చడి సేవించడం వల్ల సంవత్సరమంతా సౌఖ్యదాయకమని ఈ శ్లోక భావం, పలురుచుల మేళవింపు అయిన ఉగాది పచ్చడి కేవలం రుచికరమే కాదు, ప్రభోదాత్మకం కూడా..'తీపి వెనుక చేదు, వులువు, వగరు ఇలా పలురుచులకు జీవితాన్ని కష్టలు, తదితర అనుభూతులు, ప్రతీకలే. అనే నగ్న సత్యాన్ని చాటుతూ సుఖాలకు పొంగకు, దు:ఖానికి క్రుంగకు, సుఖదు:ఖాలకు సమభావంతో స్వీకరించు' అనే ప్రగతిశీల సందేశాన్నిస్తుంది ఈ ఉగాది పచ్చడి. మరి ఈ ఉగాది పచ్చడిలో ఉపయోగించే పదార్థాలేంటి, ఈ పచ్చడి తినడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు అందుతాయన్న విషయం తెలుసుకుందాం...



### వేప

జ్యోతిష్య శాస్త్ర ప్రకారం ఈ వేపవువ్వు బుధుడుకు సంబంధించనది. ఇందులో వ్యాధినిరోధక లక్షనాలున్నాయి. ఋతుమార్పు వల్ల పిల్లల్లో వచ్చే ఆటలమ్మ(తట్టు) అమ్మవారు, స్ఫోటకం, కలరా, మలేరియా సోకకుండా వేప నిరోధిస్తుంది. ఒక రంగా ఇది మన శరీరానికి యాంటీ వైరస్ పొటక్టర్ గా పనిచేస్తుంది. గుమ్మానికి వేపాకులు కట్టడం వల్ల కలుషితం లేని స్వచ్ఛమైన గాలిని పీల్చవచ్చు. వేపవువ్వును పచ్చడిలో వేయడం వల్ల రక్తాన్ని శుద్ధి చేసి వాతపిత్తకఫాన్ని నిర్మూలించే సమవూపక్రుతి ఏర్పడుతుంది. ఈ శక్తినిచ్చే వాడు బుదుదడు అంటారు.





### బెల్లం

ఇది గురుగ్రహం'కు చెందిన వస్తువు. దీని లోని ఔషధ గుణాల వల్ల ఆయుర్వేదంలో చాలా మందులకు దీనిని అనుపానంగా వాడుతారు. గురుడు' పూర్తిగా శుభక్షిగ్రహం కావడం వల్ల కలిసిమెలిసి ఉండే గుణాల్ని మన మనసులో పెంపొందిస్తాడు.

### మామిడి ముక్కలు

మామిడిముక్కల్లో తీపి, వులువుతో పాటు వగరు గుణముంటుంది. ఈ గుణం శుక్షికుని'కి ప్రతీక. శుక్రుడు సౌందర్యాధిపతి. చర్మం ఆరోగ్యవంతంగా ముడుతలు పడకుండా నునువుగా ఉండటానికి మామిడిలోని లక్షణాలు ఉపకరిస్తాయి. విపరీతమైన చలి తర్వాత వేడితో పెదవులు పగులటం వంటి లక్షణాలను మామిడిలోని వగరు నివారిస్తుంది. మామిడి ముక్కల్లో విటమిన్ సి' వుష్కలంగా ఉంటుంది. దీని వల్ల కలిగే వ్యాధినిరోధక శక్తి పెరగడమే కాకుండా చర్మ వ్యాధులు రాకుండా నిరోధిస్తుంది.





### చింతపండు

వులువు శుక్షికుని' సంకేతం కనుకు మామిడి ముక్కలతో కలిపి చింతవులువు మరింత ఆలోచనా శక్తిని పెంచి మనిషిని సన్మార్గంలో నడిపిస్తుంది. ఫలితంగా టెన్షన్, హడావుడి లేని జీవితాన్ని గడుపగలం. ఈ వులువు వేసవిలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇంకో విశేషం చింతలో ఉన్న సుగుణం ఏమిటంటే చింతను దూరం చేయడమే . మానసిక అనారోగ్యమున్న వారికి చింతలు పెరగకుండా , మానసిక చాంచల్యాన్ని కలుగకుండా ఉండేందుకు కూడా ప్రతి రోజూ కొద్ది ప్రమాణంలో చింతపండు వాడాలని పెద్దలు సూచిస్తున్నారు.

### మిరియాలు:

ఇవి కారవు గుణం కలిగినవి. ఇవి హయక్షిగ్రీవునికి ప్రీతికరమైనవి. ఆలోచనా శక్తిని పెంచుతాయి.



### ఉగాది పచ్చడిలో ఆరోగ్య ప్రయోజనాలు

1. వులువు... వులువు అంటే చింతపండు. ఉగాది పచ్చడిలో కొత్త చింతపండుని వేయడం వల్ల కొన్ని ప్రయోజనాలున్నాయి. వులువు ఆకలిని పెంచుతుంది. అరుగుదలకు తోడ్పడుతుంది. పంచేంద్రియాలను పరివుష్టి చేస్తుంది. 2. తీపి.. ఉగాది పచ్చడిలో కొత్త బెల్లాన్ని కలపడం వల్ల ఉపయోగాలు. బెల్లంలో ఉండే లోహ ధాతువులు శరీరంలోకి తేలిగ్గా విలీనం అవుతాయి. ఎండా కాలం వడదెబ్బ నుండి రక్షిస్తుంది. వాతాన్ని హరిస్తుంది. శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. 3. ఉప్పు... గ్యాస్‌ని తగ్గిస్తుంది. మలబద్ధకాన్ని నిరోధిస్తుంది. 4. కారం.. పచ్చిమిర్చిని వేయడం వల్ల ఆకలిని పెంచుతుంది. ప్రేగు లోపల ఉండే వురుగులను చంవుతుంది. దురదలను తగ్గిస్తుంది. 5. చేదు.. వేప వూత ఆకలిని పెంచుతుంది. ఎండాకాలంలో వచ్చే వడదెబ్బ, జ్వరాల నుండి కాపాడుతుంది. విషానికి విరుగుడులా పనిచేస్తుంది. దప్పికను తగ్గిస్తుంది. 6. వగరు.. కొత్త మామిడికాయ వగరుగా ఉంటుంది. ఇది రక్త స్రావాన్ని తగ్గిస్తుంది. గాయాలను మాన్పుతుంది. ఇన్నివైవిధ్యభరితమైన సుగుణాలు కలిగిన ఉగాది పచ్చడి ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనాపైనా ప్రభావం చూపగల శక్తి ఉన్నదని ఆయుర్వేద నిపుణులు చెపుతున్నారు. మరి అదే వాస్తవమైతే తెలుగువారి సురుచుల ఉగాది పచ్చడితో కరోనాని నిలువరించగలిగితే విశ్వానికి అంతకన్నా మంచి ఔషధం ఏముంటుంది.

– శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్

# సర్ఫరాజ్ అహ్మద్ క్రికెట్‌కు గుడ్‌బై



రెండు ప్రధాన ×జజ టోర్నమెంట్లలో పాకిస్థాన్ జట్టును విజేతగా నిలిపిన ఏకైక కెప్టెన్గా గుర్తింపు పొందిన పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్-బ్యాటర్ సర్ఫరాజ్ అహ్మద్, ఆదివారం నాడు క్రికెట్లోని అన్ని ఫార్మాట్ల నుండి తన పదవీ విరమణను ప్రకటించారు. సర్ఫరాజ్ చివరిసారిగా డిసెంబర్ 2023లో పెర్త్లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచ్లో జాతీయ జట్టు తరపున ఆడారు.అంతేకాకుండా, సర్ఫరాజ్ ఇప్పుడు పదవీ విరమణ చేయడం వల్ల, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (ూజదీ) అతన్ని జాతీయ టెస్టు జట్టుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన ప్రధాన కోచ్గా నియమించుకోవడానికి ఆసక్తి చూపే అవకాశం ఉందని మీడియాలో వార్తలు వస్తున్నాయి.గత ఏడాది టెస్టు జట్టుకు తాత్కాలిక ప్రధాన కోచ్గా వ్యవహరించిన ఆల్రౌండర్ అజహర్ మహమూద్తో ఒప్పందాన్ని ూజదీ రద్దు చేసినప్పటి నుండి, టెస్టు జట్టు ప్రధాన కోచ్ బాధ్యతలు ఖాళీగా ఉన్నాయి.సర్ఫరాజ్ ఇటీవల జాతీయ ఎంపిక కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఆయన పాకిస్థాన్ అండర్-19 మరియు 'షాహీన్స్' జట్లకు మెంటార్గా, మేనేజర్గా కూడా పనిచేస్తున్నారు. ఈ కుడిచేతి వాటం బ్యాటర్ ఇటీవల, గత అక్టోబర్లో ఒక ఫస్ట్-క్లాస్ మ్యాచ్ ఆడారు; అయితే, తాను ప్రస్తుతం నిర్వర్తిస్తున్న ఇతర బాధ్యతలపై దృష్టి సారించాలనుకుంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు."మూడు ఫార్మాట్లలోనూ పాకిస్థాన్ జట్టుకు కెప్టెన్గా వ్యవహరించగలనని, అలాగే 2006లో ×జజ అండర్-19 ప్రపంచ కప్పు, 2017లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకోగలనని నేను కలలో కూడా ఊహించలేదు... అవి నాకు ఎప్పటికీ మరువలేని క్షణాలు," అని ఆయన పేర్కొన్నారు.38 ఏళ్ల సర్ఫరాజ్ పాకిస్థాన్ తరపున 54 టెస్టులు, 117 వన్డేలు మరియు 61 ు20 అంతర్జాతీయ మ్యాచ్లలో ప్రాతినిధ్యం వహించారు; అంతేకాకుండా, ఈ మూడు ఫార్మాట్లలో కలిపి మొత్తం 100 అంతర్జాతీయ మ్యాచ్లకు కెప్టెన్గా వ్యవహరించారు. టెస్టు క్రికెట్లో ఆయన 37.41 సగటుతో 3031 పరుగులు సాధించారు, ఇందులో నాలుగు శతకాలు ఉన్నాయి. వన్డే క్రికెట్లో, ఆయన 33.55 సగటుతో 2315 పరుగులు చేశారు, ఇందులో రెండు శతకాలు ఉన్నాయి. ు20 అంతర్జాతీయ మ్యాచ్లలో, ఆయన 27.26 సగటుతో 818 పరుగులు సాధించారు.ఆయన కెప్టెన్సీలో, పాకిస్థాన్ జట్టు 2006 అండర్-19 ప్రపంచ కప్పు మరియు 2017 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. తన సేవలకు గాను, 2018లో ఆయనకు పాకిస్తాన్ అత్యున్నత పురస్కారాలలో ఒకటైన 'సితారా-ఎ-ఇంతియాజ్' (మూడవ అత్యున్నత పౌర పురస్కారం) మరియు 'ప్రైడ్ ఆఫ్ పెర్ఫార్మెన్స్' పురస్కారాలు లభించాయి. అంతేకాకుండా, ఆయన సారథ్యంలో పాకిస్తాన్ ర్యాంకింగ్స్లో అగ్రస్థానానికి చేరుకోవడమే కాకుండా, రికార్డును నెలకొల్పింది.

## డేనిల్ మెద్వెదేవ్ ఫైనల్



2026లో ఇండియన్ వెల్స్ సెమీఫైనల్లో డేనియల్ మెద్వెదేవ్ పై విజయం సాధించడం ద్వారా కార్లోస్ అల్కరాజ్ యొక్క అజేయ పరంపరను డేనియల్ మెద్వెదేవ్ బద్దలు కొట్టాడు. శనివారం ప్రపంచ నంబర్ వన్ ఆటగాడు 6-3, 7-6 (7/3) తేడాతో ఓడించి, పోటీలో అగ్రస్థానంలోకి దూసుకెళ్లాడు.ఈ సంవత్సరం 16-0 రికార్డుతో మరియు వరుసగా మూడవ టైటిల్ గెలుచుకోవాలనే లక్ష్యంతో అల్కరాజ్ పోటీలోకి ప్రవేశించాడు. అయితే, మెద్వెదేవ్ మ్యాచ్ అంతటా సంయమనంతో ఉన్నాడు మరియు టోర్నమెంట్ ఫైనల్కు టికెట్ బుక్ చేసుకునేందుకు స్పెయిన్ ఆటగాడు ప్రయత్నాలను నిలిపాడు. విజయం తర్వాత మాట్లాడుతూ, అల్కరాజ్ లాంటి బలమైన ప్రత్యర్థిని ఓడించడం తనకు చాలా సంతోషంగా ఉందని మెద్వెదేవ్ అన్నారు.అల్కరాజ్ను ఓడించడం పట్ల మెద్వెదేవ్ 'చాలా సంతోషంగా' ఉన్నారు కార్లోస్ లాంటి వ్యక్తిని ఆడుతూ, నువ్వు చాలాసార్లు ఆడతావు... నువ్వు చాలాసార్లు ఓడిపోతావు. అతను అద్భుతమైన ఆటగాడు. నువ్వు నీ అత్యుత్తమ ప్రదర్శనలో ఉండాలి, నేను కూడా అంతే. అతనిలాంటి బలమైన వ్యక్తిని ఓడించడం నాకు చాలా సంతోషంగా ఉంది" అని మెద్వెదేవ్ అన్నారు.22 ఏళ్ల ఈ ఆటగాడిని ఓడించడం చాలా కష్టమైన పని అని కూడా అతను ఒప్పుకున్నాడు."అతను అద్భుతమైన షాట్లు, రక్షణ, దాడి, సర్వ్, రిటర్న్, ప్రతిదీ కలిగి ఉన్న అద్భుతమైన ఆటగాడు. కాబట్టి మీరు మీ ఉత్తమంగా ఉండాలి - మరియు నేను అలాగే ఉన్నాను" అని అతను జోడించాడు.మరోవైపు, అల్కరాజ్ తన ప్రత్యర్థి అద్భుతమైన ప్రదర్శనను ప్రదర్శించినందుకు ఘనత వహించాడు."నేను డేనియల్కు క్రెడిట్ ఇవ్వాలి. అతను అద్భుతమైన మ్యాచ్ ఆడాడని నేను అనుకుంటున్నాను. మ్యాచ్ ప్రారంభం నుండి మ్యాచ్ ముగిసే వరకు, అతను అవాస్తవంగా ఆడుతున్నాడు. నిజం చెప్పాలంటే, డేనియల్ ఇలా ఆడటం నేను ఎప్పుడూ చూడలేదు. అతను ఈ రోజు విజయానికి పూర్తిగా అర్హుడు మరియు ఇక్కడ ఫైనల్ ఆడటానికి అర్హుడు, "అని అతను మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో అన్నాడు.

మెద్వదేవ్ జం అల్కరాజ్ ఎలా బయటపడ్డాడు?

మెద్వదేవ్ మ్యాచ్ లయను నియంత్రించడానికి బేస్లైన్ నుండి అవిశ్రాంతమైన దూకుడును బలమైన సర్వ్తో కలిపాడు. రష్యన్ ఆటగాడు మొదటి సెట్ ప్రారంభంలోనే తన ప్రత్యర్థిని బ్రేక్ చేసి, తన ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకుని 6-3 తేడాతో దానిని కైవసం చేసుకున్నాడు.మ్యాచ్ ప్రారంభంలో అల్కరాజ్ విరామం తీసుకుని 3-1 ఆధిక్యంలోకి వెళ్లడంతో రెండో సెట్ మరింత పోటీతత్వంతో కూడుకున్నదిగా మారింది. అయితే, మెద్వెదేవ్ తన ప్రత్యర్థి చేసిన కొన్ని అన్ఫోర్స్డ్ తప్పులను సద్వినియోగం చేసుకుని స్కోర్లను సమం చేయడంలో త్వరగా విజయం సాధించాడు. ఆట ముందుకు సాగుతున్న కొద్దీ ర్యాలీలు ఎక్కువయ్యాయి, ఇద్దరు ఆటగాళ్లు తమ ఉత్తమ ప్రదర్శన ఇచ్చారు.అల్కరాజ్ తన సర్వీస్ను నిలబెట్టుకున్నాడు మరియు సెట్ను టైబ్రేక్లోకి నెట్టారు. టైబ్రేక్లో రష్యన్ ఆటగాడు పూర్తి నియంత్రణ సాధించాడు, వరుసగా ఆరు పాయింట్లు గెలుచుకుని, ఏస్తో పోటీని గెలుచుకున్నాడు.

ఫైనల్లో మెద్వెదేవ్ జం జానిక్ సిన్నర్ : అల్కరాజ్పై విజయంతో తన విజయ పరంపరను తొమ్మిది మ్యాచ్లకు పొడిగించిన తర్వాత మెద్వెదేవ్ ఇప్పుడు టైటిల్ డిసైడర్లో ఇటాలియన్తో తలపడనున్నాడు. సిన్నర్ 6-2, 6-4 తేడాతో అలెగ్జాండర్ జ్వెరెవ్ను ఓడించి, ఎనిమిది ఏస్లు వేసి, 13 అన్ఫోర్స్డ్ తప్పులు మాత్రమే చేసి ఫైనల్కు చేరుకున్నాడు.

# ఎఫ్1 రేసులు రద్దు

ఇరాన్ యుద్ధానికి సంబంధించిన భద్రతా సమస్యల కారణంగా బహ్రెయిన్ మరియు సౌదీ అరేబియాలో గ్రాండ్ ప్రిక్స్ రేసులు ఏప్రిల్లో జరగవని ఫార్ములా 1 మరియు దాని పాలక సంస్థ ఎఫ్ఐఏ తెలిపాయి.ఇరాన్పై యునైటెడ్ స్టేట్స్ మరియు ఇజ్రాయెల్ దాడుల తరంగాన్ని ప్రారంభించిన తర్వాత ఇరాన్ ప్రతిస్పందన సమయంలో రెండు దేశాలు దెబ్బతిన్నాయి. చైనీస్ గ్రాండ్ ప్రిక్స్కు ముందు ఆదివారం తెల్లవారుజామున షాంఘైలో ఈ ప్రకటన చేశారు."మధ్యప్రాచ్య ప్రాంతంలో కొనసాగుతున్న రెండు రేసులు "ఏప్రిల్లో జరగవు" మరియు భర్తీలు నిర్వహించబడవని ఎఫ్ఐఏ తెలిపింది. ఎఫ్ఐఏ ఎల్లప్పుడూ మా కమ్యూనిటీ మరియు సహోద్యోగుల భద్రత మరియు శ్రేయస్సును మొదటి స్థానంలో ఉంచుతుంది. జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, ఆ బాధ్యతను దృఢంగా దృష్టిలో ఉంచుకుని మేము ఈ



పరిస్థితి కారణంగా, బహ్రెయిన్ మరియు సౌదీ అరేబియా గ్రాండ్స్ ప్రిక్స్ ఏప్రిల్లో జరగవు" అని ఎఫ్ 1తెలిపింది. "అనేక ప్రత్యామ్నాయాలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, చివరికి ఏప్రిల్లో ఎటువంటి ప్రత్యామ్నాయాలు చేయకూడదని నిర్ణయించారు." ఎఫ్ 1 ఏప్రిల్ 12న బహ్రెయిన్లో మరియు ఏప్రిల్ 19న సౌదీ అరేబియా నగరమైన జెడ్డాలో రేసు జరగాల్సి ఉంది."ఇది తీసుకోవడం కష్టమైన నిర్ణయం అయినప్పటికీ, మధ్యప్రాచ్యంలో ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే దురదృష్టవశాత్తు ఈ దశలో ఇది సరైనది" అని ఎఫ్ 1 అధ్యక్షుడు మరియు జజుూ స్టెఫానో డొమెనికాలి అన్నారు. నిర్ణయం తీసుకున్నాము" అని ఎఫ్ఐఏ అధ్యక్షుడు మొహమ్మద్ బెన్ సులాయెమ్ అన్నారు.రేసులను తిరిగి షెడ్యూల్ చేయడాన్ని ఎఫ్ఐఏ స్పష్టంగా తోసిపుచ్చలేదు మరియు ఎఫ్ 1తో పాటు, సిరీస్ వచ్చే నెలలో బహ్రెయిన్ లేదా సౌదీ అరేబియాలో ఉండదని ప్రకటించడంలో "రద్దు చేయి" లేదా "వాయిదా వేయి" అనే పదాలను ఉపయోగించలేదు.బెన్ సులాయెమ్ ఇలా అన్నాడు: "బహ్రెయిన్ మరియు సౌదీ అరేబియా మా రేసింగ్ సీజన్ యొక్క పర్యావరణ వ్యవస్థకు చాలా ముఖ్యమైనవి, మరియు పరిస్థితులు అనుకూలించిన వెంటనే రెండింటికీ తిరిగి రావాలని నేను ఎదురుచూస్తున్నాను." బహ్రెయిన్ మరియు సౌదీ అరేబియాలోని రేసుల ప్రమోటర్లు ఈ నిర్ణయానికి మద్దతు ఇచ్చారని చెప్పారు. ఎఫ్ 1 యొక్క నిండిన షెడ్యూల్ ఈ సంవత్సరం తిరిగి షెడ్యూల్ చేయబడిన రేసులకు స్పష్టమైన ప్రారంభ తేదీలను కలిగి లేదు.బహ్రెయిన్ మరియు సౌదీ అరేబియా రేసులను రద్దు చేయడం అంటే మార్చి 29న జరిగే జపనీస్ గ్రాండ్ ప్రిక్స్ మరియు తదుపరి రేసు, మే 3న జరిగే మయామి గ్రాండ్ ప్రిక్స్ నుండి ఐదు వారాల విరామం ఉంటుంది. ఎటువంటి రీషెడ్యూల్ లేకుండా, 22-రేసుల షెడ్యూల్ 2023 తర్వాత అతి తక్కువ సమయం అవుతుంది.రెండు మిడిల్ ఈస్ట్ రేసులు వచ్చే నెల వరకు జరగలేదు కానీ ఎఫ్ 1ముందుగానే నిర్ణయం తీసుకోవలసి వచ్చింది ఎందుకంటే ఇది సాధారణంగా మొదటి సిబ్బందిని మరియు కార్గోను వారాల ముందుగానే ట్రాక్లకు తీసుకువెళుతుంది. ఎఫ్ 1 కూడా తక్కువ సమయంలో టిక్కెట్లను విక్రయించడంలో ఇబ్బందిని ఎదుర్కొంది, దీని వలన ఇతర దేశాలలో ప్రత్యామ్నాయ రేసును ఏర్పాటు చేయడం దాదాపు అసాధ్యం.షాంఘైలో ఆదివారం జరిగే రేసుకు పోల్ పొజిషన్కు అర్హత సాధించిన మెర్సిడెస్ డ్రైవర్ కిమి ఆంటోనెల్లి మాట్లాడుతూ, తన ఆలోచనలు "ఈ పరిస్థితితో బాధపడుతున్న వారితోనే" ఉన్నాయని మరియు భద్రత ప్రాధాన్యతగా ఉండాలని ఎఫ్ఐఏ మరియు ఎఫ్ 1లను జోడించి ఇలా అన్నారు: "వారు సరైన పని చేస్తారని నాకు ఖచ్చితంగా తెలుసు." ఈ షెడ్యూల్ ఎఫ్ఐఏ కి మరియు ఎఫ్ 1యొక్క వాణిజ్య హక్కుల హోల్డర్ మరియు జట్లకు ఉమ్మడి విషయం, వారి నాయకత్వాన్ని అనుసరించడానికి సంసిద్ధతను సూచించింది."మేము ఎప్పటిలాగే ఎఫ్ఐఏ మరియు ఫార్ములా 1 యొక్క మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తామని నేను భావిస్తున్నాను. వారు ఎల్లప్పుడూ మమ్మల్ని సరైన దిశలో నడిపించారు," అని ఆడి జట్టు ప్రిన్సిపాల్ జోనాథన్ వీట్లీ శుక్రవారం అన్నారు. "జట్లను అసౌకర్య పరిస్థితిలోకి నెట్టే దేనిలోనూ ఎవరూ రాజీ పడరు."ఇజ్రాయెల్ మరియు యునైటెడ్ స్టేట్స్ ఇరాన్పై దాడులు ప్రారంభించే ముందు బహ్రెయిన్ ఈ సీజన్లో ఇప్పటికే రెండు ప్రీ-సీజన్ ఎఫ్ 1పరీక్షలను నిర్వహించింది. ఆ సమ్మెల తర్వాత వెంటనే తడి వాతావరణ టైర్ల యొక్క చిన్న-స్థాయి పరీక్షను రద్దు చేశారు.మధ్యప్రాచ్యంలోని ప్రధాన విమానాశ్రయాలను ప్రభావితం చేసే ప్రయాణ షట్డౌన్ సీజన్ ప్రారంభ ఆస్ట్రేలియన్ గ్రాండ్ ప్రిక్స్ కోసం మెల్బోర్న్కు వెళుతున్న యూరప్కు చెందిన ఎఫ్ 1 మరియు జట్టు సిబ్బందికి అంతరాయం కలిగించింది. చివరిసారిగా షెడ్యూల్ చేయబడిన ఎఫ్ 1రేసు 2023లో రద్దు చేయబడింది, ఆ ప్రాంతంలో ఘోరమైన వరదల కారణంగా ఉత్తర ఇటలీలోని ఎమిలియా రోమగ్నా గ్రాండ్ ప్రిక్స్ స్వల్ప నోటీసుతో రద్దు చేయబడింది.2022లో, యెమెన్కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు ప్రాక్టీస్ సెషన్లో చమురు డిపోపై దాడి చేసిన తర్వాత కూడా ఎఫ్ 1సౌదీ అరేబియాలో తన రేసు వారాంతాన్ని కొనసాగించింది, జెడ్డా సర్క్యూట్ నుండి నల్లటి పొగ కనిపించింది. అదే ఉక్రెయిన్పై రష్యా దాడి చేసిన తర్వాత చేసింది.

## కిట్ వివాదం



ఆస్ట్రేలియాలో జరిగే ఎఎఫ్సి మహిళల ఆసియా కప్ కోసం సిద్ధమవుతున్న భారత మహిళా జట్టు కిట్ల గురించి వారం క్రితం జరిగిన గందరగోళంపై తమ విమర్శలకు అఖిల భారత ఫుట్బాల్ సమాఖ్య (ఎఐఎఫ్ఎఫ్) స్పందించింది. కిట్లు లేవనెత్తిన సమస్య తర్వాత 7 గంటల్లోపు ప్రత్యామ్నాయ జెర్సీలను సేకరించి డెలివరీ చేశామని సమాఖ్య పేర్కొంది ఎఐఎఫ్ఎఫ్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం. సత్యనారాయణ్ ఈ సమస్య గురించి రెవ్స్పోర్ట్జ్తో మాట్లాడి ఏడు గంటల్లోనే దాన్ని పరిష్కరించినట్లు చెప్పారు."ఆస్ట్రేలియాలో జరిగే ఎఐఎఫ్ఎఫ్ ఆసియా కప్ కోసం మహిళల జట్టుకు మొదట పంపిన కిట్లో సమస్యలు తలెత్తడంతో ఎఐఎఫ్ఎఫ్ విమర్శలను ఎదుర్కొంది. మేము దానిని ఏడు గంటల్లోపు అత్యుత్తమ నాణ్యత గల కిట్తో భర్తీ చేసాము, కానీ అది మీడియాలో హైలైట్ కాలేదు" అని ఆయన అన్నారు.భారతదేశం షెడ్యూల్ చేసిన టోర్నమెంట్ ఓపెనర్కు 48 గంటల ముందు మొత్తం సమస్య ప్రారంభమైంది. సమాఖ్య పంపిన జెర్సీలు వయస్సు వర్గాలకు సరిపోతాయి మరియు 26 మంది సభ్యుల జట్టుతో కూడిన భారత సీనియర్ జట్టులోని కనీసం 80 శాతం మంది సభ్యులకు అవి సరిపోవు. జెర్సీలు సరిగ్గా సరిపోతాయని సీనియర్ క్రీడాకారులు సమాఖ్యకు లేఖ రాశారని కొన్ని మీడియా నివేదికలు వెల్లడించాయి. చివరికి, భారత పాలకమండలి పెర్త్లో కొంత స్టాక్ ఉన్న ఇటాలియన్ కంపెనీ నుండి రెండు సెట్లలో 55 జెర్సీలను కొనుగోలు చేసింది.ఈ విషయంపై అధికారిక దర్యాప్తు ప్రారంభించబడింది జెర్సీలకు సంబంధించి గందరగోళం ఎలా జరిగిందనే దానిపై ఎఐఎఫ్ఎఫ్ దర్యాప్తు ప్రారంభించిందని సత్యనారాయణ వెల్లడించారు."సమస్య నా దృష్టికి వచ్చిన వెంటనే, మేము వెంటనే చర్య తీసుకున్నాము. ఆరు గంటల్లోనే, క్రీడాకారులకు అవసరమైనవి ఉన్నాయని నిర్ధారించుకోవడానికి మేము ఉత్తమ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా కొత్త కిట్లను ఏర్పాటు చేసాము" అని ఆయన ూ×కి గతంలో ఒక ప్రకటనలో తెలిపారు.భారత జట్టు మర్చిపోలేని విహారయాత్ర మహిళల ఆసియా కప్లో భారత ఫుట్బాల్ జట్టు నిరాశపరిచే ప్రచారాన్ని నిర్వహించింది. జట్టు వియత్నాంపై 2-1 తేడాతో ఓడిపోయింది, జపాన్పై 11-0 తేడాతో ఓడిపోయింది మరియు చైనీస్ తైపీపై 1-3 తేడాతో వారి ప్రచారాన్ని ముగించింది.

## పెప్ గార్డియోలా ఆశాభావం



శనివారం జరిగిన మ్యాచ్లో వెస్ట్ హామ్ తో జరిగిన మ్యాచ్లో 1-1 తేడాతో డ్రా చేసుకున్నప్పటికీ, మాంచెస్టర్ సిటీ ఆధిక్యంలో ఉన్న ఆర్సెనల్ కంటే తొమ్మిది పాయింట్లు వెనుకబడి ఉన్నప్పటికీ ప్రీమియర్ లీగ్ టైటిల్ రేసు ముగియలేదని పెప్ గార్డియోలా నొక్కిచెప్పారు. లండన్ స్టేడియంలో జరిగిన తొలి అర్ధభాగంలో బెర్నార్డో సిల్వా ఇచ్చిన ఆధిక్యాన్ని సిటీ వృధా చేసింది. కాన్స్టాంటినోస్ మావ్రోపనోస్ విరామానికి ముందు వెస్ట్ హామ్ జట్టుతో ఈక్వలైజర్ గోల్ కొట్టించాడు. ఎవర్టన్ పై 2-0 తేడాతో విజయం సాధించిన చివరి నిమిషాల్లో ఆర్సెనల్ రెండుసార్లు గోల్ చేసిన కొన్ని గంటల తర్వాత, గార్డియోలా జట్టు సమాధానం చెప్పలేకపోయింది. రెండవ స్థానంలో ఉన్న సిటీ ఏప్రిల్లో ఆర్సెనల్ తో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది మరియు లీడర్స్ జట్టుకు ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది, కానీ పోటీలో ఉన్న ప్రత్యర్థి జట్టుకు కేవలం ఎనిమిది మ్యాచ్లు మాత్రమే మిగిలి ఉండటంతో చాలా మంది పండితులు వారిని తోసిపుచ్చారు.అయితే, గార్డియోలా ధిక్కరిస్తూనే ఉంది, సిటీ ఎలాంటి ప్రయోజనం చేకూర్చదని పేర్కొంది."ఇది ముగియలేదు. ఎవరు చెప్పారు? మేము ఓడిపోలేదు. మేము కొనసాగుతాము" అని అతను చెప్పాడు."ఆర్సెనల్ తో తొమ్మిది పాయింట్లు చాలా ఉన్నాయి కానీ అది జరిగింది. మన ఇంట్లో ఆట ఉంది కాబట్టి మనం చివరి వరకు ప్రయత్నించాలి."అది సాధ్యం కానప్పుడు మనం ఛాంపియన్ ని అభినందిస్తాము కానీ మనం ప్రయత్నించాలి."30 లేదా అంతకంటే ఎక్కువ ఆటలు ఆడిన అగ్రగామి జట్టు కంటే కనీసం తొమ్మిది పాయింట్లు వెనుకబడి ప్రీమియర్ లీగ్ టైటిల్ గెలుచుకున్న ఏకైక జట్టు 2013-14లో సిటీ.కానీ సిటీ ప్రస్తుతం అత్యుత్తమ ఫామ్లో లేదు, బహిష్కరణ బెదిరింపుతో బాధపడుతున్న వెస్ట్ హామ్ మరియు నాటింగ్హామ్ ఫారెస్ట్తో జరిగిన చివరి రెండు లీగ్ ఆటలను డ్రా చేసుకుంది.వారం మధ్యలో జరిగిన ఛాంపియన్స్ లీగ్ లాస్ట్-16 మొదటి లెగ్లో రియల్ మాడ్రిడ్ చేతిలో 3-0 తేడాతో నగరం దారుణంగా ఓడిపోయింది.వారు వచ్చే వారం రెండవ లెగ్లో స్పానిష్ క్లబ్కు ఆతిథ్యం ఇస్తారు, తరువాత లీగ్ కప్ ఫైనల్లో ఆర్సెనల్ను ఎదుర్కొంటారు మరియు తరువాత ఖీూ కప్ క్వార్టర్ ఫైనల్లో లివర్పూల్ను ఎదుర్కొంటారు."మాకు అద్భుతమైన జట్టు, స్ఫూర్తి ఉంది. మాడ్రిడ్లో మాకు అద్భుతమైన కృషి ఉంది. చివరి రెండు ఆటలు, మేము చాలా, చాలా బాగా ఆడాము" అని గార్డియోలా అన్నారు."మేము అద్భుతమైన జట్టు. మేము చాలా బాగా ఆడతాము. మేము కొనసాగించలేనంత వరకు ఆ అబ్బాయిలు వెళ్ళిపోతూనే ఉంటారు. "కానీ మేము నాణ్యత కలిగి ఉన్నప్పుడు తగినంత గోల్స్ చేయలేదు మరియు వారు మమ్మల్ని శిక్షించారు.""మేము శిక్షించబడ్డాము'గత మూడు సీజన్లలో రన్నరప్గా ఉన్న ఆర్సెనల్, 2023 మరియు 2024లో సిటీ టైటిల్ను కైవసం చేసుకునేలా గణనీయమైన ఆధిక్యాలను సాధించింది.కానీ, అతని ఆశావాదం ఉన్నప్పటికీ, ఈసారి గన్నర్స్ను పట్టుకోవడం చాలా కష్టమైన పని అని గార్డియోలాకు తెలుసు."ఇది చాలా కష్టం కానీ మన చేతిలో ఒక ఆట ఉంది, ఆర్సెనల్తో స్వదేశంలో ఈ ఆట. వారిని ఓడించడం సులభం అని నేను చెప్పడం లేదు కానీ ఆశ ఉంది. ఎల్లప్పుడూ, మీరు అక్కడ ఉండాలి" అని అతను చెప్పాడు."వారు ఎలా ఆడుతున్నారో నాకు తెలియదు ఎందుకంటే నేను గత ఆటలను చూడలేదు కానీ నాకు నచ్చిన కొన్ని విషయాలు నా దగ్గర ఉన్నాయి. "ఇది ఇంకా మంచిది కావచ్చు కానీ అది అలాగే ఉంది."సిటీ స్ట్రైకర్ ఎర్లింగ్ హాలండ్ మరోసారి తన అత్యుత్తమ ప్రదర్శన కంటే చాలా తక్కువగా ఉన్నాడు మరియు తన చివరి 12 లీగ్ ఆటలలో కేవలం మూడు సార్లు మా త్రమే గోల్స్ చేశాడు.సిటీ జట్టు అత్యాధునిక ప్రదర్శన లేకపోవడం వారి అస్థిరమైన ఫామ్కు కీలక కారణమని గార్డియోలా అంగీకరించాడు."మేము తగినంత గోల్స్ చేయలేకపోయాము. గత దశాబ్దంలో ఈ జట్టుకు ఇది వెయ్యి మిలియన్ల సార్లు జరిగింది కానీ ఈ సీజన్లో మేము ఇబ్బంది పడ్డాము" అని అతను చెప్పాడు."మేము పెద్దగా ముప్పు లేకుండా ఉన్నాము మరియు నాకు అది ఇష్టం లేదు. మీ ఆటగాళ్లతో చివరి మూడవ స్థానంలో మీకు స్పార్క్ అవసరం."ప్రీమియర్ లీగ్ గెలవాలంటే మీరు మరింత స్థిరంగా ఉండాలి. గతంలో గెలవడానికి, గెలవడానికి

సూర్య www.suryaa.com

# సినిమా

# క్లాసిక్ దర్శకుడితో దేవరకొండ



టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. తాజాగా ఆయన లైనప్‌లోకి మరో ఆసక్తికరమైన పేరు వచ్చి చేరింది. తొలి చిత్రం -హాయ్ నాన్న-తోనే విమర్శకుల ప్రశంసలు అందుకుని, బాక్సాఫీస్ వద్ద క్లాసిక్ హిట్‌ను నమోదు చేసిన యువ దర్శకుడు శౌర్యువ్. తాజాగా ఇప్పుడాయన విజయ్ దేవరకొండకు ఓ అద్భుతమైన కథను వినిపించినట్లు సమాచారం. ఈ క్రేజీ కాంబినేషన్‌లో సినిమా సెట్ అయిందనే వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. శౌర్యువ్ మొదటి సినిమా -హాయ్ నాన్న-లో చూపించిన ఎమోషనల్ డెప్త్ , టేకింగ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. తండ్రి-కూతుళ్ల అనుబంధాన్ని హృదయానికి హత్తుకునేలా తెరకెక్కించి తానో క్లాసిక్ డైరెక్టర్ అని నిరూపిం చుకున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ వంటి మాస్ - యూత్ ఫాలోయింగ్ ఉన్న హీరోని ఆయన ఏ విధంగా చూపిస్తారనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది. వీరిద్దరి కలయికలో వచ్చే సినిమా కచ్చితంగా ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా ఒక వినూత్నమైన కాన్సెప్ట్‌తో కూడిన ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది. విజయ్ దేవరకొండ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా ఉంటూనే శౌర్యువ్ మార్క్ సున్నితమైన భావోద్వేగాలు ఈ కథలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే కథా చర్చలు ముగిశాయని విజయ్ ఈ స్క్రిప్ట్ పట్ల చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ విజయ్ కెరీర్‌లో మరో వైవిధ్యమైన చిత్రంగా నిలిచిపోవడం ఖాయం.

ప్రస్తుతం విజయ్ దేవరకొండ రాహుల్ సాంకృత్యన్, రవి కిరణ్ కోలా వంటి టాలెంటెడ్ దర్శకులతో సినిమాలు చేస్తున్నారు. వాటి తర్వాత శౌర్యువ్ సినిమా సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఒకవైపు మాస్ సినిమాలు చేస్తూనే మరోవైపు శౌర్యువ్ లాంటి దర్శకులతో క్లాసిక్ సినిమాలకు ప్రాధాన్యత ఇవ్వడం విజయ్ మారుతున్న ఆలోచనా విధానానికి నిదర్శనం. ఈ చిత్రం ద్వారా విజయ్ మళ్ళీ తనలోని ఎమోషనల్ యాక్టర్‌ను వెలికితీసే ఛాన్స్ ఉంది. ఈ ప్రాజెక్టును ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ నిర్మించడానికి సిద్ధంగా ఉందిట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. -హాయ్ నాన్న- తర్వాత శౌర్యువ్ చేస్తున్న రెండో సినిమా కావడంతో ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చిన్న నిర్మాతలతో చర్చలు జరపాలి



ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ సారధ్యంలో ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు గారితో (నేడు) మార్చి15 ఆదివారం ఉదయం 9 గంటలకు సోమాజి గూడా ప్రెస్ క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్య క్రమం నిర్వహించారు. చిత్ర పరిశ్రమలోని చిన్న సినిమాల స్థితిగతుల అంశం మీద మీట్ ది ప్రెస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ నిర్మాత ప్రసన్న కుమార్ గారు, ప్రముఖ దర్శకులు అజయ్‌కుమార్‌గారు ఎంతో మంది సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మన సంస్థ గౌరవాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారు రాసిన "శూన్యం నుండి శిఖరాగ్రం వరకు" పుస్తకం గద్దర్ అవార్డ్ సాధించిన సందర్భంగా వారికి శ్రీనివాసరావు గారి చేతుల మీదగా చిరు సత్కారాభినందన జరుగింది. తదుపరి గౌరవ అధ్యక్షులు బత్తుల జెవి ప్రసాదరావు, సెక్రటరీ సురేష్‌కొండేటిగారు కలిసి ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావుగారికి పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు ఓ సన్మానపత్రాన్ని అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ... ఈ రోజు ఆదివారం పత్రికా విలేఖరులు ఉదయం తొమ్మిది, పది గంటలకే రావడం చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా ఈ రోజు మన మిత్రుడు, మన పుత్రుడు మన స్నేహితుడు మన శ్రేయోభిలాషి మన ఆప్తబాంధవుడు ప్రభుగారికి గద్దర్ అవార్డు రావడం యావత్ సినీ పాత్రికేయులందరికీ కూడా ఆనందించదగ్గ విషయం. ఎందుకంటే రైట్ పర్సన్‌కి ఈ అవార్డు వచ్చింది. రైట్ పర్సన్ అని ఎందుకన్నానంటే... నేను మద్రాసు వెళ్ళిన కొత్తల్లో ఉమా (స్వర్గీయ) మిక్కిలినేని జగదీష్‌బాబు, బి.ఎ.రాజుగారు, బి.ఎ. జయ, పసుపులేట రామారావుగారు, ట్రేడ్‌గైడ్ వెంకటేశ్వరావుగారు, రెడ్డిగారు వీరంతా ఉండేవారు. ఉమాగారు నన్ను పర్సనల్‌గా నన్ను తమ్ముడు అని పిలిచే వారు. ఆయన నాతో ఎన్నో మంచిమంచి పనులు చేయించుకున్నారు. అందుచేత ప్రభుకి నాకు ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఈ మధ్యకాలంలో ప్రభు, నేను ఇంకా ఇంకా దగ్గరయ్యాం. దానికి కారణం జర్నలిస్టులో ఎవరికి ఎటువంటి పని ఉన్నా కూడా తలలో నాలుకలా తయారయ్యి ప్రతిఒక్కరికి చేస్తాడు ప్రభు. ఇక మీరేమైతే ప్రశ్నలు అడుగుతారో నిస్సదేహంగా అడగండి వాటన్నిటికీ కూడా నేను జవాబులు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు.

## అమెజాన్ ప్రైమ్‌లో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్న "కపుల్ ఫ్రెండ్లీ"




సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన సూపర్ హిట్ మూవీ "కపుల్ ఫ్రెండ్లీ" ఓటిటిలోనూ సూపర్బ్ రెస్పాన్స్ తెచ్చుకుంటుంది. ఇటీవల అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ వచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ దక్కించుకుంటోంది. కపుల్ ఫ్రెండ్లీ మూవీ యూవీ క్రియేషన్స్ కు మంచి సక్సెస్ అందించింది. ఈ ఉత్సాహంలో ఇప్పుడు బైకర్ సినిమాని కూడా యూవీ క్రియేషన్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. కపుల్ ఫ్రెండ్లీ మూవీ మంచి వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద సత్తా చాటింది. ఇప్పుడు ఓటీటీలోనూ బ్లాక్ బస్టర్ అందుకుంది. సినిమా రిలీజ్ అయినప్పుడు ఒక మంచి మూవీ చేశారంటూ యూత్ సోషల్ మీడియాలో చాలా అప్రిషియేట్ చేశారు. రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమా బాగుందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కూడా మూవీకి బాగా మైలేజ్ తీసుకొచ్చింది. ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ లో సినిమా చూస్తున్న ప్రేక్షకులు కపుల్ ఫ్రెండ్లీ మూవీని అప్రిషియేట్ చేస్తూ పోస్ట్ లు చేస్తున్నారు. "కపుల్ ఫ్రెండ్లీ" చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించింది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు.

## ప్రియదర్శి, సాయికుమార్ 'సుయోధన'




ప్రజ్వలా లైన్ క్రియేషన్స్ బ్యానర్ పై ప్రియదర్శి, ద్రిషిక చందర్ హీరో హీరోయిన్ గా డైలాగ్ కింగ్ సాయికుమార్, సీనియర్ హీరోయిన్ ప్రేమ కీలకపాత్రల్లో నటించిన చిత్రం "సుయోధన". వై ఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని బోసుబాబు నిడుమోలు నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతోంది. పలు హిట్ చిత్రాలను రిలీజ్ చేసిన శ్రీ లక్ష్మి పిక్చర్స్ సంస్థ "సుయోధన" సినిమాను విడుదల చేస్తోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ - ఛోటా కె ప్రసాద్ అన్న ఈ కథ నా దగ్గరకు పంపారు. స్క్రిప్ట్ విన్న తర్వాత ఇందులోని ఒక పాయింట్ చాలా కొత్తగా అనిపించింది. ఒక మనిషి సుయోధన, దుర్యోధన అని ఎందుకు పిలవబడతాడు అనేది ఆసక్తి రేపింది. ఈ మూవీ ప్రొడ్యూసర్ బోసుబాబు గారు పెద్ద బ్యాక్ గ్రౌండ్ తో ఇండస్ట్రీకి రాలేదు. కేవలం తన ప్యాషన్ తో ఈ సినిమా నిర్మించేందుకు ముందుకొచ్చారు. ఆయన ఒక రైటర్. సాంగ్స్ బాగా రాస్తారు. సినిమా మీద ఆయనకున్న ఇష్టం నన్ను బాగా ఇన్స్ పైర్ చేసింది. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ. ఈ కథలో ఉన్న సుయోధన క్యారెక్టర్ కోసం మేమంతా ఏకగ్రీవంగా అనుకున్న పేరు సాయికుమార్ గారు. 50 ఏళ్లుగా సినిమా పరిశ్రమకు ఎంతో సేవ చేస్తున్న కుటుంబం వారిది. సాయికుమార్ గారు తన గొప్ప టాలెంట్ ను మాలాంటి ముందు జనరేషన్స్ కు ఇవ్వడం సంతోషంగా ఉంది. డైరెక్టర్ వైఎస్ మాధవ్ రెడ్డితో కలిసి పనిచేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ద్రిషిక హైదరాబాద్ అమ్మాయి. ఈ మూవీలో చాలా బాగా నటించింది. ఈ నెల 27న సుయోధన మూవీ చూడండి.

## 'నాగబంధం' నుంచి సేక్రెడ్ మాస్టర్ పీస్ "నమో రే" సాంగ్



పాన్-ఇండియా మాగ్నమ్ ఓపస్ 'నాగబంధం' నుంచి ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన "నమో రే" పాట విడుదలైంది. దర్శకుడు అభిషేక్ నామా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని కిషోర్ అన్నపరెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్నారు. విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, కళాత్మక సంపదను ప్రతిబింబించేలా రూపొందుతోంది. తాజాగా విడుదలైన "నమో రే" పాట భక్తి యుగానికి శ్రీకారం చుట్టింది. శ్రీమహా విష్ణువుకు అంకితంగా రూపొందిన ఈ పాట భక్తి, ఆత్మవిశ్వాసం, ఆధ్యాత్మిక అనుభూతిని అద్భుతంగా చూపించింది. ఈ సాంగ్‌కు జునైద్ కుమార్, అభే అద్భుతమైన మ్యూజిక్ అందించారు. క్లాసికల్ టచ్‌తో పాటు మోడరన్ మ్యూజిక్ స్టైల్‌ను కలిపి గొప్ప అనుభూతిని ఇచ్చారు. శ్రీహర్ష ఈమని లిరిక్స్ లో భక్తి భావం అద్భుతంగా వినిపిస్తుంది. గాయకులు సింధుజా శ్రీనివాసన్, ఐశ్వర్య దారూరి పాడిన విధానం పాటకు మరింత బలాన్ని ఇచ్చింది. ఈ సాంగ్‌లో మరో పెద్ద ఆకర్షణ మ్యాసీవ్ కొరియోగ్రఫీ. ప్రముఖ కొరియోగ్రాఫర్లు గణేశ్ ఆచార్య, శ్రష్టి వర్మ నేతృత్వంలో దాదాపు రెండు వేల మందికి పైగా డ్యాన్సర్లు వివిధ భారతీయ నృత్యాలతో అద్భుతమైన విజువల్ ట్రీట్ ఇచ్చారు. హీరోయిన్లు నభా నటేశ్, దక్ష నాగార్కర్ క్లాసికల్ డ్యాన్స్‌తో సాంగ్‌ను మరింత గ్రాండ్‌గా మార్చారు. ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని అచ్చంగా గుర్తుకు వచ్చేలా ఒక అద్భుతమైన సెట్ రూపొందించారు. తిరువనంతపురంలోని అసలు ఆలయంలోనే షూట్ చేసినట్టుగా అనిపించేంత ఖచ్చితంగా ఈ సెట్‌ను తయారు చేశారు.

## 'ఎపిక్' లాంటి డిఫరెంట్ ప్రాజెక్ట్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనున్న ఆనంద్ దేవరకొండ



మంచి కంటెంట్ ఉన్న చిత్రాల్లో నటిస్తూ యంగ్ హీరోల్లో తనకంటూ ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు ఆనంద్ దేవరకొండ. తనదైన తరహా చిత్రాల్లో నటిస్తున్న ఆనంద్ కు ఒక సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఈ రోజు ఆయన తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. దొరసాని, మిడిల్ క్లాస్ మెలోడీస్ వంటి సినిమాలు ఆనంద్ స్క్రిప్ట్ సెలెక్షన్ కు నిదర్శనంగా నిలుస్తాయి. బేబి మూవీ ఆనంద్ కెరీర్ లో మైల్ స్టోన్ లాంటి సక్సెస్ అందించింది. వంద కోట్ల గ్రాసర్ గా కల్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచి ఆనంద్ దేవరకొండను ప్రేక్షకుల దగ్గరకు మరింతగా చేర్చింది. వేగంగా సినిమాలు చేయడం కంటే క్వాలిటీగా మూవీస్ ఎంచుకోవడానికే ఆనంద్ ప్రాధాన్యతనిస్తుంటారు. అందుకే ఆనంద్ చేసిన ప్రతి సినిమాలో ఒక వేరియేషన్, స్ట్రాంగ్ కంటెంట్ కనిపిస్తుంటుంది. ప్రస్తుతం పలు ప్రాజెక్ట్స్ తో ఆనంద్ బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న చిత్రాల్లో మంచి లవ్ ఎంటర్ టైనర్ డ్యూయెట్ తో పాటు సితార ఎంటర్ టైన్ మెంట్స్ లో నటిస్తున్న ఎపిక్ సినిమా ఉంది. ఎపిక్ మూవీ ప్రమోషనల్ కంటెంట్ తోనే ఆడియెన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. నెట్ ఫ్లిక్స్ కోసం ఆనంద్ చేసిన తక్షకుడు కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిరేపుతోంది. ఆనంద్ ఇలాగే తన కెరీర్ లో మరిన్ని మంచి ప్రాజెక్ట్స్ చేయాలంటూ ఆయన అభిమానులు, మూవీ లవర్స్ కోరుతున్నారు.

## 'కేడీ : ది డెవిల్' నుంచి 'జరిపెయ్ నాతో పండుగ జరిపెయ్' రిలీజ్

యాక్షన్ ప్రిన్స్ ధ్రువ్ సర్జా హీరోగా కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మించిన చిత్రం 'కేడీ : ది డెవిల్'. ఈ మూవీని దర్శకుడు ప్రేమ్స్ భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో సంజయ్ దత్, శిల్పా శెట్టి, వి. రవిచంద్రన్, రమేష్ అరవింద్, రీష్మా నానయ్య తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. ఈ ప్రాజెక్ట్‌ని ఏప్రిల్ 30, 2026న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలోనే ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. ఈ సందర్భంగా మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ మంచి ఊపునిచ్చే మాస్ బీట్‌ను విడుదల చేశారు. నోరా ఫతేహీ, సంజయ్ దత్ కాంబోలో వచ్చే ఈ మాస్ బీట్ యూత్‌ను ఉర్రూతలూగించేలా ఉంది.

'జరిపెయ్ నాతో పండుగ జరిపెయ్' అంటూ సాగే ఈ లిరికల్ వీడియోని తాజాగా రిలీజ్ చేశారు. ఈ పాటను తెరకెక్కించిన తీరు, కంపోజ్ చేసిన స్టెప్పులు, నోరా ఫతేహీ గ్లామర్ ట్రీట్ ఆడియెన్స్‌కి కిక్కిచ్చేలా ఉన్నాయి.



## 'బైకర్' హాలీవుడ్ స్థాయి సినిమా

### మ్యూజిక్ డైరెక్టర్ జిబ్రాన్

**చార్మింగ్ స్టార్ శర్వా మోస్ట్ ఎవైటెడ్ స్పోర్ట్స్ డ్రామా బైకర్. మాళవిక నాయర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో రాజశేఖర్ పవర్ ఫుల్ పాత్రని పోషించారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో ప్రతిష్టాత్మక బ్యానర్ ఖఎ క్రియేషన్స్ నిర్మాణంలో భారతదేశపు మొట్టమొదటి కంప్లీట్ మోటోక్రాస్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. క్యారెక్టర్ గ్లింప్స్, సినిమాలోని మొదటి రెండు పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఏప్రిల్ 3న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ జిబ్రాన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.**

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
సాహో తర్వాత ఒక మంచి కం బ్యాక్ ఫిలిం కోసం ఎదురు చూస్తున్నాను. ఆ సమయంలో యువి క్రియేషన్స్ వంశీ గారు ఈ ప్రాజెక్టు గురించి చెప్పారు. తర్వాత దర్శకుడు అభిలాష్ గారిని కలిశాను. ఆయనతో నాకు చాలా విషయాల్లో సిమిలారిటీస్ అనిపించాయి. ఆయన కథ చెప్పినప్పుడు ఇది ఖచ్చితంగా నాకు మంచి కం బ్యాక్ ఫిలిం అవుతుందని బలంగా అనిపించింది. స్క్రిప్ట్ చాలా అద్భుతంగా ఉంది. ఎమోషన్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది.
-శర్వా గారి రన్ రాజా రన్ సినిమాతోనే నేను ఇక్కడ మ్యూజిక్ డైరెక్టర్‌గా పరిచయం అయ్యాను. ఇప్పుడు మళ్లీ ఈ సినిమాతో ఆయనతో పని చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా నాకు మంచి కం బ్యాక్ ఇస్తుందని నమ్ముతున్నాను.

**రేసింగ్ సినిమాలు తెలుగులో చాలా అరుదుగా కదా.. ఈ సినిమా మేకింగ్ గురించి?**
ఈ సినిమా మేకింగ్ ఒక హాలీవుడ్ లెవెల్‌లో ఉంటుంది. దర్శకుడు అభిలాష్ గారి ఆలోచన కూడా అదే. ఇందులో కేవలం రేసింగ్, యాక్షన్ మాత్రమే కాదు, చాలా స్ట్రాంగ్ ఎమోషనల్ ఫ్యామిలీ కంటెంట్ కూడా ఉంది.
-రేసింగ్ యాక్షన్, టెక్నికల్ వాల్యూస్ తో పాటు కుటుంబ భావోద్వేగాలు చాలా బలంగా ఉంటాయి. ఒక క్రీడాకారుడైనా, రేసర్ అయినా అతనికి ఒక ఫ్యామిలీ ఉంటుంది. ఆ ఫ్యామిలీలో ఉండే ఎమోషన్స్ ఇందులో చాలా ప్రత్యేకంగా వుంటుంది. ఈ సినిమాలో రేసింగ్, ఫ్యామిలీ ఎమోషన్స్ రెండూ చాలా బాగా బ్లెండ్ అయ్యాయి.

**ఫస్ట్ కాపీ చూసిన తర్వాత మీకు ఎలాంటి ఎలిమెంట్స్ బాగా నచ్చాయి?**
సినిమా మొత్తం చాలా అద్భుతంగా వచ్చింది. ముఖ్యంగా రేసింగ్ సన్నివేశాలు ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ అనుభూతి ఇస్తాయి. బైక్ రేసింగ్ గురించి పెద్దగా తెలియని వారికి కూడా ఈ సినిమాలో చూపించిన రేసింగ్ చాలా ఎక్సైటింగ్‌గా అనిపిస్తుంది. అలాగే తండ్రి--కొడుకు మధ్య ఉండే ఎమోషన్ కూడా చాలా బాగా చూపించారు. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఈ సినిమాను ఇష్టపడతారు.

**ఈ జోనర్ సినిమాకి మ్యూజిక్ చేయడంలో ఎలాంటి ఛాలెంజెస్ ఎదురయ్యాయి?**
రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే సినిమాలు అంటే చాలా మంది హాలీవుడ్ సినిమాలతో పోల్చుతారు. ఎక్కడికి వెళ్లినా ఎఫ్ 1 లాంటి మ్యూజిక్ చేయమని అడిగేవారు. నిజానికి ఈ సినిమా అనుకున్నపుడు ఎఫ్ 1 ఇంకా రాలేదు. కాకపోతే మేము మా సినిమాకి ఎలాంటి మ్యూజిక్ కావాలో అలా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాం. ప్రేక్షకులకు కూడా అది నచ్చుతుందని చాలా నమ్మకంగా ఉన్నాం.

**సౌండ్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**
రేసింగ్ సన్నివేశాల్లో బైక్స్ నుంచి వచ్చే సౌండ్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. ఆ సౌండ్స్ వల్ల మ్యూజిక్ వినిపించకుండా పోకూడదు. అందుకే కొత్త టెక్నాలజీ ఉపయోగించి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సౌండ్ ఎఫెక్ట్స్ అన్నీ బ్యాలెన్స్‌గా ఉండేలా చేశాం.

**శర్వా గారి పర్ఫార్మెన్స్ గురించి?**
ఈ సినిమా చూసిన తర్వాత శర్వానంద్ గారి పర్ఫార్మెన్స్ గురించి చాలా ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు. ఆయనకు చాలా మంచి పేరు వస్తుంది. మ్యూజిక్ చేతునప్పుడు నాకు కొత్త శర్వానంద్ గారు కనిపించారు. ఈ సినిమా ఆయనకు గొప్ప పేరు తీసుకొస్తుందని నమ్ముతున్నాను.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044